




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM








విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 228, పేజీలు : 10+4 వెల : 6.50


## మేనిఫెస్టోలో చెప్పకపోయినా కాపు సామాజిక వర్గాలకు మరింత మంచి జరగాలన్న తపన, తాపత్రయంతో...



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

### వరుసగా నాలుగో ఏడాది..

# వైఎస్సార్ కాపు నేస్తం

రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన **3,57,844** మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ. **536.77** కోట్ల ఆర్థిక సాయాన్ని **నేడే** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

"వైఎస్సార్ కాపు నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, వారికి మంచి జరగాలన్న తపనతో.. ఏటా రూ. 15,000 చొప్పున 5 ఏళ్లలో మొత్తం రూ. 75,000 ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

నేడు అందిస్తున్న రూ. **536.77** కోట్లతో కలిపి జగనన్న ప్రభుత్వం ఇప్పటివరకు అర్హులైన పేద కాపు అక్కచెల్లెమ్మలకు కేవలం "వైఎస్సార్ కాపు నేస్తం" ద్వారా అందించిన మొత్తం ఆర్థిక సాయం రూ. **2,029** కోట్లు.. ఒక్కో పేద కాపు అక్క చెల్లెమ్మకు నాలుగేళ్ళ కాలంలో అందించిన లబ్ధి అక్షరాలా రూ. **60,000..**

### గత ప్రభుత్వ హయాంలో

కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు వివిధ రూపాల్లో 5 ఏళ్లలో సగటున ఏడాదికి కనీసం రూ. 400 కోట్లు కూడా ఇవ్వని దుస్థితి..

### కానీ, మన జగనన్న ప్రభుత్వం 52 నెలల్లోనే

వివిధ పథకాల ద్వారా **77,00,628** మంది కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల లబ్ధిదారులకు అనేక రెట్లు అధికంగా మొత్తం రూ. **39,247** కోట్ల (DBT + Non DBT) లబ్ధి చేకూర్చింది..

## తేడా గమనించండి..

కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా అందించిన లబ్ధి...

| కాపుల సంక్షేమానికి మనందరి జగనన్న ప్రభుత్వం ఈ 52 నెలల పాలనలో.. | | | కాపు కులాలకు గత ప్రభుత్వ 5 ఏళ్ల పాలనలో.. |
|---|---|---|---|
| పథకం పేరు | లబ్ధిదారులు | లబ్ధి (రూ. కోట్లలో) | |
| **DBT (Direct Benefit Transfer)** | | | |
| వైఎస్సార్ ఆసరా | 7,16,734 | 2,083 | మాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టడంతో మహిళా సంఘాల నిర్వీర్యం.. |
| జగనన్న అమ్మ ఒడి | 4,04,583 | 2,248 | లేదు |
| జగనన్న చేదోడు | 18,019 | 52 | లేదు |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 4,33,909 | 655 | అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. అయినవారికే పరిహారం.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 2,11,178 | 191 | ఆలస్యంగా ఏళ్ళతరబడి పెండింగ్‌తో.. అదీ కొందరికే సాయం.. |
| జగనన్న తోడు (వడ్డీ) | 1,79,686 | 7 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు.. రుణాలే లేవు, ఇక వడ్డీ చెల్లింపుల ఊసే లేదు.. |
| జగనన్న వసతి దీవెన | 2,08,064 | 387 | ఇచ్చినవే అరకొర ఫీజులు.. అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. |
| జగనన్న విద్యా దీవెన | 2,29,030 | 1,192 | |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 2,029 | లేదు |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,335 | 2 | చాలీచాలని సాయం.. అదీ బకాయిలు పెడుతూ |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 2,577 | 35 | లేదు |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 7,19,845 | 7,734 | కోటాలు, కోతలతో వీలైనంతమందికి ఎగ్గొడుతూ.. తమవారికే సాయం.. |
| వైఎస్సార్ రైతు భరోసా | 7,85,700 | 4,383 | లేదు |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 5,52,662 | 105 | ఎప్పుడైనా ఇచ్చే అరకొర సాయం.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHGs) | 8,77,589 | 437 | 2016-17కే స్కీముకు స్వస్తి.. అప్పటికి ఇచ్చింది అతి స్వల్పం.. అప్పుల్లో డ్వాక్రా సంఘాలు.. |
| వైఎస్సార్ వాహన మిత్ర | 29,957 | 84 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 28,638 | 45 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 1,33,925 | 465 | అరకొర సాయం.. అదీ ఆసుపత్రులకు బకాయిలు పెడుతూ.. అతి తక్కువ ప్రొసీజర్లకే వర్తింపు |
| వైఎస్సార్ బీమా | 8,151 | 143 | అస్మదీయులకే లబ్ధి |
| జగనన్న విదేశీ విద్యా దీవెన | 51 | 14 | ఇచ్చిందే అరకొర, అదీ కొందరికే..! ఎంపిక ప్రక్రియలో అవినీతి, సిఫార్సులకే పెద్దపీట.. |
| అగ్రిగోల్డ్ | 24,617 | 21 | ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా లక్షలాది మందిని గాలికి వదిలేసిన వైనం.. |
| తెల్ల రేషన్ కార్డుదార్లకు ప్రత్యేక కోవిడ్ సాయం | 2,12,101 | 21 | వర్తించదు |
| DBT మొత్తం | 61,36,195 | 22,333 | |
| **Non - DBT** | | | |
| జగనన్న తోడు (రుణాలు) | 1,79,686 | 361 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు |
| జగనన్న గోరు ముద్ద | 4,02,076 | 376 | నాసిరకం ఆహారం.. ఉడికీ ఉడకని అన్నం, రుచీపచీ లేని కూరలు.. బకాయిలు |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 1,50,800 | 229 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం |
| జగనన్న విద్యా కానుక | 4,05,450 | 203 | అరకొరగా కొద్దిమందికే.. అదీ బడులు తెరిచిన 6-7 నెలలకు.. |
| వైఎస్సార్ - జగనన్న ఇళ్ల పట్టాలు (ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్ళు) | 2,46,080 ఒక్కో ఇంటి స్థలం విలువ కనీసం రూ.5 లక్షలు | 12,304 | లేదు |
| 8వ తరగతి చదువుతున్న పిల్లలకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీ | 45,105 | 60 | లేదు |
| హౌసింగ్ | 1,35,236 | 3,381 | అతికొద్ది మందికే.. |
| Non - DBT మొత్తం | 15,64,433 | 16,914 | |
| మొత్తం (DBT + Non - DBT) | 77,00,628 | 39,247 | |

### కాపుల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పింది..

**కాపు సంక్షేమం**

గత ప్రభుత్వం కాపు రిజర్వేషన్ల విషయంలో మోసం చేయడమే కాకుండా, సంవత్సరానికి రూ. 1,000 కోట్ల చొప్పున 5 సంవత్సరాలలో రూ.5,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఈ 5 సంవత్సరాలలో కేవలం రూ. 1,340 కోట్లు కేటాయించిన నేపథ్యంలో, మేము ప్రభుత్వంలోకి వచ్చాక కాపు కార్పొరేషన్‌కు సం॥రానికి రూ. 2,000 కోట్లు చొప్పున 5 సంవత్సరాలకు కలిపి రూ. 10,000 కోట్లు కేటాయిస్తాం, ఖర్చు చేస్తాం..

..అని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట కన్నా మిన్నగా కాపుల సంక్షేమం కోసం ఇప్పటివరకు కేవలం నాలుగేళ్లలో రూ. 39,247 కోట్ల లబ్ధి చేకూర్చాం..

- ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కాపుల బలోపేతం కోసం విశేష కృషి.. సామాజిక సమతుల్యత పాటిస్తూ కాపులకు ఒక డిప్యూటీ సి.ఎం తో సహా ఏకంగా 4 మంత్రి పదవులు కేటాయింపు..
- అన్ని నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో కాపు వర్గాలకు తగు ప్రాధాన్యత..







శ్రీ. అడపా శేషగిరి, ఛైర్మన్, కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్

గమనిక: "వైఎస్సార్ కాపు నేస్తం" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 16 సెప్టెంబర్ 2023 నాడు ఉదయం 11 గంటలకు తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థికసాయాన్ని జమ చేస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శుక్రవారం టిడిపి శ్రేణుల దీక్షాశిబిరాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

# భారీగా టిడిపి నిరసనలు, ఆందోళనలు

>> దామలచెరువుపంచాయతీ పత్తిపాటి గ్రామంలోచంద్రగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి పులివరినత నాని ఆధ్వర్యంలో సప్తకన్యల శాంతి హోమం చేపట్టారు.. కాకినాడ, గుండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీలోస్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను జ్యోతుల నెహ్రూ సందర్శించారు..వివరాలను ప్రొఫెసర్లనుంచి అడిగి తెలుసుకున్నారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వరనయంలోమహిళలతో నిరసన జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. పలాసనియోజకవర్గంలో శాంతి యుతంగా చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. రాయచోటిలోమాజీ ఎమ్మెల్యేరమేష్ కుమార్‌రెడ్డి, పలువురుతెదేపా నేతలు,. కార్యకర్తలు రక్తదానం చేసి, రక్తంతోసంతకాలు చేసిమద్దతు పలికారు.. చీరాల తెదేపా కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేయగా, పోలీసులు అడ్డుకున్నారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం తిరుమలా యపాలెంలో చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు.గుంటూరు సిటీలో జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ ఆధ్వరనయంలోమసీదులో దువా చేపట్టారు.ఈ దీక్షల్లో పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు,నందమూరి బాలకృష్ణ, నక్కా ఆనంద్‌బాబు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎంపి షరీఫ్, బొండా ఉమా మహేశ్వర రావు, ఎన్ఎండి ఫరూక్, గల్లాజయదేవ్, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడినా గార్జున, పల్లా శ్రీనివాసరావు, జ్యోతులనవీన్, రెడ్డి అనంతకుమారి, కెఎస్‌జవహర్, గన్నివీరాంజ నేయులు, నెట్టెం రఘురామ్, తెనాలిశ్రావణ్‌కుమార్, జివి ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, నూకసాని బాలాజీ,మల్లెల రాజశేఖర్ గౌడ్, బిటినాయుడు, బికెపార్థసారథి, మల్లెల లింగారెడ్డి, పులివర్తి నాని, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్రకమిటీ సభ్యులు, పార్లమెంట్, నియోజకవర్గ,మండల నాయకులు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# కడప మాజీ మున్సిపల్ కమిషనర్‌కు 30 రోజులు జైలు, రూ.15వేల జరిమానా

## కోర్టు ధిక్కరణ కేసు

**విజయవాడ,సెప్టెంబర్15,ప్రభాతవార్తప్రతినిధి:** కడప మాజీ మున్సిపల్ కమిషనర్ లవన్నకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.ఆయనకు నెల రోజులు జైలు శిక్ష, రూ.15వేలు జరిమానాను విధిస్తూ శుక్రవారం ఏపీ హైకోర్టు తీర్పును ఇచ్చింది.కడపకు చెందిన పద్మావతి బాయి అనే మహిళ హైకోర్టు తనకు అనుకూల రీతిలో ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపినప్పటికి, లవన్న పట్టించుకోలేదని ఆరోపిస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.లవన్నపై హైకోర్టు ధిక్కారణ కేసు వేసారు.నేడుపై హైకోర్టు విచారణను నిర్వహించింది.పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలను న్యాయస్దానంలో విన్పించారు.హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికి ఫిర్యాదుదారు ఇంటిని కూల్చివేసి,ఒక రాజకీయ నాయకుని ఇంటికి రోడ్డు వేశారంటూ జడ శ్రావణ్‌కుమార్ హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ పిటిషన్‌పై వాదోపవాదాలు విన్న జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి కడప మున్సిపల్ అధికారులు తప్పు చేసారని నిర్ధారణ అయినట్లు ప్రకటించారు.నెలరోజుల పాటు నేరస్తునికి రూ.30రోజుల జైలు శిక్షతో పాటుగా రూ.15వేలు జరిమానా విధిస్తూ తీర్పును ప్రకటించారు.

# వ్యవస్థల నిర్వహణలో మహిళలు కీలకం

>> ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. చంద్రబాబు ఎగొట్టిన బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లిస్తాం దన్నారు. లక్షల మందికి ఉపాధిని ఇచ్చే ఎంఎస్ఎఇని బాబు కూల్చేసాడన్నారు. మా ప్రభుత్వ చర్యలతో పారిశ్రామిక రంగం నిలదొక్కు కుందన్నారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.గ్రానైట్ పరిశ్రమలకు కుడా ప్రోత్స హకాలు ప్రకటించామన్నారు.ప్రభుత్వంపై పారిశ్రామికవేతలకు భరోసా పెరిగిందన్నారు. గతంలో దేనికైనా లంచాలు ఇవ్వాల్సి న పరిస్థితి ఉండేదన్నారు.ఇప్పుడు పారదర్శకంగా పనులు జరుగుతున్నా యన్నారు.చంద్రబాబు మాదిరిగా మేము అవాస్తవాలు ప్రచారం చేయడం లేదన్నారు.పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు.ఎంఎస్ఎంఈ రంగానికి రూ.2,500కోట్లు ఇన్సెం టీవ్‌లు ఇచ్చామన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు.ఎంఎస్ఎంఇ రంగం ద్వారా 12లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు మా ప్రభుత్వ చర్యలతో పారిశ్రామిక రంగం నిలదొక్కుకుందన్నారు.యువతలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గ్రానైట్ పరిశ్రమలకు కూడా ప్రోత్స హకాలు ప్రకటించామన్నారు.ప్రభుత్వంపై పారిశ్రామిక వేతలకు భరోసా పెరిగిందన్నారు.గతంలో దేనికైనా లంచాలు ఇవ్వాల్సి న పరిస్థితి ఉండేదన్నారు.ఇప్పుడు పారదర్శకంగా పనులు జరుగుతున్నా య న్నారు. చంద్రబాబు మాదిరిగా మేము అవాస్తవాలు ప్రచారం చేయడం లేదన్నారు.పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిం దన్నారుఅణగారిన వర్గాల్లోని పరిపాలన దక్షత ఉన్న మహిళలు,యువతకు గుర్తింపు నిచ్చేదిశలో నామినేటేడ్ పదవుల్లో అత్యధిక భాగస్వామ్యం కల్పించామన్నారు. పాలనా వ్యవస్థలో ప్రాధాన్యతను కల్పించడంతో పాటుగా వారికి సంక్షేమ పథకాలను కల్పిస్తున్నామన్నారు. సూక్ష్మ,చిన్న, మధ్యతరగతి పరిశ్రమల్లో యువతకు ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు.పెట్టుబడిలో రాయితీపాటు,విద్యుత్తు సరఫరాలోను సబ్సిడిని అందిస్తున్నామన్నారు.ప్రతి సం క్షేమ పథకానికి ప్రాధాన్యత ఉంది.ఆయా పథకాల అమలు వలన ఇంచుమించు నాలుగుకోట్లమందికి లబ్ది చేకూరుతుందన్నారు.

# ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న అంబులెన్స్

>> వైపు నుండి వేగంగా వెళ్ళి ఢీకొంది. ఈఘటనలో ఉమేష్ చంద్ర సాహు(46), అతని భార్య రష్మితా సాహు(45), త్రిలోచన్ నాయక్(63), బిజయ్ నాయక్(56)లు తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే అంబులెన్స్ డ్రైవర్ సంజయ్ కుమార్ జేన(30), అంబులెన్స్‌లో ప్రయాణీస్తున్న జసిన్ కుమార్ సాహు, బేబ బ్రతదాస్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం వేలూరు సీఎంసీకి తరలించగా ఆంబులెన్స్ డ్రైవర్ సంజయ్ కుమార్ సేన(30) మృతి చెందాడు. సంఘటన సమాచారం తెలుసుకున్న చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డి, తవణంపల్లె, కాణిపాకం, యాదమరిఎస్సైలు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, సుమన్‌లు సిబ్బందితో కలసి హుటాహుటిని సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈమేరకు జెసీబీ సహాయంతో అంబులెన్స్‌ను బయటకు తీసి అందులోని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు తవణంపల్లె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తుఫాన్ వాహనం,లారీ ఢీ

>>తిరుమల దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో కేవి.పల్లె మండలం మఠంపల్లె వద్ద శుక్రవారం వేకువజామున 3గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరగడంతో అక్కడికక్కడే ఐదుగురు మతిచెందగా 11 మంది తీవ్రగాయాలైయ్యాయి. అందులో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి రూయాసుపత్రికి తరలించారు.మతదేహాలను పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈసంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ కష్ణారావు, డీఎస్పీ మహబూబ్‌బాషా పరిశీలించారు. వీరి వెంట కలకడ సీఐ నాగేంద్ర, ఎస్సై తిప్పేస్వామి, ఎస్సై లోకేష్ ఉన్నారు. ఈ మేరకు కేవి పల్లె ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



శుక్రవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బెంగళూరులో ఆందోళన వ్యక్తం చేస్తున్న ఐటి ఉద్యోగులు

# ప్రాణం తీసిన 'పరుగు'

## ఎస్ఐ పోస్టుల దేహదారుఢ్య పరీక్షలో యువకుని మృతి



**గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** గుంటూరు పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా 16వ రోజు కొనసాగుతున్న ఎస్సై అభ్యర్థుల ఈవెంట్స్ గుంటూరు రేంజ్ పరిధికి సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ మైదానంలో దేహదారుఢ్య పరీక్షల్లో భాగంగా అపశృతి నెలకొంది.పరుగు పోటీల్లో పరిగెత్తుతూ మోహన్ అనే ఎస్సై అభ్యర్థి సొమ్మసిల్లి పడిపోయాడు.గమనించిన అధికారులు వెంటనే చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మోహన్ ని పరీక్షించి అక్కడి వైద్యులు అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు.

# కేంద్రానికి ఎన్ఎస్‌జి నివేదిక

>>ఉన్న ఆయన్ను రోడ్డు మార్గంలో విజ యవాడ తరలింపు అంశాన్ని ప్రస్తావిస్తూ చంద్ర బాబు హెలికాప్టర్‌లో తరలింపు అంగీకరించక పోవడంతో ఆయన వాహనంలో తీసుకుని వచ్చి నట్లు తెలిపింది.10వ తేదీ తెల్లవారు జాము 3,30గంటల నుంచి సిట్ కార్యాలయం నుంచి జీజీహెచ్ అనంతరం ఏసీబీ కోర్టుకు తరలిం చినట్లు పేర్కొంది. ఆ రోజు మొత్తంగా కోర్టు వెలుపల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు నుంచి,కోర్టుహాలు పరిస్దితులుపై నివేదికలో స్పష్టతను ఇచ్చింది.రాజమండ్రి సెంట్రల్ జైలులో ప్రస్తుత భద్రతంశాలపైన నివేదికను ఇచ్చింది. చంద్రబాబు భద్రతా ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న ఎన్ఎస్‌సీ సిబ్బంది కేంద్రహోంశాఖకు,ఎన్ఎస్‌జీ ప్రధాన కార్యాలయానికి నివేదిక సమర్పిం చింది. నివేదికతో పాటు ఆయా అంశాలపై తగిన ఆధా రాలను ఎన్ఎస్‌సీ తన నివేదికలో పంపినట్లు సమాచారం.

# విచారణ 19కి వాయిదా

>> ఈ కేసులోకి లాగారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రోద్భలంతో తనను ఇరికించారని ఆరోపించారు.ఈ అంశాల్ని పరిగణనలోకి తీసు కుని బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారు. ప్రధాన పిటిషన్ తెల్చేలోపుగా మధ్యంతర బెయిల్ ఇవ్వండని చంద్రబాబు తన పిటిషన్లో కోరారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:15/09/23

| DAY - SINGAM SERIES Dr No:204 | DAY - KUIL SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 257583 | 1st Prize Rs.100000/- 896851 |
| 2nd Prize Rs.7000/- 88310 | 2nd Prize Rs.7000/- 58151 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19156 26415 38677 39753 45236 | 15084 17782 39309 45190 45347 |
| 48902 52833 56192 75570 99257 | 57068 60973 67076 75621 95911 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0945 1524 2351 2738 3528 4292 6476 | 0357 0650 0966 3319 4973 6949 6967 |
| 6570 8589 8654 | 7200 9150 9813 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3180 3396 4097 4533 4974 5802 6512 | 0300 0437 4492 4914 4938 5292 6186 |
| 7075 7771 8795 | 7098 7301 8624 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0041 1616 2790 4267 5644 7228 8652 | 0000 1480 2862 5145 6605 8086 9384 |
| 0134 1663 2792 4313 5683 7235 8689 | 0197 1541 2947 5182 6699 8223 9421 |
| 0156 1677 2838 4373 5722 7237 8794 | 0204 1794 3136 5183 6755 8231 9461 |
| 0286 1741 2840 4388 5892 7379 8989 | 0380 1804 3635 5198 6757 8274 9498 |
| 0297 1834 2928 4652 6325 7494 9190 | 0403 1909 3656 5314 6878 8378 9525 |
| 0366 1869 3141 4727 6399 7558 9272 | 0549 2063 3747 5378 7024 8442 9671 |
| 0367 1949 3292 4848 6718 7576 9325 | 0741 2117 3773 5474 7126 8490 9782 |
| 0702 2111 3404 4863 6784 7753 9366 | 0880 2276 4034 5484 7286 8584 9821 |
| 0787 2171 3413 4878 6892 7878 9495 | 0999 2285 4115 5653 7398 8725 9854 |
| 1339 2270 3514 4912 6958 8157 9505 | 1034 2286 4466 5709 7426 8770 9890 |
| 1401 2282 3613 5018 7022 8161 | 1063 2322 4690 5789 7564 8801 |
| 1429 2391 3688 5199 7067 8222 | 1164 2534 4800 5940 7722 8877 |
| 1566 2467 3864 5302 7089 8275 | 1237 2580 4903 5982 7896 8898 |
| 1571 2490 4094 5310 7140 8376 | 1238 2589 4996 6104 7967 9253 |
| 1614 2758 4173 5500 7214 8591 | 1432 2621 5064 6135 7991 9284 |

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:15/09/23

| DAY - ROSA SERIES Dr No:204 | DAY - DEAR SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 631214 | 1st Prize Rs.100000/- 918709 |
| 2nd Prize Rs.7000/- 48104 | 2nd Prize Rs.7000/- 48974 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01187 06117 35365 48408 59955 | 05532 25938 37202 45015 46501 |
| 64852 73505 75581 85420 97739 | 47083 62678 78300 90645 99643 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2212 3865 3977 4701 6036 6474 6649 | 0541 0552 3776 3824 4369 6055 7214 |
| 8675 8903 9081 | 7345 8947 9370 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0141 0880 2658 4013 4637 5309 6563 | 1269 3667 4298 4422 6425 6919 8080 |
| 7740 8700 8714 | 9456 9661 9850 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1649 2788 4045 5292 7639 9132 | 0150 1891 3656 4771 5743 6861 8665 |
| 0007 1654 2892 4094 5380 7641 9134 | 0254 1893 3735 4775 5745 6965 8995 |
| 0086 1764 2915 4304 5586 7675 9492 | 0264 1935 3769 4909 5784 7115 9093 |
| 0094 1859 2947 4327 5636 7852 9542 | 0268 1989 3992 4990 5843 7170 9465 |
| 0125 1965 2956 4396 5767 7983 9575 | 0423 2062 4012 5031 6070 7207 9485 |
| 0216 2079 3295 4402 5928 8008 9731 | 0738 2128 4110 5046 6173 7304 9508 |
| 0725 2154 3310 4454 6060 8118 9799 | 0797 2227 4260 5090 6511 7325 9595 |
| 0727 2341 3314 4552 6335 8248 9863 | 0873 2344 4262 5112 6540 7467 9747 |
| 0763 2397 3344 4567 6503 8277 9891 | 1080 2767 4278 5195 6546 7501 9832 |
| 0826 2453 3389 4608 6864 8535 9976 | 1081 2831 4377 5238 6572 7676 9836 |
| 0864 2589 3396 4767 7255 8588 | 1202 2869 4702 5428 6604 7692 |
| 0866 2590 3409 4863 7268 8615 | 1280 3141 4705 5579 6642 7747 |
| 0998 2620 3753 4904 7343 8647 | 1294 3427 4719 5583 6720 7800 |
| 1522 2715 3854 4939 7363 8728 | 1555 3468 4766 5727 6785 8257 |
| 1547 2743 4034 4976 7552 8902 | 1598 3611 4768 5738 6823 8336 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:15/09/23

| DAY - THANGAM SERIES Dr No:204 | DAY - VAIRAM SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.100000/- 343100 | 1st Prize Rs.50000/- 173985 |
| 2nd Prize Rs.7000/- 43394 | 2nd Prize Rs.7000/- 77413 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04042 04243 08667 19537 25736 | 04301 04360 19848 30864 40853 |
| 38873 39572 40330 47697 58947 | 46957 49204 59866 87084 96910 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0909 1406 2320 3482 4778 6230 6544 | 1080 1405 1603 2489 4091 4103 4215 |
| 7422 8853 9416 | 4875 6397 8512 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0083 0341 1628 1723 1970 3513 5138 | 0442 0527 1144 2158 4515 5796 5891 |
| 6859 7145 8537 | 6564 9548 9614 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0124 1634 3378 4764 6288 7405 8871 | 0310 2244 3359 4413 5376 6968 8384 |
| 0352 1800 3529 4879 6401 7445 9031 | 0327 2309 3422 4524 5488 6976 8740 |
| 0450 1936 3587 4969 6546 7543 9213 | 0400 2368 3503 4581 5501 7157 9033 |
| 0593 2264 3752 4985 6588 7745 9216 | 0450 2464 3576 4599 5736 7202 9202 |
| 0632 2546 3769 4989 6597 7825 9292 | 0536 2594 3607 4614 5745 7292 9233 |
| 0713 2585 4023 5025 6703 8018 9311 | 0994 2622 3724 4660 5882 7465 9366 |
| 0718 2671 4074 5192 6736 8143 9326 | 1049 2674 3804 4711 5992 7560 9392 |
| 0792 2677 4102 5195 6760 8147 9353 | 1087 2680 3822 4712 6164 7639 9396 |
| 1109 2683 4130 5326 6827 8181 9524 | 1191 2716 3892 4719 6287 7676 9770 |
| 1181 2716 4143 5476 6945 8285 9802 | 1261 2984 4012 4724 6295 7811 9799 |
| 1231 2767 4181 5755 7042 8476 | 1410 3024 4072 4793 6322 7985 |
| 1353 3158 4364 5912 7097 8535 | 1718 3053 4159 4814 6363 8182 |
| 1443 3172 4428 5950 7167 8656 | 1869 3268 4180 4938 6546 8221 |
| 1468 3202 4513 6164 7209 8677 | 1991 3331 4210 5152 6647 8336 |
| 1494 3301 4757 6247 7329 8766 | 2030 3349 4313 5318 6730 8340 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:15/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:204 | DAY - MANI SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 164191 | 1st Prize Rs.50000/- 449523 |
| 2nd Prize Rs.7000/- 80107 | 2nd Prize Rs.7000/- 82280 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10066 31391 40195 55027 66941 | 16839 32479 56360 57026 60060 |
| 77741 83356 89659 90834 95194 | 62633 68093 85616 95568 97931 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1374 2296 2777 3633 6404 6465 7941 | 1858 2983 3229 3778 3837 4739 6613 |
| 8746 9507 9663 | 7840 8622 9886 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0290 1552 2023 3097 3188 4806 5100 | 0588 1560 2151 3074 3589 3622 7846 |
| 6889 7733 9070 | 9030 9294 9386 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0252 1921 3568 4809 6022 7701 8678 | 0046 1611 2720 4329 5906 7307 8828 |
| 0280 1957 3763 4872 6038 7705 8688 | 0109 1658 2827 4454 5944 7313 8912 |
| 0505 2146 3767 4900 6292 7714 8984 | 0110 1676 2925 4479 6120 7490 9097 |
| 0514 2624 3918 5024 6347 7726 9104 | 0136 1725 2937 4624 6157 7491 9197 |
| 0697 2835 4041 5115 6565 7827 9175 | 0173 1800 3041 4717 6206 7527 9417 |
| 0718 2866 4065 5126 6728 7834 9625 | 0477 1818 3299 4814 6228 7542 9490 |
| 0777 2996 4112 5226 6749 7862 9645 | 0547 1899 3347 4821 6454 7626 9589 |
| 0783 3164 4252 5248 6841 7975 9726 | 0603 1910 3416 4922 6610 7857 9696 |
| 0847 3196 4418 5381 6923 8065 9875 | 0624 2125 3481 5039 6912 7878 9740 |
| 0889 3211 4442 5433 6973 8135 9941 | 0676 2220 3625 5204 6931 7916 9982 |
| 0975 3250 4454 5569 6981 8252 | 0743 2379 3708 5374 6956 8057 |
| 0997 3318 4484 5583 7024 8485 | 0744 2404 3722 5379 7079 8390 |
| 1318 3339 4532 5613 7430 8497 | 0870 2531 3766 5442 7124 8631 |
| 1583 3363 4719 5814 7487 8552 | 1014 2599 3858 5682 7207 8728 |
| 1899 3510 4744 6011 7498 8619 | 1333 2709 3898 5884 7258 8753 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:15/09/23

| DAY - KUMARAN SERIES Dr No:204 | DAY - VISHNU SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.50000/- 842640 | 1st Prize Rs.50000/- 252426 |
| 2nd Prize Rs.7000/- 35931 | 2nd Prize Rs.7000/- 57142 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06784 24835 28542 32066 32205 | 04457 13477 15894 36695 38935 |
| 38845 52414 56945 57000 94633 | 44744 58335 62643 69134 98947 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1412 2224 3237 3990 5754 6219 7841 | 0015 4819 5786 6421 6699 7023 9355 |
| 7920 8550 9578 | 9516 9629 9922 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0549 0800 3648 3844 4624 4818 5892 | 0712 1544 2427 2726 5205 5721 6116 |
| 5894 7665 8579 | 6616 6687 8424 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1278 2949 4776 5865 7413 9201 | 0074 1283 2819 4451 5541 7133 9550 |
| 0005 1378 2951 4794 6142 7670 9484 | 0132 1325 2881 4455 5545 7311 9644 |
| 0135 1394 2953 4966 6198 7673 9533 | 0390 1357 2888 4502 5557 7377 9656 |
| 0147 1532 3124 4988 6231 7828 9637 | 0396 1418 2911 4552 5706 7587 9664 |
| 0158 1667 3179 5023 6272 7850 9680 | 0650 1684 3020 4668 5780 7822 9741 |
| 0258 1866 3293 5047 6347 7976 9694 | 0683 1813 3146 4805 5870 8187 9775 |
| 0266 2330 3337 5052 6398 8095 9715 | 0813 1882 3187 4818 6071 8265 9814 |
| 0270 2353 3470 5167 6463 8223 9768 | 0871 1976 3302 4864 6089 8537 9912 |
| 0319 2449 3808 5211 6653 8287 9847 | 0872 2283 3444 4874 6224 8623 9944 |
| 0671 2550 3855 5275 6677 8456 9850 | 0992 2540 3887 5049 6436 8968 9948 |
| 0791 2740 3922 5357 6862 8594 | 1014 2603 4091 5075 6540 8971 |
| 0870 2848 3967 5428 7048 8784 | 1015 2644 4140 5296 6647 9215 |
| 1072 2856 4408 5578 7277 8937 | 1060 2756 4164 5350 6798 9267 |
| 1210 2893 4416 5725 7321 9018 | 1107 2765 4247 5384 6832 9431 |
| 1246 2909 4496 5740 7323 9082 | 1137 2799 4440 5532 6971 9462 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:15/09/23

| SWARNALAXMI SERIES Dr No:204 | DAY - LION SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 952995 | 1st Prize Rs.50000/- 816240 |
| 2nd Prize Rs.7000/- 85737 | 2nd Prize Rs.7000/- 51443 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17919 28705 39303 41678 52377 | 16658 27728 38738 49353 51786 |
| 63209 74150 74962 85415 96121 | 62327 62850 73453 84515 95405 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0387 0956 1240 2145 5675 6779 7294 | 0065 0523 0652 1426 3864 4725 7681 |
| 8684 8955 9044 | 8147 9144 9385 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0250 2686 3116 5451 6836 7251 8127 | 0431 0813 1656 1768 1886 2434 4221 |
| 9609 9869 9948 | 7558 7847 8417 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 2266 4018 4995 6293 7764 8601 | 0018 1403 2987 4750 6647 7837 9233 |
| 0213 2440 4146 4997 6336 7847 8612 | 0182 1688 3056 4815 6682 7838 9337 |
| 0445 2555 4244 5010 6458 7878 8932 | 0231 1792 3074 4990 6732 7918 9377 |
| 0670 2695 4388 5146 6467 7907 9100 | 0375 1898 3100 5165 6763 8063 9502 |
| 0823 3052 4398 5208 6580 7913 9313 | 0563 2004 3265 5267 6889 8186 9587 |
| 1096 3298 4435 5292 6618 7914 9331 | 0642 2123 3268 5302 6894 8232 9774 |
| 1169 3352 4457 5380 7033 7975 9428 | 0738 2388 3395 5326 7020 8357 9864 |
| 1676 3493 4472 5463 7075 8112 9874 | 0884 2400 3460 5868 7054 8416 9882 |
| 1706 3507 4497 5536 7357 8209 9911 | 0934 2431 3862 5967 7064 8593 9963 |
| 1779 3743 4513 5564 7368 8246 9920 | 0973 2437 3958 5980 7096 8614 9984 |
| 1855 3813 4614 5689 7452 8269 | 1032 2495 4018 6098 7106 8856 |
| 1911 3814 4670 5766 7500 8300 | 1149 2610 4053 6110 7200 8925 |
| 1918 3906 4750 5831 7554 8401 | 1327 2785 4243 6129 7647 8942 |
| 2029 3983 4830 6123 7660 8417 | 1356 2927 4372 6225 7707 8943 |
| 2078 4008 4863 6137 7682 8500 | 1391 2939 4491 6484 7740 9055 |

# రూ.20ల స్టాంపును విడుదల చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

## ఇక నుండి ప్రతి పిటీషన్‌పై రూ.20లు అతికించాలన్న బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు

### పాల్గొన్న బార్ కౌన్సిల్ సభ్యులు చిదంబరం తదితరులు

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, ఎపి న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం, 1987ను సవరించింది. దాని ప్రకారం సంక్షేమ నిధి స్టాంపును ముద్రించడానికి వీలు కల్పిస్తుందని, దీని ప్రకారం ప్రతి పిటీషన్ పై రూ.20 స్టాంపు అతికించాల్సి ఉంటుందని బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు పేర్కొన్నారు. ఈ స్టాంపును శుక్రవారం హైకోర్టు ప్రాంగణంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్,న్యాయమూర్తులు,బార్ కౌన్సిల్ సభ్యులు చిదంబరం,అడ్వకేట్ జనరల్ సమక్షంలో స్టాంపును ప్రధాన న్యాయమూర్తి విడుదల చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయకార్యదర్శి,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘ అధ్యక్షులు,ఆఫీస్ బేరర్లు,సీనియర్ న్యాయవాదులు,న్యాయవాద సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ సవరించిన చట్టం ప్రకారం రూ.20 విలువైన స్టాంపు ప్రతిని ఇంటెర్మ్ అప్లికేషన్,వివిధ పిటీషన్‌లపై అతికించాలని, తద్వారా సంక్షేమ నిధిని సమీకరించడానికి, న్యాయవాదులకు ప్రయోజనం అందించడానికి వీలు కలుగుతుందన్నారు. సదరు స్టాంపు నోటిపై చేయబడిన తేదీ నుండి అతికించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం బార్ కౌన్సిల్ సభ్యులు చిదంబరం తదితరులు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్‌కు జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమాన్ని బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఎ.రామిరెడ్డి ధన్యవాదాలు ప్రతిపాదిస్తూ ముగించారు.

# ప్రతి పౌరుడికి అవగాహన కల్పించేందుకే అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం: రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా

**విజయవాడ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దినోత్సవం ప్రతి పౌరుడికి అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహించబడుతుందని నేషనల్ సెక్రటరీ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పేరం శివ నాగేశ్వరరావు ప్రకటనలో తెలియచేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలు, ప్రజా స్వామ్య ప్రభుత్వ అంశాలు, ప్రజాస్వామ్యం యొక్క అంతర్జాతీయ పరిధిని ధృవీకరించేందుకు ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ ఆధ్వర్యంలో 1997 సెప్టెంబర్ 16 ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన సమావేశంలో ప్రజాస్వామ్యంపై సార్వత్రిక ప్రకటన వెలువడిందని ఆయన తెలియచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ రూపం కలిగించిన వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ధనిక పేద అనే తేడా లేకుండా అందరికి అవకాశం కల్పించినటువంటి ఓటు అనే ఆయుధాన్ని భారతదేశ ప్రజాస్వామ్యంలో ఒక విలువలు తీసుకొచ్చినటువంటి రోజు ప్రపంచంలోనే అతిపెద్ద భారత రాజ్యాంగ వ్యవస్థ అని అన్నారు. ప్రస్తుతం కుటుంబ పరిపాలన పరిమితం అవుతుందని ప్రతి పౌరులు కూడా రానున్న ఎన్నికల్లో ఎవరు కూడా ఓటును అమ్ముకోవద్దని ఓటుద్వారా మంచి నాయకుని పరిపాలన దక్షత కలిగిన నాయకుడిని ఎన్నుకుని భారతరాజ్యాంగాన్ని కాపాడవలసినదిగా ప్రార్ధిస్తున్నానని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అక్టోబర్ 3,1956లో రిపబ్లిక్ ఆఫ్ ఇండియా స్థాపించిన రోజు ఐదు లక్షల జనాభాతో ఆయన నాగపూర్‌లో పేద ప్రజలకు అండగా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అన్నారు. హైదరాబాద్ నగరంలో బహిరంగసభ అక్టోబర్ 3న సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ బహిరంగ సభకు కేంద్ర మంత్రి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు రాందాస్ అధవాలే ముఖ్యఅతిధిగావిచ్చేశారని ఆర్‌పిఐ నేషనల్‌సెక్రటరీ శివనాగేశ్వరరావుప్రకటనలో తెలిపారు.

# మావోయిస్టు రాజీ అరెస్ట్

>> అప్పటి ఆర్‌వైఎఫ్ నాయకుడైన ఎష్ఎ రవూఫ్ బావ జాలానికి ఆమె ఆకర్షితురాలై మావోయిస్టులో చేరినట్లు తెలియజేశారు. ఈమె పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఆ పార్టీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ స్థానంలో కొనసాగుతోందన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులు కలిపే ప్రాంతంలో తన కార్యకలాపాలు కొనసాగిస్తోందని, ఆర్‌వైఎఫ్ పార్టీ కార్యాచరణలో భాగంగా దాడులకు వ్యూహం రచించడం, నిరుద్యోగ యువతను మావోయిస్టు పార్టీలోకి చేర్చుకోవడం, వారికి శిక్షణ ఇవ్వడం, బలవంతంగా ఫండ్స్ సమకూర్చడంలో ఈమె కార్యకలాపాలు కొనసాగిస్తోందన్నారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో పుట్టపర్తి డిఎస్‌పి ఆర్ వాసుదేవన్ ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, పుట్టపర్తి రూరల్ సిఐ రాగిరి రామయ్య, కొత్తచెరువు ఎస్‌ప కె.ఎం.లింగన్న, పోలీస్ సిబ్బంది మాయిస్టు పార్టీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ అయిన మరువపల్లి రాజిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆమె వద్ద నుండి 20 వేల నగదు, వివిధ భాషల్లోని విప్లవసాహిత్యం పుస్తకాలను స్వాధీనం చేసుకొని ఆమెపై 20 లక్షల రివార్డ్ ఉందని, ఆమెను అరెస్ట్ చేసి విచారణ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలియజేశారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు చట్టవ్యతిరేకకార్యకలాపాలు విరమించి వారి కుటుంబ సభ్యుల ద్వాఆర లేదా గ్రామ పెద్దల ద్వారా స్వచ్ఛధంగా పోలీసులు ఎదుట లొంగిపోతే అటువంటి వారికి ప్రభుత్వం తరఫున వచ్చే అన్ని సదుపాయాలను కల్పించడం జరుగుతందని ఎస్‌పి తెలియజేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొన్నేళ్ళుగా ఎటువంటి మావోయిస్టు కార్యకలాపాలు, కదలికలు లేని తరుణంలో శ్రీసత్యసాయి జిల్లా కదిరి ప్రాంతంలో ఇంతకాలం అజ్ఞాతంలో ఉంటున్న మావోయిస్టు రాజీ పోలీసులకు పట్టుబడడం, ఆమె వ్యవహారం బయట పడడం సంచలనాంశమైంది. కాగా అటు తెలంగాణలో, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న భార్య భర్తలు ఇరువురినీ తెలంగాణ పోలీసులు, ఆంధ్రపోలీసులు ఒకే సారి అరెస్ట్ చేయడం విశేషం.

## వారం - వర్జ్యం

**16-9-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
పాడ్యమి ఉ.9.17; ఉత్తర ఉ.7.35
వర్జ్యం: సా.4.51-6.36
దుర్ముహూర్తం: ఉ.5.56-6.45
శుభ సమయం: ఉ.7.45-8.05
రాహుకాలం: ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** మీ వైఖరిలో మార్పులు ఏర్పడతాయి. వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది.

**వృషభం:** కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అంశాలు సానుకూలం. దైవ చింతన కలిగి వుంటారు.

**మిథునం:** ధనాన్ని ఇచ్చి పుచ్చుకునే విషయాల్లో జాగ్రత్త. అనుకూలమైన ఉత్తర్వులు చేతికందుతాయి.

**కర్కాటకం:** పుస్తక పఠనం సాగిస్తారు. నిందారోపణలకు గురి చేస్తున్న వారిని గుర్తిస్తారు. స్వల్ప ధన లాభ సూచన.

**సింహం:** బహుమతులు అందుకుంటారు. ఉపయుక్తమని భావించిన ప్రతి అంశం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**కన్య:** జీవిత భాగస్వామితో సమాలోచనలు సాగిస్తారు. ఉద్యోగస్తులకు అనుకూలం.

**తుల:** దీర్ఘాలోచనలు చేస్తారు. పెద్దల సలహాలు తప్పకుండా పాటిస్తారు. పొదుపు పైన దృష్టి సారిస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. ఓర్పు, నేర్పులతో వ్యవహరిస్తారు. క్రమశిక్షణ పాటిస్తారు.

**ధనుస్సు:** సంస్కృతి, సాంప్రదాయాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. లౌక్యంగా వ్యవహరిస్తారు. రుణాలు తీరుస్తారు.

**మకరం:** మంచి నైపుణ్యం కనబరుస్తారు. ఉచిత సలహాలకు దూరంగా ఉంటారు. ఆదాయ, వ్యయాలు సమానం.

**కుంభం:** అంతర్యం బయట పడకుండా గోప్యంగా వ్యవహరిస్తారు. వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** దైనందిన కార్యక్రమాలలో మార్పులు చేస్తారు. చిర పరిచయాలను బలపరచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
16-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 228, పేజీలు : 10+4 వెల : 6.50

ప్రాణం తీసిన పరుగు: ఎస్ఐ పరీక్షలో యువకుని మృతి 2లో
కర్ణాటక విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠిక తప్పనిసరి 5లో

## చంద్రబాబు మధ్యంతర బెయిలుపై విచారణ 19కి వాయిదా

### ఈలోగా సిఐడి కౌంటర్ దాఖలు చేయాలని ఎసిబి కోర్టు ఆదేశం



**విజయవాడ,సెప్టెంబర్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ముఖ్యమంత్రి మధ్యంతర బెయిల్‌కోసం దాఖలు చేసి పిటిషన్ వాయిదా పడింది. ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 19కివాయిదా వేస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఉత్త_ర్వులు జారీ చేసింది. ఈ లోపుగా సిఐడి కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ కోర్టు ఆదేశించింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ పెండింగ్‌లో ఉండటాన్ని ఏసీబీ న్యాయమూర్తి నేడు బెయిల్ అభ్యర్ధనపై విచారణ సందర్భంగా ప్రస్తావించారు. మధ్యంతర బెయిల్‌పై విచారిస్తే క్వాష్ పిటిషన్‌పై ప్రభావం పడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. బెయిల్‌పై తమ వాదనలు వినాలని చంద్రబాబు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టును అభ్యర్థించారు. కౌంటరు దాఖలకు సీఐడీ తరపున్యాయవాది గడువు కోరారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్ద నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయనే అభియోగాలపై సీఐడీ తనపై నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిన్ననే చంద్రబాబు తన న్యాయవాదుల ద్వారా ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ప్రాథమిక ఆధారాలు లేకపోయినా సీఐడీ కేసులో తన పేరు ఎప్పుడు చేర్చారో కనీసం తనకు తెలియజేయలేదన్నారు. ఏ ఆధారాలతో తనను నిందితుడిగా చేర్చారో చెప్పేందుకు సీఐడీ ప్రాథమిక వివరాలు లేవన్నారు. రాజకీయ ప్రతీకారంతో దురుద్దేశపూర్వకంగా తనను ≫2

## వ్యవస్థల నిర్వహణలో మహిళలు కీలకం

### ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల సమర్థతకు గుర్తింపు

### పరిశ్రమల్లో యువతకు ప్రాధాన్యం

### పారదర్శకంగా పాలన: సిఎం జగన్



**విజయవాడ.సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**మహిళలకు రాజకీయాల్లో కీలస్థానం కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసామన్నారు. ఇందులో చైర్మన్లు, డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలనను అందించే దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎక్కడ అవినీతి జరిగినట్లు సమాచారం అందినా ఆ దిశలో స్పందించి ప్రభుత్వ యం త్రాంగం పని చేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావులేకుండా పారదర్శకతతో అమలు చేస్తున్నామన్నారు, అవినీతి తలెత్తకుండా ప్రత్యేక కాల్ సెంటరును ఏర్పాటు చేసి. బాధితులు నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించామన్నారు. అవినీతి నిరోధం కోసం అందుబాటులోకి వచ్చిన 14400టోల్ ఫ్రీ నెంబరును మరింతగా ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కాల్‌సెంటరు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం అవుతుందన్నారు. అధికారులనుంచి ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై ఎప్పుటికప్పుడు నివేదికలు అందించాలన్నారు రాష్ట్రానికి ఆదాయం వచ్చే మైనింగ్ కార్యకలపాలపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎర్రచందనం నిల్వలను విక్రయించేందుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. వివిధశాఖ అధికారుల పలు అభివృద్ధి పనుల ప్రగతితో సహా పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల అమలుపై మౌఖిక ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అధికారులతో సీఎం జగన్ పలు పర్యాయాలు ప్రస్తావించారు. ఈ సందర్భంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ. ఐదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. రేషన్ బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు డోర్‌డెలవరీ చేస్తున్నామన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్ధిక సాయం చేస్తున్నామన్నారు. పరిపాలనా వ్యవస్దలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తుతున్నామని సీఎం వైఎస్ జగన్మో హనరెడ్డి అన్నారు. ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు, సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. వ్యవ సాయ రంగంలో విప్లవాత్మకమార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. పరిపాలనా వ్యవస్దను ప్రజల వద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూ నిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు. ప్రభుత్వ పథకాలు, అన్ని రకాల సంక్షేమసేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్పపాల నావ్యవస్దను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు, సేవలు అందిస్తున్నామన్నారు. ఎన్నికల ≫2

## మేం ప్రతిఘటనకు దిగితే ప్రభుత్వం తట్టుకోలేదు..

### విద్యార్థులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోం

### చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని చెప్పడానికే ఢిల్లీ వచ్చా: లోకేష్



**విజయవాడ,సెప్టెంబర్15,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై స్పందించి ఆందోళనకు ఉపక్రమిస్తున్న విద్యార్థులపై పోలీసుల అరాచక ప్రవర్తనను సహించేది లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. అన్యాయాన్ని ప్రతిఘటిస్తున్న వారిపై రాజ్యాంగ విరుద్దంగా చర్యలు తీసుకుంటే తాము చాలా తీవ్రస్దాయిలో బదులు ఇస్తామన్నారు. నారా లోకేష్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. అక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అరెస్ట్ చేయడం ద్వారా సీఎం జగన్ చారిత్రక తప్పిదం చేసారన్నారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయం చేప్పేందుకే ఢిల్లీ వచ్చినట్లు తెలిపారు. అవినీతి పరులు నీతిపరులను జైలుకు పంపుతున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో అవినీతిని నిరూపించలేని స్థితిలో సీఐడీ ఉందన్నారు. ప్రభుత్వం దగ్గర ఇందుకు సంబంధించిన ఆధారాలు లేవన్నారు. చంద్రబాబుకు డబ్బు అం దిందని నిరూపించలేక పోయారన్నారు. ఎలాంటి స్కామ్ జరుగలేదన్నారు. ఈ విషయాన్ని నిరూపించగల సత్తా తన దగ్గర ఉందన్నారు. అన్ని పత్రాలు చూపించి అవినీతి జరగలేదని నిరూపిస్తామన్నారు. అపరిమిత అధికారం అపరిమిత అవినీతికి దారి తీస్తుందన్నారు. చంద్రబాబు కారణంగానే అభ్యున్నతి సాధించిన ఐటి రంగానికి చెందిన వారు, విద్యార్థులు ఆయన అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక కేసులకు, బెదిరింపులకు భయపడక ఆందోళనకు దిగారన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. జగన్ అవినీతికి వ్యతిరేకంగా జనసేనతో కలిసి ముందుకు వెళ్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లోను కలిసిపోరాటం చేస్తా మన్నారు. జగన్ ప్రభుత్వాని చివరి గడియలు దగ్గర పడ్డాయన్నారు. చంద్రబాబుపై ఈ ప్రభుత్వం ఏ నేరం నిరూపించలేదన్నారు. ఆయనపై అక్రమపద్ధతులో నిర్బంధం పెంచాలనుకుంటే ఆందోళన ఉధృతంచేస్తామన్నారు. తమ ప్రతిఘటనను ప్రభుత్వం తట్టుకోలేదన్నారు. ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేస్తూ చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేయాలనుకున్న విజయవాడలోని వివిధ కళాశాలల విద్యార్థుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గం అన్నారు. కళాశాలల్లోకి పెద్ద ఎత్తున పోలీసులు చొరబడటం ఎమర్జెన్సీ తలపిస్తోంది. తరగతుల సస్పెండ్ చేయించి, కళాశాలలకు పోలీసులే సెలవు ప్రకటించడం వెనుక సైకో జగన్ ప్రభుత్వ ఆదేశాలే కారణమని ఆరోపించారు. నిర్బంధం తీవ్రమైతే తిరుగుబాటు ఉధృతమవుతుందని గుర్తుంచుకోండి సైకో పాలకులారా అని లోకేష్ ట్వీట్ చేసారు.



## తాజా పరిణామాలపై కేంద్రానికి ఎన్ఎస్‌జి నివేదిక

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్‌తో పాటు రాష్ట్రంలో నెలకొన్న ఇతర పరిణామాలపై కేంద్ర హోంశాఖకు ఎన్ఎస్‌జీ నివేదికను పంపింది. సెప్టెంబర్ 8వ తేది అర్ధరాత్రి దాటిన తరువాత నుంచి 10వ తేదీ వరకు చోటు చేసుకున్న పరిణామాలను ఈనివేదికలో వివరించింది. నంద్యాలలో చంద్రబాబు అరెస్ట్, ఆయనను విజయవాడకు గగనమార్గంలో తరలిస్తామని సీఐడీ అధికారుల విజ్ఞప్తి, ఆయన నిరాకరణ, రోడ్డు మార్గంలో విజయవాడ తరలింపు గురించి ఎన్ఎస్‌జీ తన నివేదికలో వివరించింది. ఏసీబీ కోర్టురిమాండ్, జైలేలో భద్రత తదితరంశాలను నివేదికలో పేర్కొంది. 9వ తేదీ ఉదయం 6గంటలకు సీఐడీ అరెస్ట్‌తోపాటు ఎన్ఎస్‌జీ ప్రొటెక్ట్‌గా ≫2



శుక్రవారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## భారీగా టిడిపి నిరసనలు, ఆందోళనలు

### పలుచోట్ల దీక్షలను భగ్నం చేసిన పోలీసులు

### పాదయాత్రలను అడ్డుకోవడంతో వాగ్వాదాలు

**అమరావతి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబునాయుడు యువతకు శిక్షణ ఇవ్వాలి.. వారు మెరుగైన ఉద్యోగాలు సాధించాలని ఆలోచించారని, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటుచేసి యువతకు, వారి భవిష్యత్తుకు మెరుగైన బాటలు వేశారని టిడిపి నేతలు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు అక్రమం అని పేర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహారదీక్షల్లో భాగంగా 3వరోజైన శుక్రవారం వైకాపా ప్రభుత్వం తీరుపై విరుచుకుపడ్డారు. యువత కోసం చంద్రబాబు ఆలోచిస్తే. జగన్‌రెడ్డిమాత్రం చంద్రబాబుపై కక్షసాధింపే ఆలోచనగా పెట్టుకున్నారని అన్నారు. అందులో భాగంగానే ఆయనపై తప్పుడు కేసుపెట్టి అరెస్టు చేయించారని ధ్వజమెత్తారు. ఈసందర్భంగా 'బాబుతోనేను' సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారు. జగన్‌రెడ్డిలాంటివారు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని అభాండాలు వేసినా చంద్రబాబు కాలిగోటికి కూడా ఎలాంటి నష్టం లేదనిఅంటూ హోరెత్తించారు. రాష్ట్రవ్యాప్తంగా మసీదుల్లో దువా చేపట్టారు. జనసేనతోపాలు పలు పార్టీలు మద్దతు తెలిపాయి. పాకాల మండలం ≫2



శుక్రవారం అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, భద్రతాంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన

## 21 నుంచి అసెంబ్లీ

### నిర్వహణ, భద్రతపై మంత్రి బుగ్గన సమీక్ష

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 21 వతేది నుంచి జరుగనున్నాయి, ఈ నేపథ్యంలో ఈ సమావేశాల నిర్వహణకు సంబంధించిన అంశాలు, భద్రత, వసతుల ఏర్పాట్లపై ప్రభుత్వ విప్‌లతో శాననసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శుక్రవారం చర్చించారు. అసెంబ్లీలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన బుగ్గన సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏఏ అంశాలపై చర్చించాలనే విషయాలపై చర్చించారు. సమావేశాల్లో ఎటువంటి వ్యూహంతో వ్యవహరించాలనే అంశంపై ఆయన కీలకంగా మాట్లాడారు. సమావేశాల్లో అన్ని పక్షాల సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి బుగ్గన తెలిపారు. సమావేశాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాలను ఫలవంతం చేయాలన్నారు. అభివృద్ధిపై చర్చించాలని చెప్పారు. వ్యక్తిగత విమర్శలకు అసెంబ్లీ స్దానం కాదనే విషయం విపక్షనేతలకు సూచించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ సారి కీలకమైన పరిస్దితుల నేపథ్యంలో జరుగుతున్నాయి, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సీపీఎస్ రద్దు, ఆ స్దానే ఉద్యోగుల ఆమోద్యయోగ రీతిలో జీపీఎస్ అమలు, ఇతరంశాలపై సమావేశాల్లో చర్చిస్తారు. ఈ నెల 21 నుంచే శాసనసభ, శాసనమండలి సమావేశాలు జరుగుతాయి. అయిదు రోజులపాటు ఈ సమావేశాలు నిర్వహిస్తారు. చీఫ్‌విప్‌లు ముదునూరి నాగరాజ వర ప్రసాద్‌రాజు, జంగా కృష్ణామూర్తి, కాపు రామం చంద్రారెడ్డి ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రెండు ఘోర ప్రమాదాలు



తెల్లగుండపల్లె వద్ద పాల ట్యాంకర్‌ను ఢీకొన్న అంబులెన్స్

### ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొన్న అంబులెన్స్ ఐదుగురు దుర్మరణం

**తవణంపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం తెల్లగుండ్లపల్లె వద శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదు మంది దుర్మరణం పాలయ్యారు. సంఘటనకు సంభందించి తవణంపల్లె పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని బెంగుళూరు-తిరుపతి సిక్స్‌లేన్ రోడ్డు తెల్లగుండ్లపల్లె వద్ద రోడ్డు పక్కన ఆగివున్న ఆయిల్ ట్యాంకర్‌ను బెంగుళూరు నుండి ఒడిస్సాకు రోగిని తీసుకెళుతున్న అంబులెన్స్ శుక్రవారం ఉదయం సుమారు 4.30 గంటలకు వెనుక ≫2



నుజ్జునుజ్జు అయిన తుఫాన్ వాహానం

### అన్నమయ్య జిల్లాలో తుఫాన్ వాహానం, లారీ ఢీ ఐదుగురు మృతి, 11మందికి తీవ్రగాయాలు

**కెవిపల్లె, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:**అన్నమయ్య జిల్లా కేవి.పల్లె మండలంలోని కడప-చిత్తూరు జాతీయ రహదారి మఠంపల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మతిచెందగా మరో ఆరుగురు తీవ్రగాయాలకు గురైయ్యారు. మఠంపల్లె క్రాసు వద్ద తుఫాన్ వాహనం, లారీ ఢీకొన్నాయి. తుఫాన్ వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల్లో ఐదుగురు మృతిచెందగా ఆరుగురికి తీవ్రగాయాలైయ్యాయి. మృతులందరూ కర్ణాటక రాష్ట్రం బెల్గామ్‌జిల్లా అత్తినికి చెందిన 16 మంది ≫2

## కడప మాజీ మున్సిపల్ కమిషనర్‌కు 30 రోజుల జైలు, రూ.15వేల జరిమానా 2లో



మరువపల్లి రాజీ

## మావోయిస్టు రాజీ అరెస్టు

**పుట్టపర్తి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** మావోయిస్టు మరువపల్లి రాజీ అలియాస్ సరస్వతిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం ఎస్పి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మరువపల్లి రాజి(45) అలియాస్ సరస్వతి, అలియాస్ మాధవి, అలియాస్ పల్లవి, అలియాస్ ప్రీతి, అలియాస్ సంగీత, అలియాస్ కమల) పేర్లతో మావోయిస్టు నాయకురాలుగా ఆమె చలామణిలో ఉందని, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వెస్టన్ గాడ్స్ స్పెషల్‌జోన్ కమిటీ ఇన్‌చార్జ్ అయినటువంటి సంజయ్ దీపక్ రావు2007లో వివాహం చేసుకుందని, ఈమె భర్తను కూడా హైదరాబాద్‌లోని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్‌చేసి ఆ రాష్ట్ర డిజిపిసమక్షంలో హాజరుపరచినట్లు తెలియజేశారు. 1999లో సంవత్సరంలో మావోయిస్టుగా మారిందని, ≫2

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కాని, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్యనివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది.దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరికొందరు దీర్ఘకాల వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. ఈ కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వాయుకాలుష్యంతోపాటు నీటి కాలుష్యం, నగరజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వలసవచ్చేవారు పెరిగిపోతుండడంతో సమస్య మరింత జటిలంగా తయారవుతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నించినా మరొకపక్క రెట్టింపు స్థాయిలో కొత్తకొత్తవి పుట్టుకొస్తున్నాయి. నిర్దిష్టమైన ప్రణాళిక, ప్లాన్‌లు లేకుండా ఇష్టానుసారంగా కాలనీలు పల్లపుప్రాంతాల్లో కూడా ముఖ్యంగా చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించుకోవడంతో అవి వర్షాకాలంలో కాలుష్యకాసారాలుగా మారుతున్నాయి. నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోజులతరబడి నిల్వ ఉండడంతో దోమలకు స్థావరాలై రకరకాల విషజ్వరాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. దేశంలో ఆరు మెట్రో నగరాలు ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్‌లలో జరిపిన ఒకసర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. పర్యావరణం నీటి, గాలి నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఈ సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు బయటపడింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు నిర్ణీతస్థాయి కంటే అధికంగా ఉన్నట్లు బయటపడింది. ఇక వాయుకాలుష్యం పరిస్థితి మితిమీరిపోతున్నది. నగరశివారుల్లోనూ పరిశ్రమలు, గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. మరొకపక్క పరిశ్రమలు నదులలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్యకాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాల వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక నగరాల్లో నడుస్తున్న వాహనాల ద్వారా వెలువడుతున్న కాలుష్యం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు.1989 నాటి మోటారు వాహనాల చట్టంలోని రూల్‌నెం.115 ప్రకారం నిర్ణీత ప్రమాణాలకు మించి పొగ వదిలే వాహనాలపై జరిమానాలు విధించాలి. అప్పటికీ అదుపు కాకపోతే ఏకంగా వాహనాలను స్వాధీనం చేసుకోవచ్చు. పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించి పొగను వదులుతున్న ఏ వాహనమైనా ఈ చట్టపరిధిలోకే వస్తుంది. ఈచట్టాన్ని కచ్చితంగా అమలుచేస్తే అటు రోడ్డు రవాణా సంస్థ కానీ ఇటు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల వాహనాలు రోడ్లపై తిరిగే అవకాశం లేదు. వాహనకాలుష్యం నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన కాలుష్యనియంత్రణ మండలి కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నది. మరెన్నో చట్టాలు తీసుకొచ్చారు. సవరణలు చేస్తున్నారు. అన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రయోగాలు విఫలమవుతున్నాయే తప్ప ఫలితాలు కానరావడం లేదు. వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్ ఆసిడ్, దుమ్ము,ధూళి పెరుగుతున్నది. వాహనాల సంఖ్య పెరిగే కొద్దీ పర్యావరణం కలుషితమైపోతున్నది.పెట్రోలులో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విష వాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు రకరకాల వ్యాధులకు గురవుతున్నారు.గతంలో ఒక విశ్వవిద్యాలయం పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో ప్రపంచంలో 132దేశాల కంటే భారత్‌అట్టడుగున ఉన్నట్లు వెలుగుచూసింది. ఇటీవల కురిసిన, కురుస్తున్న వర్షాలతో చల్లబడిన వాతావరణం, ఎక్కడికక్కడ పేరుకుపోతున్న చెత్తాచెదారం పొంగిపొర్లుతున్న మురుగునీళ్లతో కలవడంతో వాటిని ఆవాసాలుగా చేసుకొని ఉత్పత్తి అవుతున్న దోమలు ప్రాణాంతక వ్యాధులను మోసుకొస్తున్నాయి. భారత్ వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదురెట్లు ఎక్కువగా ఉండడంతో శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు విస్తరిస్తున్నాయి.ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు పరిశోధనలలో స్పష్టమైంది. ఐదేళ్లలోపు బాలబాలికల్లో పధ్నాలుగు శాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్న విషయం ఆందోళన కలిగిస్తున్నది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌కు మూలమవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరంఎంతైనాఉంది. సమస్య తీవ్రతనుగుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించి త్రికరణశుద్ధిగా అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఈ పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఎసెన్‌బర్గ్

# నేరచరితులతో పెరుగుతున్న దుర్రాజకీయాలు!

***గతంలో ఒకసారి ఈ విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు ప్రకటించారు. ఆ తర్వాత అదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయన స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్ని వజ్రంతో కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాలని జవాబు ఇచ్చారు.***

**దామెర్ల సాయిబాబ**

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశా దశ నిర్దేశించాల్సిన ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. నేరచరితులను రాజకీయాల్లోకి ప్రవేశించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పార్టీలన్నీ రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకొని అమలు చేయాల్సిన తరుణం ఆసన్నమైందని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నిపార్టీలనేతలు ఎలుగెత్తి చాటుతూనే ఉన్నారు. మనసులో ఎలావున్నా నేరచరితుల పట్ల వ్యతిరేకవైఖరితో ఉన్నట్లే పార్టీల నేతలు కన్పిస్తున్నారు కానీ ఆచరణకు వచ్చేసరికి త్రికరణశుద్ధిగా నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా కొన్ని పార్టీలు రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయి. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల్లోకి చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రిపదవులు వెలగబెడుతున్నవారు కూడా ఎందరో ఉన్నారు. చివరకు ఈ విషయంలో సుప్రీంకోర్టు కూడా నాలుగేళ్ల క్రితం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శకాలు కూడా సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొంటున్నవారిని పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటు చట్టం చేయాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటు వేయాలని పబ్లిక్ ఇన్‌ట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ,మరొక బిజెపి నాయకుడు తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం నాలుగేళ్ల క్రితమే ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్తచట్టం కోసం భారతప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలన్న ఆకాంక్షతో సమాజం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నదని ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఆనాడే వ్యాఖ్యానించింది. అంతేకాదు రాజకీయాల్లో నేరమయం కావడం ప్రజాస్వామ్య వెన్నులో వణుకుపుట్టిస్తుందని రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తుందని, చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడి చేస్తుందని నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్ట వేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్పశక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందని అంటూ ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలను కూడా సుప్రీం జారీ చేసింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సమర్పించే దరఖాస్తుల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను పేర్కొనడమేకాక ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించింది. అయినా పరిస్థితుల్లో పెద్దగా మార్పు కన్పించడం లేదు. నానాటికీ అనేక క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారు కేసుల విచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులుగానే కొనసాగుతున్నారు. దేశంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎంపిల్లో దాదాపు నలభై శాతం వరకు క్రిమినల్ కేసులు నమోదైనట్లు తాజాగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్, (ఎడిఆర్) నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఇడబ్ల్యు) విశ్లేషించాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 763 సిట్టింగ్ ఎంపిలు పోటీచేసే ముందు వారు సమర్పించిన అఫిడవిట్‌లను విశ్లేషించగా అందులో 306 మంది సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆ సంస్థలు వెల్లడించాయి. వారిలో 194 మంది సిట్టింగ్ ఎంపిలపై అంటే దాదాపు 25శాతంపై హత్య,హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు కూడా ఎడిఆర్ పేర్కొంది. లోక్‌సభ, రాజ్యసభలోని ఎంపిల్లో కేరళలోని 29 మందిలో 23మంది (79శాతం), బీహార్‌లోని 56మందిలో 41 మంది(73శాతం), మహారాష్ట్రలోని 65 మందిలో 37 మంది (57 శాతం), తెలంగాణలో 24మందిలో 13మంది (54శాతం), ఢిల్లీలో పది మందిలో ఐదుగురు (50 శాతం) ఎన్నికల్లో పోటీ చేసే

**ఒక్క మాట**

సమయంలో వారు సమర్పించిన స్వీయ ప్రమాణపత్రాల్లో వారిపై క్రిమినల్ కేసులున్నట్లు తేటతెల్లమయిందని ఎడిఆర్ పేర్కొంది. హెచ్చుతగ్గులుగా దాదాపు అన్ని పార్టీలకు చెందిన వారు ఈ జాబితాలో ఉన్నారు. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాల నుండి నేరచరితులను దూరం చేయాలనే నినాదం చాలాకాలంగా వినిపిస్తూనే ఉంది. 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టుకోవడానికి ప్రజలు ఏమనుకుంటారోనని జంకు,భయం ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇదిఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయమే జీవనంగా సాగించే కొందరి నేతలకు మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలుతెంచుకొని బయటకువస్తున్నది. గతంలో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు వివిధ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను కూడా బయటపెట్టాయి. కానీ ఆయా పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. గతంలో ఒకసారి ఈ విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు ప్రకటించారు. ఆ తర్వాత అదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయన స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్ని వజ్రంతో కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాలని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునోకాదో కానీ పార్టీ తరపున పోటీచేసేవారు దుష్టులని ఎన్టీఆర్ తేల్చేశారు. ఇది అక్కడ ఉన్న ఆనాటి తెలుగుదేశం నేతలకు చాలా ఇబ్బంది కలిగించింది. కానీ వాస్తవంగాచూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికినూరుపాళ్ల నిజమే. ఇలా ఒకరిని చూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు.నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతుందే తప్ప రాజకీయాల్లోకి వారిని రానీయకుండా నిరోధించలేకపోతున్నారు. అసలు నేరచరితులు అంటే ఎవరు?ఆరోపణలకు గురైనవారా? శిక్షలు పడ్డవారా? తదితర ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన జవాబు లేకుండా పోతున్నది.1951లో అమలులోకి వచ్చిన ప్రజాప్రతినిధ్యం చట్టంలోని ఎనిమిదో సెక్షన్‌ప్రకారం నిర్దేశించిన నేరాలకు శిక్షపడినవారు కొంతకాలం పాటు ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఇందులో అనేక నేరాలున్నాయి. లంచగొండితనం, ఎన్నికల్లో అక్రమాలు, అత్యాచారాలు, దొంగరవాణా, మాదకద్రవ్యాల వ్యాపారం వంటి నేరాల్లో శిక్షపడినవారు ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. ఇలా ఏయే నేరాల్లో శిక్షపడినవారు ఎంతకాలం పోటీకి అనర్హులో స్పష్టంగా నిబంధనలు విధించారు. అయితే ఆ తర్వాత చట్టంలో కొన్ని మినహాయింపులు కల్పించారు.దీనిప్రకారం శాసనసభ్యుడిగా, పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు శిక్షపడితే మూడు నెలలపాటు ఈ నిషేధం వర్తించదు.ఆ సభ్యుడిపై కోర్టుకు అప్పీలు చేసుకుంటే అది పరిష్కారం అయ్యేంతవరకు నిషేధం వర్తించదు.నాలుగున్నర దశాబ్దాలపాటు కొనసాగిన ఈ మినహాయింపు 1997లో శిక్షపడ్డాక అప్పీలు చేసుకున్నా నిషేధం వర్తిస్తుందని ఎన్నికల కమిషన్ వివరణ ఇవ్వడంతో కొంతలోకొంత మార్పువచ్చింది. ఇప్పుడుతాజాగా అభియోగ దశ నుండే (ఛార్జ్‌షీట్) అనర్హతవేటు వేయాలనే అభ్యర్థనను కొందరు న్యాయనిపుణులు నివేదిస్తున్నారు. పోలీసు వ్యవస్థ ఎంతటి పతనావస్థకు చేరిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్న రాజకీయ నేతలను ఎదిరించి పనిచేయలేని దుర్భరపరిస్థితులు నెలకొన్నాయి. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థి పార్టీలకు చెందినవారిపై ఎప్పుడైనా కేసులు పెట్టించడం పెద్దకష్టం కాకపోవచ్చు. అయితే ఛార్జ్‌షీట్ దాఖలైనంత మాత్రాన వారు నిందితులు మాత్రమే కానీ దోషులు కాదని చట్టాలు స్పష్టంగా చెప్తున్నాయి.ఒకవేళ ఛార్జ్‌షీట్ తోనే అనర్హతవేటుపడే పరిస్థితులే వస్తే దేశంలో ఎన్నివేల మంది నేతలు పోటీకి అనర్హులు అవుతారో వేరే చెప్పక్కర్లేదు. అందుకే ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింతలోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరంఉంది. రాజకీయాలకుఅతీతంగా అన్నిపార్టీలనేతలు, ప్రజాస్వామ్యవాదులు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయా ల్లోకిరాకుండా నిరోధించలేకపోతేవారు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటే ప్రజాస్వామ్యం అపహాస్యమవుతుంది. ●

# ప్రజావాక్కు

## ప్రత్యేక సమావేశాలు

**పార్లమెంట్** ప్రత్యేక సమావేశాలు ఆ అత్యున్నత సభ డెబ్బై ఐదేళ్ల ప్రయాణాన్ని చర్చించబోతుందని ప్రభుత్వం తెలిపింది. ఇంతవరకూ ఆ ఆకస్మికసమావేశాల ఎజెండా ఏమిటో తెలియకఊహాగానాలు చేస్తున్నవారికి ఈప్రకటనతో స్పష్టత వచ్చిందని భావించలేం. ఇది ఒక అంశం కావొచ్చు గానీ ఇంకా ఏదో మిగిలేఉంది.ఆఖరునిమిషంలో బయటకు వస్తుందన్నది మెజారిటీ అభిప్రాయం.పార్లమెంట్ ప్రస్థానం, విజయాలు, నడకలో మార్పులు అన్నీ చర్చించబోవడం మంచిదే. ఈ సమీక్ష వల్ల ఒకసారి గతమంతా ఫోకస్‌లోకి వస్తుంది. ఒకప్పుడు ఆరోగ్యకరమైనచర్చలు ఎక్కువజరిగేవి. ప్రాముఖ్యత కలిగిన అంశాలు లోతుగా పరిశీలించబడేవి.ప్రభుత్వం పార్లమెంట్‌కి పూర్తి జవాబుదారీగా ఉండేది. చర్చలు ఎంత గంభీరంగా సాగినా ఒకరిపై ఒకరికి గౌరవంఉండేది. హాయిగా హాస్యం, చెణుకులు చర్చల్లో ఇమిడిపోయి వాటి ఆకర్షణ పెంచేవి. మరీ ప్రాముఖ్యమైన అంశాలను కమిటీలు లోతుగా చూసేవి. ఆ దారి నుండి పార్లమెంట్ నేడుపక్కకు జరుగుతోంది. ఆర్థికబిల్లులతోసహా ముఖ్యమైనవి చర్చ లేకుండానే పాస్ అయిపోతున్నాయి. అవరోధాలు, అవాంతరాలు నిత్యకృత్యంగా మారాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వరదలను నియంత్రించలేమా?

**మానవ** మనుగడకు ప్రకృతి చేసే సవాళ్లల్లో వరదలు ఒకటి. వివిధ రీతుల్లోముంచుకొచ్చే వరదలకారణంగా భూమండలంపై ఎన్నోప్రాంతాలు తల్లడిల్లుతున్నవి. వరదల వల్ల ప్రపంచవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, పర్యావరణంగా నష్టపోతున్నారు.నదుల్లో నీరు కలుషితమవుతుంది. నదులపై ఆనకట్టలు, జలాశయాలు, నదుల అనుసంధానం చేస్తూ నదుల ఒడ్డున ఎత్తైన బలిష్టంగా ఉన్న చెట్లను పెంచడం వలన వరదలను నియంత్రించవచ్చు.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## సంక్షేమ తాయిలాలు

**స్వాతంత్ర్యం** వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి. కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది.మౌలిక సదుపాయాల వల్ల దీర్ఘకాలిక అభివృద్ధి జరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమంపైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పాలెగార్ శ్రీరాములనాయుడు, కర్నూలు

## సమానదృష్టితో చూడాలి

**తమిళనాడు** ముఖ్యమంత్రి ఎం.కెస్టాలిన్ ఇక నుంచి పార్టీ శ్రేణులు ఎవ్వరూ సనాతనధర్మం గురించి మాట్లాడకుండా ఉండాలని చెప్పడం మంచి పరిణామం. ఇక నుండి ఇతర విషయాలపై దృష్టి సాధించాలంటూ చేసిన సూచన ఆహ్వానించదగినది. ఇదే రీతిగా తన కుమారుడు సనాతన ధర్మంపై చేసిన అభ్యంతరకర మాటలను మొదట్లోనే అదుపు చేస్తే ఇంత రాద్ధాంతం ఉండేది కాదుకదా!తమిళనాడులో కేవలం పెరియార్ అనుచరులే కాకుండా అన్ని మతాల,వర్గాల వారు ఉన్నారు. ఇలాంటి నేపథ్యంలో ప్రభుత్వం అందరిని సమాన దృష్టితో చూడాలి. ఎవరికీ అన్యాయం జరిగినా వారిమతం మనోభావాలు ఎవరితోనైనా ముఖ్యంగా కుమారుడు చేసిన వ్యాఖ్యలు, వారి అనుచరులు ఘోరంగా మాట్లాడడం ముఖ్యమంత్రి వెనకేసుకు రావడం చివరికి ప్రధాన మంత్రి కూడా తీవ్రంగా స్పందించడం జరుగుతుంది. ఇతరులతోసహా ఒక అనవసరమైన పరిస్థితిని తమిళనాడులో సృష్టించి గందరగోళంచేశారు. కానీ నష్టపోయింది, లాభపడింది ఎవరో ముఖ్యమంత్రి ఆత్మావలోకనం చేసుకుంటే ఉత్తమం.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

## మూసిన స్కూళ్లను తెరవాలి

**తెలంగాణ** వస్తే చదువులు,కొలువులు వస్తాయనిఆశించిన విద్యార్థులు, నిరుద్యోగులకు పదేళ్ల ఏలుబడి తర్వాత కూడా నిరాశే మిగిలింది. ముఖ్యమంత్రి కలగా మొదలుపెట్టిన కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య అద్దె భవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్య అందరికీ అందిదన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరోపక్క భవనాలు ఉండి, విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులనురేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులు లేవు. ఇలాంటి సందర్భంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మార్గాలను అన్వేషించాల్సిందిపోయి ఇంకా దిగజార్చి నాశనం చేయడమంటే ప్రభుత్వ చేతకానితనమే.

-అమృతరాజ్, హైదరాబాద్

## మోడీ ట్రిక్స్

**కొద్దిరోజులక్రితం** చంద్రయాన్ ఇటీవల జి-20 సమావేశాలు విజయవంతం అయ్యాయి. జమిలి ఎన్నికల ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇండియా పేరు భారత్‌గా మారబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇవన్నీ మోడీ ప్రధానిగా ఉండడంవల్లనే సాధ్యమయ్యాయని గొప్పతనమంతా నరేంద్రమోడీకే దక్కుతుందని బిజెపి ప్రచారం చేసుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

-మిథునం, హైదరాబాద్

# చెరువుల అభివృద్ధే వరద ముంపు నివారణకు మార్గం!

**దండంరాజు రాంచందర్‌రావు**

హైదరాబాద్ నగరం వరద ముంపు బారినపడకుండా శాశ్వతంగా తగు విధంగా చర్యలు చేపట్టాలి. చిన్నపాటి వర్షం పడినా విశ్వనగరం జలమయమవుతుంది. నగరంలో పడుతున్న వర్షాలకు ట్రాఫిక్‌జామ్ అత్యంత భయంకరంగా ఉంటుంది. గంటల తరబడి ట్రాఫిక్ రద్దీలో వాహనదారులు సతమతమవుతున్నారు. వరద నీటిలో కార్లు ఎలా తేలుతున్నాయో, ద్విచక్ర వాహనాలు ఎట్లా నీటిలో కొట్టుకొనిపోతున్నాయో నగర ప్రజలు కళ్లారా చూస్తున్నారు. జనాభాకు అవసరమైన సౌకర్యాలు తగు విధంగా ఏర్పరచుకుంటూ ముందడుగు వేస్తున్న తరుణంలో వర్షాల వరదల నుండి నగరాన్ని రక్షించుకొనుటకు ప్రణాళికవంతంగా చర్యలు చేపట్టాలి. వర్షాలతో చెరువుల్లోకి నీరు చేరుతుంది. నీటి వనరుల్లోకి చేరే ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు ఉండకూడదు. ప్రస్తుతం వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మేఘాల ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటివి చాలానే జరుగుతాయని అంచనా వేస్తున్నారు. అందుకే ఈ విషయంలో జాగ్రత్తలు అవసరం. నీటిపారుదల రంగ నిపుణులు 1997, 2000 సంవత్సరాలలో చెరువుల పరిస్థితిని అధ్యయనం చేసి 30 చెరువులను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అందుకు అనుగుణంగా కొన్ని ప్రాంతాల్లో చెరువులను అభివృద్ధి చేశారు. ఫలితంగా వాటికి



ఎలాంటి ముప్పు ఏర్పడడం లేదు. మిగిలిన చెరువులను కూడా ఇదే విధంగా అభివృద్ధిపరచాలి. హైదరాబాద్‌లో దాదాపు 400 చెరువులు పైనుంచి కింది వరకు అనుసంధానించబడి ఉన్నాయి. నీరు ఒక చెరువు నుండి మరొక చెరువుకు ప్రవహించాలి. నీటి ప్రవాహ మార్గంలో అభివృద్ధి చేయబడిన నిర్మాణాలు నీరు ఒక చెరువు నుండి మరొక చెరువుకు చేరకుండా అంతరాయంగా ఉంటున్నవి. అందుకే నగరంలో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. ఆకస్మిక వరదలను అరికట్టడానికి ఫీడర్ ఛానెల్‌లు, కాలువలను అభివృద్ధి చేయడం పరిష్కార మార్గం. చెరువులను పూర్తిస్థాయి సూచించే రాళ్లను తొలగించబడినవి. ఈ రాళ్లను పునరుద్ధరించేందుకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇంకా చెరువులను శుభ్రం చేయాలి. చెరువులు వంద సంవత్సరాలకుపై నాటివి కాబట్టి గుర్రపు డెక్కలు, నాచు ఇతర విషపు చెట్లుచేమలు విపరీతంగా పెరిగిపోయినవి. పరిశుభ్రం చేయడం వలన చెరువు లోతు పెరుగుతుంది. ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చేస్తుంది. చెరువుల్లో నీరు కలుషితం కాకుండా చూడాలి. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలి. ఈ చర్యలు తీసుకుంటే హైదరాబాద్ నగరం ఆకస్మిక వరదల ముప్పు నుంచి బయటపడి నగరం మరింత సుందరంగా మారుతుంది. భూగర్భజలాలు పెరుగుతాయి. ఫలితంగా నీటి సమస్య అసలు ఉద్భవించదు. జంటనగరాల ప్రజల దాహార్తిని తీర్చాలంటే ఉస్మాన్‌సాగర్ తరహాలో కనీసం నాలుగు రిజర్వాయర్లు కావాలి. ●

# భూమి రక్షణ కవచాన్ని పరిరక్షించుకుందాం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

భూమిని ప్రమాదకరమైన కిరణాల నుంచి కాపాడే రక్షణ కవచం ఓజోన్. మరి అలాంటి ఓజోన్‌కే రక్షణలేకుండా పోతుండడం బాధాకరం. ఈ విషయం భవిష్యత్ తరాలను భయపెడుతుండడం అత్యంత సహజం. ఓజోన్‌పొర గురించి సైన్స్ విద్యార్థులకు బాగా తెలుసు.మిగిలిన వారికే దీని విలువ గురించి, దీని ప్రభావం గురించి తెలియక చాలా 'పొర'పాట్లు చేస్తున్నారు. వీటిపై అందరికీ అవగాహన కలిగించేందుకు, ఓజోన్ పొరను కాపాడుకోవడంతో పాటు ఇతర బలమైన కారణాల రీత్యా సెప్టెంబర్ 16వ తేదీని ఓజోన్ డేగా నిర్ణయించారు. ఇంతకీ ఓజోన్‌పొర అంటే ఏమిటి? దాన్ని ఎందుకు జాగ్రత్తగా కాపాడుకోవాలో తెలుసుకుందాం. భూమికి రక్షణ కవచంగా నిలిచేది 'ఓజోన్‌పొర' అని సైంటిస్టులు తేల్చారు. ఈ భూమిపై జీవరాశి ఉండటానికి ప్రధాన కారణం ఓజోన్. ఇది భూమి చుట్టూ ఇక గొడుగులా ఆవరించి కవచంలా ఉండి మనల్ని కాపాడుతుంది.ఈ పొర గనుక లేకపోతే భూమి అగ్ని గుండంగా మారి ఉండేది. ఓజోన్ అనేది మూడు పరమాణువులతో కూడిన ఆక్సిజన్ అణువు (ట్రై అటామిక్ ఆక్సిజన్ మాలిక్యూర్).ఇందులో ఉన్న అన్ని ఆక్సిజన్ పరమాణువులు రసాయనికంగా ఒకే లక్షణం ఉన్నవి కావు. కానీ మనం శ్వాసక్రియలో పీల్చే సాధారణ ద్విపరమాణుక ఆక్సిజన్ అణువులో మాత్రం రెండు పరమాణువులు ఒకే విధమైనవి. భూ వాతావరణాన్ని నేల మీద నుండి పైకి పోయేకొద్దీ అక్కడున్న భౌతిక ధర్మాల ఆధారంగా వీటిని కొన్ని పొరలుగా విభజించారు. నేలకు దగ్గరగా 20 కిలోమీటర్ల లోపే ఉన్న పొరను 'ట్రోపోస్పియర్' అని, 20 కిలోమీటర్ల నుండి 50 కిలోమీటర్ల మధ్య ఉన్న పొరను 'స్ట్రాటోఎక్సోస్పియర్ (స్ట్రాటో ఆవరణం) అని, ఆ తర్వాత 'మీసో స్పియర్', థర్మోస్పియర్, ఎక్సోస్పియర్ అనే పొరలు సుమారు ఐదువందల కిలోమీటర్ల వరకు వివిధ మార్గాల్లో విస్తరించి ఉన్నాయి. మన సాధారణ ఆక్సిజన్ అణువులు స్టాటోస్పియర్లో ఓజోన్ అణువులుగా మారతాయి. ఇంత కీలకమైన పొరకు 1980లో రంధ్రంపడినట్లు సైంటిస్టులు గుర్తించారు. ఆ సమయంలోనే సూర్యకిరణాలు భూమి మీద నేరుగా తాకుతున్న విషయం బయటపడింది.అప్పటి నుండి సైంటిస్టులు దీన్ని పరిరక్షించేందుకు సెప్టెంబర్ 16న దాదాపు 24 దేశాల ప్రతినిధులు మాంట్రియల్ నగరంలో సమావేశమై, ఓజోన్‌పొర రక్షణ గురించి చర్చించారు. ఇందులో సుమారు 100 రకాల రసాయనాల వాడకాన్ని 2030 నాటికి అభివృద్ధి చెందిన, 2040 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పూర్తిగా అరికట్టడమే లక్ష్యం. 1987 సెప్టెంబర్ 16న మాంట్రియల్ ప్రోటోకోల్ పైన ప్రపంచదేశాలు సంతకం చేశాయి. ఈ ఒప్పందంపై సంతకం చేసిన తేదీగా గుర్తుగా 'ఓజోన్ లేయర్ డే'ని నిర్వహించాలని తీర్మానించారు. భూమి మీద కాలుష్యం దెబ్బతింటున్న కారణంగా ఓజోన్ పొరను పరిరక్షించడం లక్ష్యంగా




ఐక్యరాజ్యసమితి యేటా సెప్టెంబర్ 16న 'ప్రపంచ ఓజోన్‌పొర సంరక్షణ రోజుగా' పాటించాలని 1994లో ప్రకటించింది. సూర్యుని నుండి విడుదలయ్యే సూర్యరశ్మిలో అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటూ వాటి నుంచి భూమిపై ఉన్న జీవజాలాన్నిరక్షిస్తున్నదే ఓజోన్ పొర. ప్రోటో ఆవరణానికి కింద 15 నుంచి 50 కి.మీ మందంగా ఉండే పొరను ఓజోన్ పొరగా పిలుస్తారు. ఇది అతినీలలోహిత కిరణాలను వడపోసి సూర్యరశ్మిని భూమిపైకి పంపుతుంది. ఇది భూమి చుట్టూ వేసి గొడుగులా ఆవరించి ఉండి, ఒక కవచంలా కాపాడుతుంది. ఇప్పుడు ఓజోను పొర మానవ తప్పిదాలకు కనుమరుగైపోతుంది. అధిక ఇంధన వాడకం, మితిమీరిన రసాయనాలు ఉపయోగించడం, చెట్లు నరికివేయడం, వంటి అంశాలు ఓజోన్ పొరను నాశనం చేస్తున్నాయి. ఈ ఓజోన్ పొరక్షీణత వల్ల మూలకణ, పొలుసల కణ క్యాన్సర్లు, ప్రాణాంతక పుట్టకురుపు, కంటిశుక్లకాలు వంటి రోగాల బారిన ప్రజలు పడే అవకాశంఉంది. కాలుష్య కారకాల నుండి ఓజోన్‌ను రక్షించేందుకు ఐక్యరాజ్యసమితి కొన్ని ప్రణాళికలు రూపొందించింది. దానినే మాంట్రియల్ ప్రోటోకోల్ అంటారు. స్ట్రాటోస్పియర్ పొరలో గాలిలోని ఆక్సిజన్ (ఓ2) అణువులు ఓజోన్ (ఓ3) అణువులుగా మారుతుంటాయి. అయితే ఆక్సిజన్ అణువులు ఓజోన్ అణువులుగా మారాలంటే అతినీలలోహిత కిరణాలు కావాలి. సూర్యకాంతిలో దృశ్యకాంతితోపాటు ఎంతో తీవ్రతతో అతినీలలోహిత కాంతి, పరారుణకాంతి కూడా కలిసి ఉంటుంది. అయితే అందులో అతినీలలోహిత కాంతి బాగా శక్తివంతమైనది. కాబట్టి జీవజాతులకు ప్రమాదకరమైనది కూడా. అలాంటి ప్రమాదకర అతినీలలోహిత కాంతిని ఆక్సిజన్ అణువులు శోషించుకోవడం ద్వారా ఓజోన్ అణువులుగా మారతాయి. ఓజోన్‌పొర తనకున్న సహజమందాన్ని ఏదైనా కారణం వల్ల పోగొట్టుకున్నా, లేదా పూర్తిగా వినాశనం చెందిన ఓజోన్ పొరకు చిల్లుఏర్పడింది అంటాం.ఓజోన్ తరిగిపోయే క్రమంలో ఏర్పడేది ఆక్సిజన్ అణువులు, ఆక్సిజన్ నవజాత పరమాణువులు. ఇవి తిరిగి ఓజోన్‌గా మారగలవు. ఈ రోజుల్లో మనం తీసుకునే ప్రతీ నిర్ణయమూ ఓజోన్ పొరను దెబ్బతీస్తోంది.భూతాపం పెరిగినా, వానలు కురవకపోయినా, అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవే.పాలపై మీగడలా ఈఓజోన్ అనే వాయువు. సమస్యేమిటంటే పెరుగుతున్న భూతాపం వల్ల నానాటికీ ఓజోన్ వాయువు తగ్గిపోతోంది. ఇలాగే పొరవిచ్ఛిన్నం అవుతూపోతే కోట్ల మంది ప్రజలు, జంతువులు, పక్షులు, చెట్లు అన్నింటిపైనా వ్యతిరేక ప్రభావం పడుతుంది. చర్మంపై తీవ్రమైన సూర్యకిరణాలు పడి కేన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు పిల్లలు పుట్టే అవకాశాలు కూడా తగ్గిపోతాయి. ఓజోన్ పరిరక్షణ కోసం భూతాపాన్ని తగ్గించేందుకు వీలయ్యే అన్ని చర్యలూ చేపట్టాలి. పర్యావరణాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలి. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం బలమైన చట్టాలు తేవాలి. అపార్ట్‌మెంట్లు, షాపింగ్ మాళ్లు నిర్మించేటప్పుడే 33 శాతం మొక్కలు, చెట్లు పెంచేందుకు స్థలం ఉండేలా నిబంధనలుతేవాలి. సంప్రదాయ ఇంధనవనరుల స్థానంలో సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచడం ద్వారా భూతాపాన్ని తగ్గిస్తూ ఓజోన్‌పొరను కాపాడేందుకు వీలవుతుంది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మణిపూర్ హింసకు ఇప్పటి దాకా 175 మంది మృతి



**ఇంఫాల్, సెప్టెంబరు 15:** జాతుల మధ్య వైరంతో అట్టుడికిన మణిపూర్‌లో ఇంకా పూర్తిగా పరిస్థితులు అదుపులోకి రాలేదు. ఈ క్రమంలో రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘర్షణల్లో ఇప్పటివరకు 175 మంది మృతి చెందారని రాష్ట్ర పోలీసు విభాగం వెల్లడించింది. 33 మంది అదృశ్యమయ్యారని, 1,118 మంది గాయపడ్డారని తెలిపింది. చనిపోయిన 175 మందిలో 96 గుర్తు తెలియని మృతదేహాలు మార్చురీలోనే ఉన్నాయని పేర్కొంది. మే 3న తమను ఎస్టీల్లో చేర్చాలన్న మైతేయ్‌ల డిమాండ్‌కు వ్యతిరేకంగా కుకీలు ఆందోళన చేపట్టడంతో హింసాకాండ మొదలైంది. కొన్నినెలల పాటు అది కొనసాగింది. సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తోన్న ప్రయత్నాలతో ప్రస్తుతం ఘర్షణలు కాస్త తగ్గుముఖం పట్టినట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రం గణాంకాలను విడుదల చేసింది. వీటి ప్రకారం, 5,172 నిప్పంటించిన ఘటనలు చోటు చేసుకున్నాయి. నిరసనకారులు 4,786 ఇళ్లు, 386 ప్రార్థనా మందిరాలకు నిప్పు అంటించారు. రాష్ట్ర ఆయుధాగారం నుంచి 5,668 ఆయుధాలను లూటీ చేశారు. వాటిల్లో 1,329 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక భద్రతా బలగాలు 360 బంకర్లను ధ్వంసం చేశారు. మైదాన, పర్వత ప్రాంతాల మధ్య ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించారు. మణిపూర్ జనాభాలో మైతేయ్‌లు 53శాతం ఉంటారు. వారంతా ఎక్కువగా లోయ ప్రాంతంలో నివసిస్తున్నారు. నాగాలు, కుకీలు, ఇతర తెగలు పర్వతప్రాంతాలకు పరిమిత మయ్యారు.

**మృత దేహాలు మార్చురీలోనే**

# నివేదిక ఇవ్వడం నేరమెలా అవుతుంది?

## ఎడిటర్స్ గిల్డ్ కేసులో సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** మణిపూర్ హింస పై ఎడి టర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా కమిటీ నివేదిక అంశానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కమిటీలోని సభ్యులపై మణిపూర్ పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను ప్రస్తావించిన సుప్రీం ధర్మాసనం ఇరు వర్గాల్లో శత్రుత్వాన్ని ప్రోత్సహించేదిగా ఏమీ కనిపించడం లేదని అభిప్రాయపడింది. కేవలం నివేదిక ఇవ్వడం నేరంగా ఎలా పరిగణిస్తారని ఆశ్చర్యం వ్యక్తం చేసిన సుప్రీం ధర్మాసనం వారిపై చర్యలు తీసుకోకుండా ఇచ్చిన రక్షణను మరో రెండు వారాలు పొడిగించింది. అంతేకాదు, ఎఫ్ఐఆర్‌ను ఎందుకు రద్దు చేయకూడదో అని పేర్కొంటూ ఫిర్యాదుదారుడి స్పందనను కోరింది. ఎడిటర్స్ గిల్డ్‌కు సంబంధించిన కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నేడు మరోసారి విచారించింది. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లుగా వాస్తవంగా కనిపించడంలేదు. క్షేత్రస్థాయిలో పర్యటించిన తర్వాతే నిజనిర్ధారణ కమిటీ నివేదిక ఇచ్చింది. వారిచ్చిన నివేదిక పక్షపాతంగా ఉందని ప్రభుత్వం చెబుతోంది. అది కరెక్టా, కాదా అనే విషయం పక్కనపెడితే ఇది భావ ప్రకటన స్వేచ్ఛ కదా అని సొలిసిటర్ జనరల్‌ను ఉద్దేశిస్తూ సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో వారిపై ఎలువంటి చర్యలు తీసుకోకుండా మరో రెండు వారాలు రక్షణ కల్పిస్తూ ఆదేశాలిచ్చింది. మణిపూర్‌లో హింస సందర్భంగా ఆ రాష్ట్రంలోని ప్రచారసాధనాలు అనుసరించిన వైఖరిపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా నిజనిర్ధారణ కమిటీని వేసింది. హింసా త్మక ఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాల్లో ఆగస్టు 7 నుంచి 10 తేదీల్లో పర్య టించిన నలుగురు సభ్యుల బృందం ఓ నివేదిక విడుదల చేసింది. అయితే ఈ నివేదిక ప్రజలను రెచ్చ గొట్టేలా ఉందని పేర్కొంటూ మణిపూర్‌కు చెందిన మాజీ ఇంజినీర్, మరో వ్యక్తి వేర్వేరుగా పిర్యాదు చేశారు. వాటిపై మణిపూర్ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరుతూ ఇజిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ క్రమంలో గత నెలలో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తొలుత సెప్టెంబర్ 15 వరకు రక్షణ కల్పించగా తాజాగా మరోసారి పొడిగించింది.

# రామచరిత మానస్ ఓ సైనైడ్

## బీహార్ మంత్రి సంచలన వ్యాఖ్య



**పాట్నా, సెప్టెంబరు 15:** బీహార్ మంత్రి చంద్రశేఖర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రామ చరితమానస్‌ను సైనైడ్‌తో పోల్చి కలకలం రేపారు. హిందీ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్య క్రమంలో ఆయన ప్రసంగిం చారు. సైనైడ్ కలిపిన ఓ యాభై అయిదు రకాల ఆహార పదార్థాలను వడ్డిస్తే మీరు తింటారా? హిందూ మత గ్రంథాల విషయం కూడా ఇంతే. రామచరితమానస్ గ్రంథం విషయంలో నా అభిప్రాయాలు స్థిరమైనవి. నా జీవితాంతం అవి నిలిచి ఉంటాయి. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా వీటిపై వ్యాఖ్యానించారు. మురుగులో దిగేవారి కులం మారేవరకు దేశంలో రిజర్వేషన్లు, కులగణన అవసరం ఉండి తీరుతుంది అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై సిఎం నితీశ్‌కుమార్ టార్గెట్‌గా బిజెపి విమర్శలు గుప్పించింది. మంత్రి చంద్రశేఖర్ వరుసగా రామచరితమానస్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. నితీశ్‌కుమార్‌కు ఇవి వినపడట్లేదా? నితీశ్ నిరంతంగా సనాతన ధర్మాన్ని అవమానిస్తున్నారు.

# కిమ్, పుతిన్ మధ్య ఏ ఒప్పందమూ జరగలేదు!

## స్పష్టం చేసిన క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్



**మాస్కో, సెప్టెంబరు 15:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ రష్యా పర్యటన సందర్భంగా ఎలాంటి ఒప్పందాలు జరగలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎలాంటి అధికారిక ఒప్పందాలపై సంతకాలు చేసే ఆలోచనే ఇరు దేశాలకు లేదని ఆయన పేర్కొన్నారు. దాంతో కేవలం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, కిమ్ మధ్య పరస్పర చర్చలు మాత్రమే జరిగినట్లు తెలుస్తోంది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ గత కొన్నేళ్లుగా ఎవరినీ ఖాతరు చేయడకుండా స్వదేశంలో అణు పరీక్షలు చేయిస్తున్నారు. రకరకాల క్షిపణులను అభివృద్ధి చేసి వాటిని పరీక్షిస్తున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర చేస్తున్న సమయంలోనే కిమ్ రష్యాలో పర్యటించడం, అమెరికా సహా దాని మిత్ర దేశాలను ఆందోలనకు గురి చేసింది. ప్యాంగ్యాంగ్‌లో తయారైన క్షిపణులను మాస్కో సేకరిస్తుందేమోనని అవి అనుమానం వ్యక్తం చేశాయి. ప్రస్తుతం రష్యాలోనే ఉన్న కిమ్ సుఖోయ్ 35 యుద్ధ విమానాలను తయారు చేసే ఫ్యాక్టరీని సందర్శించారు. కొమ్సొమోల్స్క్ ఆన్ అముర్ నగరంలోని విమాన తయారీ ప్లాంట్ రష్యాలోకెల్లా అతిపెద్దది. ఇక్కడ సుఖోయ్ 35తో పాటు పలు రకాల యుద్ధ విమానాలను తయారు చేస్తారని రష్యా న్యూస్ ఏజెన్సీ టాస్ పేర్కొంది. వ

ఎరోవైపు ఉత్తర కొరియాలో పర్యటించాలన్న ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించారు. అంతేకాదు ఉత్తరకొరియా ఉపగ్రహ, అంతరిక్ష కార్యక్రమాలను అభివృద్ధి చేసేందుకు రష్యా తరఫున సాయం చేయడానికి పుతిన్ సానుకూలత వ్యక్తం చేశారు. అక్టోబర్‌లో రష్యా రక్షణ మంత్రి సెర్గీ లవ్రోవ్ కూడా ప్యాంగ్యాంగ్‌ను సందర్శించనున్నారు.

# మెక్సికో పార్లమెంటులో వింత ఆకారాలు.. స్పందించిన నాసా



**వాషింగ్టన్, సెప్టెంబరు 15:** గ్రహాంతరవాసుల భౌతికకాయాలుగా భావిస్తున్న రెండు వింత ఆకారాలను కొందరు పరిశోధకులు మెక్సికో పార్లమెంటుకు తీసుకొచ్చారు. దీనిపై అమెరికా అంతరిక్ష సంస్థ నాసా తన అభిప్రాయం వ్యక్తంచేసింది. వాస్తవంగా అవి ఏంటో స్పష్టత లేదని, అయితే ఈ విషయంలో పారదర్శకత ముఖ్యమని పేర్కొంది. మెక్సికో పార్లమెంట్‌లో వింత ఆకారాల ప్రదర్శన గురించి మాట్లాడుతూ, 'సామాజిక మాధ్యమాల్లోనే నేను వీటిని చూశాను. ఏవైనా అసాధారణ విషయాలు మీ దృష్టికి వచ్చినప్పుడు వాటికి సంబంధించిన సమాచారం తెలియాలనుకుంటారు. అయితే ఆ ఆకారాలు దేనికి సంబంధించినవో స్పష్టత లేదు. ఏదైనా వింతగా అనిపించినప్పుడు, వాటిని శాస్త్రీయ నిపుణుల ముందుకు తీసుకెళ్లాలి' అని మెక్సికో ప్రభుత్వాన్ని ఉద్దేశించి నాసా ప్రతినిధి సూచన చేశారు. పెరూలోని నజ్కా ఎడారిలో జరిపిన తవ్వకాల్లో 2017లో రెండు విచిత్ర ఆకారాలు బయటపడ్డాయి. అవి గ్రహాంతరవాసులవేనని అప్పటి నుంచి పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు బయటపడ్డ వాస్తవాలను మెక్సికో కాంగ్రెస్ సభ్యులకు తెలియచేసేందుకు, ఆ రెండు ఆకారాలను పరిశోధకులు పార్లమెంటుకు తీసుకొచ్చారు. ఆ వింత ఆకారాలు గ్రహాంతరవాసులవేనని పక్కాగా ఇప్పుడే తాము చెప్పడం లేదన్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో..ఉగ్రవాదులకు చైనా ఆయుధాలు

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 15:** భారత్‌లో విధ్వంసన సృష్టించాలని చూస్తున్న దాయాది పాక్ కుతంత్రాలు మరోసారి బయటపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని శిబిరాల్లో ఉన్న ఉగ్రవాదులకు పాక్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ అధునాతన చైనా ఆయుధాలను అందిస్తోందని భారత నిఘా వర్గాలు హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పిస్తోళ్లు, గ్రనేడ్లు, నైట్ విజన్ పరికరాలు తదితర ఆయుధాలను ఉగ్రవాదులకు అందచేస్తున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. వీటిని చైనీస్ డ్రోన్ల సాయంతో పిఒకేలోకి తరలిస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా భారత భూభాగంలోకి చొరబడేందుకు ఉగ్రవాదులకు డిజిటల్ మ్యాప్ షీట్లు, నేవిగేషన్ సిస్టమ్స్‌ను కూడా అందిస్తున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందినట్లు తెలిసింది. ఇక పిఒకేలో ఉన్న ఉగ్రవాదుల రహస్య సంభాషణలు భారత నిఘా ఏజెన్సీలకు చిక్కకుండా అత్యాధునిక ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ పరికరాలను కూడా ముష్కరులకు అందచేసినట్లు తెలిసింది. ఈ సమాచారంపై నిఘా వర్గాలు దర్యాప్తు సంస్థలను హెచ్చరించినట్లు తెలుస్తోంది.



భారత్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించేందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో దాయాది ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తోందని గతంలోనూ నిఘా వర్గాలు హెచ్చరించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే అప్రమత్తమైన భద్రతా బలగాలు, నియంత్రణ రేఖను దాటుకుని దేశంలోకి ప్రవేశించేందుకు ముష్కరులు చేసే యత్నాలను ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఇటీవల పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఓ లష్కరే తోయిబా ఉగ్రవాది గుర్తుతెలియని దుండగుల కాల్పుల్లో హతమయ్యాడు. అయితే ఈ ఘటనకు ప్రతీకారంగా, లష్కరే అనుబంధ సంస్థ ఉగ్రవాదులు అనంత్‌నాగ్‌లో రెచ్చిపోయారు. ముష్కరులు జరిపిన దాడిలో ఇద్దరు సైనికాధికారులు, ఓ డిఎస్పీ అమరులైన విషయం విదితమే.

# ఉదయనిధి వ్యాఖ్యలకు నిర్మలమ్మ కౌంటర్

## హిందువులపై ఇండియా కూటమి దాడి అంటూ విమర్శ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** సనాతన ధర్మం మలేరియా లాంటిదని, దాన్ని వ్యతిరేకించడం కాదు నిర్మూలించాలంటూ తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యల దుమారం ఇంకా ఆగడం లేదు. ఉదయనిధి వ్యాఖ్యల్ని వాడుకుంటూ ఎన్నికల వేళ హిందూ సెంటిమెంట్‌ను రగిల్చేందుకు బిజెపి సిద్ధమైంది. ఇందులో భాగంగా కేంద్రమంత్రులు, బిజెపి సీనియర్ల వరుసగా ఇది హిందుత్వంపై దాడి అంటూ విమర్శలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పందించారు. డిఎంకెతో పాటు విపక్ష ఇండియా కూటమి సనాతన ధర్మానికి వ్యతిరేకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు విభజనను ప్రోత్సహిస్తున్నట్లు ఉన్నాయని నిర్మల విమర్శించారు. ప్రజల మధ్య వివక్షను రూపుమాపాలని ఆమె సూచించారు. భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే గ్రూపులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తోందన్నారు. ఇది సనాతన ధర్మానికి వ్యతిరేకంగా కాదు, సనాతన ధర్మాన్ని నిర్మూలించేందుకే ఈ నిరసన అంటూ ఉదయనిధి చేసిన వ్యాఖ్యల్ని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, సనాతన వ్యతిరేకత డిఎంకె యొక్క ఉచ్చారణ విధానంగా ఆరోపించారు. దానిని తాను స్వయంగా చూశానన్నారు. తమిళనాడులో ప్రజలు కష్టాలు పడ్డారని, భాషా సమస్య వల్ల దేశం మొత్తం అర్థం కాలేదన్నారు. ఎప్పటి నుంచో అది అలాగే ఉందన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా వల్ల మంత్రి అంటే ఏమిటో తెలుసుకోవడానికి అనువాదకుడి అవసరం లేదని నిర్మలమ్మ అన్నారు. 70యేళ్లుగా డిఎంకె ఇలాగా చేస్తోందన్నారు. ఇది కపటత్వం అన్నారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అని పేర్కొన్న నిర్మల, ఆయన ప్రభుత్వ పదవిలో చేసిన ప్రమానాన్ని ఉల్లంఘిస్తాడని తెలిసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.

# కర్ణాటక విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠిక చదవడం తప్పనిసరి!

**బెంగళూరు, సెప్టెంబరు 15:** పాఠశాలలు, కళాశాలల్లో ఉదయం ప్రార్థనా సమయంలో తప్పనిసరిగా రాజ్యాంగ పీఠికను చదవాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు ఈ నియమాన్ని తప్పనిసరిగా పాటించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం అసెంబ్లీ సమీపంలో రాజ్యాంగ పీఠికను చదివారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎం సహా డిప్యూటీ సిఎం డికె శివకుమార్, మంత్రులు జి.పరమేశ్వర, రామలింగారెడ్డి, ఈశ్వర్ ఖండ్రే, కెజె జార్జ్, ఎమ్మెల్యే రిజ్వాన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హెచ్‌సి మహదేవప్ప మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పౌరులందరికీ ఇచ్చిన బహుమతి భారత రాజ్యాంగం అని చెప్పారు. అది న్యాయం, సమానత్వం గురించి నొక్కి చెప్పే పవిత్ర శాసనగ్రంథమని పేర్కొన్నారు. పీఠిక చదవడం వెనుక ఓ ముఖ్యమైన ప్రయోజనం ఉందన్న ఆయన ఏ పునాదులపై మనదేశం నిర్మితమైందో విద్యార్థులంతా తెలుసుకునే వీలుందన్నారు. మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులను పౌరులు నిర్వర్తించాలి. అందుకే పాఠశాలలు, కళాశాలల్లో రాజ్యాంగ ప్రవేశికను చదవడం తప్పనిసరి చేశాం. దాంతో పిల్లలకు రాజ్యాంగ విధుల గురించి తెలుస్తుంది. ఏ ఆదర్శాలు, సూత్రాల ఆధారంగా రాజ్యాంగం రూపొందించారో అవగాహన వస్తుందని చెప్పారు.



# నిఫా వైరస్ నియంత్రణకు రూ.100కోట్లు: కేంద్రం


**తిరువనంతపురం, సెప్టెంబరు 15:** కేరళలో కలకలం సృష్టిస్తున్న నిఫా వైరస్‌పై కేంద్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వైరస్ నియంత్రణకు రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. కేరళలోని వివిధ జిల్లాల్లో ఉన్న లేబరేటరీలను ఈ నిధులు విడుదల చేస్తూ వైరస్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. వైరస్ నిర్ధారణ పరీక్షలతో పాటు బాధితులకు అవసరమైన చికిత్స అందించడం, వైరస్ నియంత్రణ చర్యలకు ఈ నిధులు ఉపయోగించాలని అధికారులకు మంత్రి సూచించారు. కరోనా మహమ్మారి వ్యాప్తితో కేంద్ర ఆరోగ్య శాఖ చాలా పటిష్టంగా తయారైందని, దేశంలోని ఏ మారుమూల పల్లెలో అయినా ఎలాంటి వైరస్ బయటపడినా వెంటనే తెలుసుకునేలా ఏర్పాట్లు చేశామని మంత్రి చెప్పారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ కమాండ్‌సిస్టం ద్వారా వైరస్ ఉనికిని వెంటనే తెలుసుకోగలుగుతున్నట్లు వివరించారు. కేరళలో నిఫా వైరస్ నియంత్రణకు జిల్లా స్థాయిలో ఇప్పటికే ఉన్న ల్యాబ్‌లకు అదనంగా మరిన్ని కొత్త ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేరళలో తాజాగా మరొకరికి నిఫా వైరస్ సోకినట్లు గుర్తించామని మంత్రి మాండవీయ తెలిపారు. దీంతో కేరళలో నిఫా బాధితుల సంఖ్య ఆరుకు చేరిందన్నారు. వైరస్ బారినపడి ఇప్పటికే ఇద్దరు చనిపోయారని వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిఫా వైరస్ నియంత్రణకు మెరుగైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైరస్ కేసులు బయటపడ్డ గ్రామాలతో పాటు చుట్టుపక్కల తొమ్మిది గ్రామాల్లో కంటైన్‌మెంట్ ప్రకటించామని మంత్రి చెప్పారు. వైరస్ వ్యాప్తి విషయంలో ప్రభుత్వాలు అలర్ట్‌గా ఉన్నాయని, ప్రజలు భయాందోళనలకు లోనవ్వాల్సిన అవసరం లేదన్నారు.

# జగతిని ప్రగతిపథాన నడిపే రథసారధులు ఇంజినీర్లే

## ఎన్.ఐ.టి రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్‌రెడ్డి

**గండేపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** జగతిని ప్రగతి పంథాను నడిపే రథసారథులు ఇంజనీర్లేనని ఎన్.ఐ.టి రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్‌రెడ్డి అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం (ఇంజనీర్స్‌డే)ను పురస్కరించుకుని ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలు సంయుక్తంగా (15,16 తేదీలలో) నిర్వహిస్తున్న వేద 2కె23కు ఉత్సాహంగా ప్రారంభమైంది. ఇంజనీర్స్‌డే సందర్భంగా నిర్వహించిన సదస్సుకు క్యాంపస్ డైరెక్టర్ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా గౌరవ అతిథులుగా ఎన్.ఐ.టి డీన్ డా.వి.సందీప్ పాల్గొనగా ముఖ్య అతిథిగా ఎన్.ఐ.టి రిజిస్ట్రార్ డా.పి.దినేష్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత ప్రార్థనా గీతంతో ప్రారంభమైన సదస్సులో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులకు, భావి ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి ఈ విజ్ఞాన ప్రపంచంలో ఇంజనీర్లు లేని ప్రపంచాన్ని ఊహించడం అసాధ్యం అని అన్నారు. మనం అనుభవిస్తున్న సర్వ సుఖాలు సృజనాత్మక ఆవిష్కరణ, పరికరాలు ఫలితం అని భావి ఇంజనీర్లుగా యావత్ ప్రపంచ భవిష్యత్తు అంతా మీ భుజస్కందాలపై ఉంది అని ఇంజనీరింగ్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. జగతిని ప్రగతి పథాన నడిపే రథసారథులు ఇంజనీర్లే అని అన్నారు. ఆదిత్య యాజమాన్యం తరుపున ముఖ్య అతిథులను జ్ఞాపిక, దుశ్శాలువా ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు అతిథులు పరిశీలించారు. వేద 2కె23 జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ వేద విజ్ఞాన కాంతులు వెదజల్లుతూ విద్యార్థులచే రూపొందించబడిన ప్రాజెక్ట్‌లు ఎంతో ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ప్రిన్సిపాల్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ దోలా సంజయ్, వేద ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.వంశీకృష్ణ, డీన్ డాక్టర్ ఎ.రామకృష్ణ, వివిధ విభాగాల డీన్స్, వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రంథాలయాధికారి కె.అశోక్‌కుమార్, విద్యార్థి కోఆర్డినేటర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


# గాట్విక్ ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసుల రద్దు - సేవలకు అంతరాయం



**లండన్, సెప్టెంబరు 15:** ఇంగ్లాండ్‌లోని లండన్ మహానగరంలో గాట్విక్ అంతర్జాతీయ విమానాశ్రయ సేవల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో భారీగా విమానాలు నిలిచిపోయాయి. ఇప్పటికే 22 విమానాలను రద్దుచేసినట్లు షార్ట్ నోటీస్ వెలువరించింది. దీంతోపాటు ఈ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన వందలాది విమానాల్లో తీవ్ర జాప్యం నెలకొంటోందని ఫ్లైట్ రాడార్ 24 పేర్కొంది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ కొరత కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. దీంతో నాట్స్ (నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్) ప్రయాణికులకు క్షమాపణలు తెలిపింది. శుక్రవారం ఉదయం నాటికి పరిస్థితి సాధారణ స్థితికి చేరుతుందని తాము ఆశిస్తున్నట్లు గాట్విక్ విమానాశ్రయం ఓ ప్రకటనలో పేర్కొంది. 'నాట్స్ ఎయిర్ ట్రాఫిక్ సేవలు అందించడంలో ప్రపంచ స్థాయిలో పేరున్న సంస్థ. లండన్‌లోని గాట్విక్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ శ్రమను సీనియర్ మేనేజ్‌మెంట్ గుర్తించింది. వేగంగా పునరుద్ధరించడానికి వీలైన ఎయిర్‌పోర్ట్ కంట్రోల్ టవర్ నిర్మించడానికి నాట్స్‌తో కలిసి పనిచేస్తున్నాం. సమస్యలను వీలైనంత తగ్గించడమే లక్ష్యం' అని విమానాశ్రయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆగస్టు చివరి వారంలో యూకేలోని నాట్స్ తొలుత ఆటోమేటెడ్ ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్‌లో సమస్యను గుర్తించి కొన్ని గంటల్లోనే దీనిని సరిచేశారు. దీంతో విమానాల షెడ్యూల్ ఆటోమెటిక్ వ్యవస్థలో సమస్యలు తలెత్తాయి. ఈ కారణంగా సిబ్బంది మాన్యువల్‌గా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో కొన్ని రోజుల పాటు ఇబ్బందులు నెలకొన్నాయి. ఈ ఘటన జరిగి రెండు వారాలైంది. ఈ నేపథ్యంలో మరోసారి గాట్విక్‌లో ఇబ్బంది మొదలు కావడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎఎన్‌యు విసి రాజశేఖర్‌కు బెస్ట్ విసిగా అవార్డు

## విద్యా, ఉపాధి రంగాల్లో కృషికి ముంబాయ్ సంస్థ ప్రదానం



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు15, ప్రభాతవార్త:** ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్‌కు వైస్ ఛాన్సలర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ముంబాయిలోని టీమ్‌లీజ్ ఎడ్యుటెక్ సంస్థ ఇండియా ఎడ్యుకేషన్ ఫోరం, ఇండియా ఎంప్లాయర్ ఫోరంలు సంయుక్తంగా మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్-2023కు వీసి రాజశేఖర్‌ను ఎంపికచేసింది. ఈనెల 8వ జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాజశేఖర్‌ను అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు శుక్రవారం వర్సిటీకి వచ్చి వీసి రాజశేఖర్‌కు అవార్డును అందజేశారు. అవార్డు ఎంపికకు పరిశ్రమ నిపుణలతో కూడిన స్వతంత్ర సంస్థ జ్యూరీ ప్యానెల్, విద్యా, ఉపాధి ప్రయత్నాల పట్ల నిరంతర నిబద్దత, విద్యార్థుల జీవితాలపై ప్రభావం చూపినందుకు అవార్డును అందజేశారు. అవార్డును వ్యక్తిగత శ్రేష్టత, ఆవిష్కరణలు, విద్యా, ఉపాధి నైపుణ్యం రంగాలలో ఆదిపత్యం కనబరిచిన వారికి అవార్డును అందిస్తారు. ఈసందర్భంగా టీమ్‌లీజ్ ఎడ్యుటెక్ వ్యవస్థాపకుడు, సిఇఓ శాంతను రూజ్ మాట్లాడుతూ విద్యా ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించడంలో వ్యక్తులు, సంస్థలు చేసిన ప్రయత్నాలను గుర్తించి వారిని సన్మానించడం జరుగుతుందన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ ఉండటం గమనార్హం. అవార్డు 200 కార్పోరేట్లు, 250 యూనివర్సిటీలె ప్రతినిధుల నుంచి నామినేషన్లు రాగా బెస్ట్ వీసిగా రాజశేఖర్‌ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. భారతదేశం అభివృద్ధి దిశగా సాగిస్తున్న ప్రయాణంలో గణణీయమైన కృషిచేస్తున్న వ్యక్తులనుఅవార్డులలో భాగస్వామ్యం చేయడం గమనార్హం.

# 20న రైల్వే పెన్షన్ అదాలత్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఉద్యోగ విరమణ గావించిన పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించే నిమిత్తం ఈ నెల 20న ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రైల్వే బోర్డు 20న, దేశ వ్యాప్తంగా నేపథ్య పెన్షన్ అదాలత్‌ను నిర్వహించాలని, రైల్వేజోన్లకు ఆదేశించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన లింకును త్వరలో తెలియజేస్తామని తెలిపారు.జూన్ 30లోగా ఉద్యోగ విరమణ గావించిన వారికి పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లను అలాగే మార్చి 31 నాటికి స్వచ్ఛంద పదవీ విరమణ సంబంధించిన పేమెంట్ ఆర్డర్‌లను జారీ కాని వారికి, 31 నాటికి సర్వీసులో మృతి చెందిన కుటుంబాలకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లు ముఖ్యమైన అంశాలను పరిష్కరించేందుకు ఈ 20న పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నారు.

# సుఖోయ్-35 ప్లాంట్‌కు కిమ్

**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 15:** రష్యా పర్యటనలో భాగంగా సుఖోయ్-35 యుద్ధ విమానాలను తయారు చేసే ఫ్యాక్టరీని ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్న సందర్శించారు. కొమ్సొమోల్స్క్ అనే అముర్ నగరంలోని విమాన తయారీ ప్లాంట్ రష్యాలోకెల్లా అతిపెద్దది. ఇక్కడ సుఖోయ్-35తో పాటు పలు రకాల యుద్ధ విమానాలను తయారు చేస్తారని రష్యా పేర్కొంది. ఇరు దేశాలు సైనిక సహకారంపై ఒప్పందం చేసుకునేందుకు ఈ పర్యటన జరుగుతోంది. కిమ్ తన పర్యటనలో భాగంగా రష్యా తూర్పు నగరమైన వ్లాదివాస్తోక్‌ను కూడా సందర్శించనున్నారు. అక్కడ రష్యా పసిఫిక్ దళం శక్తి సామర్థ్యాలను స్వయంగా పరిశీలించనున్నారు. మరోవైపు ఉత్తర కొరియాలో పర్యటించాలన్న ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అక్టోబర్‌లో రష్యా రక్షణ మంత్రి సెర్గీ లవ్రోవ్ కూడా ప్యాంగ్యాంగ్‌ను సందర్శించనున్నారు. అంతేకాకుండా ఉత్తర కొరియా ఉపగ్రహ, అంతరిక్ష కార్యక్రమాలను అభివృద్ధి చేసేందుకు రష్యా తరపున సాయం చేయడానికి పుతిన్ సానుకూలత వ్యక్తం చేశారు.



మట్టి సేకరించి పంపుతున్న బిజెపి కన్వీనర్ గన్నామదన్ మోహన్ తదితరులు

## స్మృతివనానికి నియోజకవర్గం నుంచి పవిత్రమట్టి

**పుంగనూరు,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** మంచివారికి మారుపేరైన పుంగనూరు నియోజకవర్గం నలుమూలల నుంచి సేకరించిన పవిత్రమైన మట్టిని ఢిల్లీలో అమర వీరుల స్మృతివనం కోసం పంపే కార్యక్రమం పూర్తి చేస్తున్నట్లు బిజెపి కన్వీనర్ గన్నామదన్‌మోహన్ తెలిపారు. శుక్రవారం ఆయన అధ్వర్యంలో పుంగనూరు, చౌడేపల్లి,సోమల,సదుం,పులిచర్ల,రొంపిచర్లప్రాంతాలనుంచి సేకరించిన పవిత్రమైన మట్టిని సేకరించి ఢిల్లీ పంపేందుకు కార్యక్రమాలను పూర్తిచేశారు. మదన్‌మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయితీ కూడా తమ గ్రామానికి చెందిన మట్టి ఢిల్లీలోని అమరవీరుల,స్వాతంత్య్రవీరుల స్మారకంలో ఉపయోగ పడిందన్న భావనతో ఉప్పొంగిపోవాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరయోధులకు కృతజ్ఞతాంజలిగా ఈదేశం అందించే ఒక నివాళి,ఈమట్టి సమర్పణ అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారని,అందరి సహకారంతోనే ఈ మహత్తర కార్యాన్ని పూర్తిచేసి ఢిల్లీ పంపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు విశ్వనాధంనాయుడు,వెంకటరమణ,సుధాకర్, మల్లిక,కార్యదర్శి నాన బాలకుమార్, కిసాన్‌మోర్చా మనోహర్,సోషియల్ మీడియా నవీన్‌కుమార్, చౌడేపల్లినుంచి గణేష్,సోమల నుంచి రామమూర్తి,తదితరులతో ప్రతి ప్రాంతంలోని మాజీ సైనికులను,స్వాతంత్య్ర సమరయోధులను సత్కరించారు.

## పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షుడుగా గంగారపు జయరాం



**పుంగనూరు,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** వైకాపా పట్టణాధ్యక్షుడుగా గంగారపు జయరాం నియామితులయ్యారు. ఈమేరకు ఆయనకు పార్టీ రాష్ట్రశాఖ నుంచి నియామక సమాచారం అందింది. మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిల అనుచరుడుగా,వైకాపాలో ప్రధాన సేవలందిస్తున్న జయరాం వ్యాపార వేత్తగా రాణిస్తున్నారు. ఈక్రమంలో ఆయన పట్టణంలో ప్రతి వార్డులోనూ మిత్రులను,సహచరులను,కార్యకర్తలకు అందుబాటులో ఉంటుండడంతో ఆయన సేవలు పార్టీకు అవసరంగా భావించినట్లు పార్టీ ప్రకటించింది. జయరాం నియామకం పట్ల పార్టీ నాయకులు కొండవీటి, వెంకటరెడ్డియాదవ్, ఛైర్మన్ అలీంబాషా, నాయకులు, కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.



మద్యం నేరస్తులను చూపుతున్న సిఐ సీతారామిరెడ్డి

## అక్రమ మద్యం స్వాధీనం : మహిళ అరెస్టు

**పుంగనూరు,సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం, నాటుసారా విక్రయదారులపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ సీతారామిరెడ్డి అధ్వర్యంలో తనిఖీలు,దాడులు ముమ్మరం చేశారు. కర్ణాటక మద్యాన్ని విక్రయించే దుకాణాదారులను అదుపులోనికి తీసుకుంటున్నారు. ఈక్రమంలో సోమల మండలంలో నిర్వహించిన దాడులలో వడ్డిపల్లికు చెందిన రెడ్డెప్ప భార్యను అదుపులోనికి తీసుకుని ఆమె ఇంట్లో దాచిపెట్టిన రూ. 25వేలు విలువచేసే 768 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకుని ఆమెను అదుపులోనికి తీసుకున్నారు. ఈదాడులలో ఎస్ఐ అశోక్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆందోళన యోచన.. కాలేజీలు మూసిన యాజమాన్యాలు



విజయవాడలో ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బందోబస్తులో పోలీసులు

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఆందోళనకు ఉపక్రమించేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా విజయవాడలోని రెండు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన కొందరు విద్యార్థులు సామాజిక మాధ్యమాలు పంపుకున్నారు.బాబు అరెస్ట్‌ను ఖండిస్తూ ఐటి ఉద్యోగుల తరహాలో ఈ ఆందోళన చెద్దాము రండంటూ కొందరు విద్యార్థులు మేసేజ్‌లు పెట్టుకున్నారు.ఇవే కళాశాలలకు చెందిన మరికొంత మంది విద్యార్థులు ఈ సమాచారాన్ని పోలీసులకు అందించారు.దాంతో పోలీసులు రంగంలోకి దిగి,సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారంతో విద్యార్థులు ఇచ్చిన ఉద్యమం పిలుపు ద్వారా సున్నిత పరిస్థితులు ఏర్పడతాయంటూ ఆయాకళాశాల యాజమాన్యాల చేత రెండు రోజులు విద్యాసంస్థలకు శెలవులు ప్రకటించాలని కోరారు.పోలీసులసూచన మేరకు యాజమాన్యాలు ఆ దిశలో స్పందించాయి.అయితే ఆందోళనకు పిలుపునిచ్చిన విద్యార్థులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.తాము ఎవ్వరినిబలవంతంగా ఆందోళనకు రమ్మని పిలుపు నివ్వలేదని, ఆందోళనకు మద్దతుప్రకటించే వారితోనే తాము శాంతియుతంగా ,రాజ్యాంగ బద్ధంగా తమ నిరసన తెలుపుతామన్నారు.ఈ విషయంలో తమతో కలిసిన విద్యార్థులతో తమకు ఎటువంటి ఇబ్బందులేవన్నారు.అయితే విద్యార్థుల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.కళాశాలలకు శెలవులు ఇచ్చినప్పటికిచంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన తెలియ జేస్తామని వారు ప్రకటించారు.ఈ పరిణామాల నడుమ రెండు ఇంజినీరింగ్ కళాశాలలు, మరో విద్యాలయం వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేసారు.



## భక్తుల అత్యవసర సేవకు అంబులెన్స్‌లు
### రూ.93లక్షలు విలువైన వాహనాలు ఎస్‌బిఐ విరాళం

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద..గోవింద అంటూ తిరుమలకు వస్తున్న భక్తులకు అత్యవసర సమయంలో వైద్యసేవలందించేందుకు అవసరమైన అంబులెన్స్‌లను భారతీయ స్టేట్ బ్యాంకు విరాళంగా అందించింది. అత్యాధునిక వైద్యసదుపాయాలతో ఉన్న మూడు అంబులెన్స్‌లను 93లక్షలు రూపాయలు విలువైనవి శుక్రవారం తిరుమలకు తీసుకువచ్చారు. ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈ అంబులెన్స్‌ల వాహనాల తాళాలను ఎస్‌బిఐ అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్‌చంద్ర,ఎస్‌బిఐ డిజిఎం వరదరాజులు, ఆర్ఎం సత్యనారాయణ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఈ అంబులెన్స్‌లు భక్తుల సేవకు మరింతగా ఉపయోగపడనున్నాయి.

# బ్రహ్మోత్సవాలకు కొండ సిద్ధం

### రేపు అంకురార్పణ, ఎల్లుండి ధ్వజారోహణం
### తొలిరోజే సిఎం జగన్ పట్టువస్త్రాలు సమర్పణ

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వెంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏడుకొండలు ముస్తాబయ్యాయి.ప్రతిరోజూ స్వామివారికి సుప్రభాత సేవ మొదలు ఏకాంత సేవ వరకు 'నిత్యోత్సవాలు'తో పాటు వసంతోత్సవం, పద్మావతి పరిణయోత్సవం, జ్యేష్టాభిషేకం, తెప్పోత్సవం, పుష్పయాగం, పవిత్రోత్సవాలు సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిది రోజులపాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగవైభవంగా జరిగే 'బ్రహ్మోత్సవాలు' ప్రధానం. సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవ వాహనసేవలను వీక్షించి వెనుదిరిగే భక్తుల మళ్లీ బ్రహ్మోత్సవం ఎప్పుడువస్తుందా అని ఆసక్తితో భక్తుల మనస్సు ఉవ్విళ్ళూరుతుంటుంది.ఈ ఏడాది జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో తొలుత సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు 17వతేది ఆదివారం సాయంత్రం ఆగమోక్తంగా అంకురార్పణ చేపడతారు. 18న సాయంత్రం సోమవారం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజు ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరిపిస్తారు. తొలివాహనసేవగా 18వతేది సోమవారం రాత్రి పెద్దశేషవాహనసేవ మొదలవుతుంది. ఆ రోజు రాత్రికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకువచ్చి సమర్పిస్తారు. 2024 నూతన సంవత్సరం టిటిడి క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. -స్వామి వాహనసేవలు: **అన్ని సేవలు రద్దు:** బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు ఆలయంలో శ్రీవారికి జరిగే అన్ని రకాల సేవలు ,ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దుచేశారు. వేకువజామున సుప్రభాతం మినహా మిగిలిన తోమాల,అర్చన,కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దుచేశారు. ప్రత్యేక దర్శనాలు పూర్తిగా రద్దయ్యాయి. ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తే పరిమితంగా బ్రేక్ దర్శనం కల్పిస్తారు. పూర్తిగా సర్వదర్శనం భక్తులకే ప్రాధాన్యత ఉంటుంది. కాగా సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏడుకొండలు పూర్తిగా ముస్తాబయ్యాయి. మాఢవీధుల్లో గ్యాలరీలు, రంగుల రంగవల్లులు, విద్యుద్దీపాలంకరణలు, తోరణాలు, పుష్పాలంకరణలు పూర్తిగా సిద్ధం చేశారు. దేవతామూర్తుల ప్రతిమలతో నిజంగానే కలియుగవైకుంఠంగా దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 18 సోమవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 19 మంగళవారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 20 బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 21గురువారం | కల్పవృక్షవాహనం | సర్వభూ పాలవాహనం |
| 22 శుక్రవారం | మోహినీఅవతారం | గరుడవాహనం |
| 23శనివారం | హనుమంతవాహనం, స్వర్ణరథం (సాయంత్రం) | గజవాహనం |
| 24 ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 25 సోమవారం | రథోత్సవం | అశ్వ వాహనం |
| 26మంగళవారం | పల్లకీఉత్సవం,చక్రస్నానం | ధ్వజావరోహణం |



## టిటిడిలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు ఇంటి స్థలాలు

### పాదిరేడు వద్ద మరో 200 ఎకరాలు కేటాయింపునకు
### సిఎం అంగీకారం: టిటిడి ఛైర్మన్ భూమన



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవాభావంతో విధులు నిర్వహించే ఉద్యోగులకేగాక ఇప్పటికే ఇంటిస్థలాల కోసం పేర్లు నమోదు చేసుకుని తమవంతుగా నగదు చెల్లించిన సీనియర్లయిన విశ్రాంత ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంగీకరించారని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఎన్నోఏళ్ళుగా టిటిడి ఉద్యోగులు ఇంటిస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, ఈ కల రేపు నెరవేరనుందన్నారు. టిటిడిలో సుమారు 7వేలమంది వరకు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరితోబాటు గత రెండు దశాబ్ధాల క్రిందట టిటిడి ఉద్యోగులుగా ఉంటూ సేవలందించి,నేడు రిటైర్డ్అయిన వాళ్ళు అప్పట్లో ఇంటిస్థలాలకు దరఖాస్తుచేసుకున్నారు. వీరికి ప్రస్తుతం పాదిరేడుఅ అరణ్యంకండ్రిగ వద్ద ఇంటిస్థలాలు ఇవ్వడంలో కొన్ని ఇబ్బందులు ఎదురవడంతో ఉద్యోగులు టిటిడి ఛైర్మన్‌ను కలసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక నిజాయితీ, అంకితభావంతో సేవలందించిన ఉద్యోగులకు ఎక్కడా నష్టం కలిగించబోమని వెల్లడించారు. ఈ నేపథ్యంలో జూనియర్ ఉద్యోగులతో బాటు సీనియర్లకు రిటైర్డ్ అయిన వారికి ఇంటిస్థలాలు మంజూరుకు అదనంగా మరో 200 ఎకరాలు కేటాయింపుకు సిఎం అనుమతించారని తెలిపారు. తిరుపతి జిల్లాలోని పాదిరేడు అరణ్యంకండ్రిగ వద్ద ఇప్పటికే 300 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం అందుకు తగ్గట్లు అక్కడ పట్టాలు జారీకి సిద్ధమైంది. ఇదే సమయంలో సీనియర్లకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం కావడంతో స్వయంగా ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి కలగజేసుకుని ఉద్యోగులందరికీ న్యాయం చేసేలా చొరవ చూపారు. మరో 200 ఎకరాలు స్థలం అక్కడే కొనుగోలు చేసి కేటాయించేందుకు సిద్ధమైనట్లు భూమన స్పష్టం చేశారు. దీంతో నెలకొన్న అపోహాలు తొలగిపోయాయి.

## దక్షిణ భారతదేశంలోనే వైభవ్ జ్యుయెలర్స్ ప్రముఖ ఆభరణాల బ్రాండ్




**విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వైభవ్ జ్యువెలర్స్ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ ప్రాంతీయ అభరణాల బ్రాండ్. ఇదీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మైక్రో మార్కెట్‌ల లో ఉంది. వైభవ్ జ్యువెలర్స్ ఎనిమిది పట్టణాలు, రెండు నగరాల్లో 13 షోరూమ్‌లలో కలిగిఉంది. ఎఫ్‌వై 2023లో ఈ రెండు రాష్ట్రాల్లో వ్యవస్థీకృత మార్కెట్‌లో పది శాతం కలిగి ఉంది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం ప్రైస్ బ్రాండ్ ఈక్విటీ షేరుకు 204 నుంచి 215 వరకు నిర్ణయించారు. కంపెనీ ప్రారంభ పబ్లిక్ కోసం ప్రైస్ బ్యాండ్ ఈక్విటీ షేరుకు 204 సబ్‌స్క్రిప్షన్ కోసం సెప్టెంబర్ 22, శుక్రవారం నుంచి తెరబడుతుంది. సెప్టెంబర్ 26,2023 మంగళవారం ముగుస్తుంది. పెట్టుబడిదారులు కనీసం 69ఈ క్విటీ షేర్లు, ఆ తర్వాత 69 ఈక్విటీ షేర్ల గుణిజాలలో వేలం వేయవచ్చు. ఫ్లోర్ ధర ఈక్విటీ షేర్ ముఖ విలువ కంటే 204 రెట్లు, క్యాప్ ధర ఈక్విటీ షేర్ ముఖవిలువ కంటే 21.5 రెట్లు. ఈక్విటీ షేర్‌కు పది రూపాయలు ముఖ విలువ కలిగిన పబ్లిక్‌లో 210 కోట్ల వరకు విలువైన ఈ క్విటీ షేర్‌లను తాజాగా జారీ చేయడం, 2.8 మిలియన్ల ఈ క్విటీ షేర్‌ల ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. 2007లో విశాఖలో తమ ఫ్లాగ్‌షిప్ షోరూమ్‌ను 29,946 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రారంభించింది. వీరి రిటైల్ షోరూమ్‌లలో 77శాతంటైర్ 2 టైర్ 3 నగరాల్లో ఉన్నాయి. ప్రతీ షోరూమ్‌లలో విభిన్నమైన డిజైన్‌లలో బంగారు అభరణాలు, వజ్రాభరణాల, రత్నాలు, ప్లాటినం అండ్ వెండి అభరణాలు, వస్తువులు విస్తృత శ్రేణిలో కలిగి ఉంది. విరి సబ్ బ్రాండ్ విశేష బంగారం, వజ్రాభ రణాల ప్రీమియం సెగ్మెంట్‌కు సేవలు అందిస్తోంది. జూన్ 30, 2023 తో ముగిసిన మూడు నెలలు కాలానికి, కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 508.90 కోట్లు నికర లాభం 19.24కోట్లు, ఎఫ్‌వై 2023 లో కార్యకలాపాల ద్వారా దాని ఆదాయం 2027.34 కోట్లు, ప్రధానంగా బంగారు అభరణాల విక్రయం ద్వారా 2023 ఆర్థిక సంవత్సరానికి సంస్థ ప్రతి రిటైల్ షోరూమ్ ఆదాయం 150-160 కోట్లు, ప్రతి రిటైల్ షోరూమ్ ఈబిఐటిడిఎ 11.3 కోట్లు ఉన్నాయి. ఎఫ్‌వై 21-23 మధ్య ఆదాయం పిఎటి 18.92 శాతం, 85.81 శాతం సిఎజిఆర్‌కు పెరిగింది. ఈ కామర్స్ అమ్మకాలు ఎఫ్‌వై 2019లో 4.16 కోట్ల నుంచి ఎఫ్‌వై 2023 36.40 కోట్లకు పెరిగాయి. బజాజ్ క్యాపిటల్ లిమిటెడ్, ఎలారా క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్‌లో లీడ్ మేనేజర్‌లుగా, రిజిస్ట్రార్ బిగ్ షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీషేర్లను బిఎస్ఇ ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయాలని ప్రతిపాదించారు.

## బాలకార్మికులు లేకుండా చూస్తాం
### రాష్ట్రబాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ అప్పారావు

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** బడి ఈడు పిల్లలు చదువుకునేలా చూస్తామని, ముఖ్యంగా పుణ్యక్షేత్రం తిరుమలకొండపై బాలకార్మికులు లేకుండా చూస్తామని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. అక్కడక్కడా బాలకార్మికులు చిన్నచిన్న వస్తువులు, ఆటబొమ్మలు విక్రయించుకుంటూ ఉండటం గమనించామని, వీరందరినీ వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపేలా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. అలిపిరి కాలినడక మార్గాన్ని తనిఖీ చేసిన ఈ కమిటీ శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకుని ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో కుటుంబసభ్యులతో కలసి అప్పారావు ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు దర్శనం చేయించి స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.



## జనాదరణ ఓర్వలేక తప్పుడు కేసులు
### వైఎస్సార్సీకి ప్రజలు చరమగీతం
### టిడిపి,సిపిఐ నేతల రిలే నిరాహారదీక్షలు

**తిరుపతి,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలను మోసం చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి భయపెడుతున్నారని టిడిపి, సిపిఐ నేతలు అన్నారు. వైసిపి ప్రభుత్వంపై విసిగిపోయిన ప్రజలు ప్రత్యామ్నాయం టిడిపి కోసం వేచిచూస్తున్నారని, ఇటీవల ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు టిడిపి అధినేత చంద్రబాబు,ఆయన కుమారుడు నారా లోకేశ్ చేపట్టిన యాత్రలకు జనాదరణ రావడంతో వైసిపిలో వణుకుపుట్టిందన్నారు. ప్రజలకు అందించనున్న సంక్షేమ పథకాల మేనిఫెస్టోను చూసి వైపిసి నేతలు, సిఎం జగన్ కక్షతో కుట్రపూరిత చర్యలు తీసుకుంటున్నారని టిడిపి,సిపిఐ నేతలు మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్రప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని టిడిపి నేతలు సుగుణమ్మ, పుష్పావతియాదవ్, బ్యాంకు శాంతమ్మ, విజయలక్ష్మి, సింధుజ, వసంతమ్మ, మంజుల, కుమారి, దంపూరి రాజ్యలక్ష్మి తదితరులు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మకు పొంగళ్ళు పెట్టి వేయికళ్ళదుత్తలు నెత్తిన పెట్టుకుని మొక్కారు.



## శ్రీకాళహస్తిలో ప్రత్యేక ఆకర్షణగా 'మేషరాశి' గణపతి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** విఘ్నాలకు అధిపతి వినాయకునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాతే ఏకార్యక్రమమైన ప్రారంభించడం మన సాంప్రదాయం. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కూడా యువకులు పోటీలు పడి వినాయచవితి ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈఏడాది శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ రూపాల్లో గణపతి కొలువు దీరనున్నాడు. పర్యావరణానికి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన బొమ్మలు వద్దు మట్టివినాయకులే ముద్దు అని యువకులు భావిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన పోలస్వామి.స్వర్ణమూర్తి రిటైర్డ్ అయిన తరువాత కూడా ధార్మిక కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం నిర్వహిస్తున్నారు. అలాగే గురువు మేషరాశిలోకి ప్రవేశించినం దువల్ల గణపతిని మేషరాశి గణపతిగా పోలసామి వీధిలో రూపొందించారు. దీన్ని ముత్యాల మ్మగుడివీధిలోని చక్రేశ్వరస్వామి దేవాలయం ఎదు రుగా వున్న పోలస్వామి లేన్‌లో ప్రతిష్టించి మూడు రోజులపాటు ఉంచి నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. గతంలో నారికేళగణపతి, ఈగ గణపతి, వృక్షగణపతి, మత్స్య గణపతి, సింహారాశిగణపతి రూపొందించి ప్రతిష్టించారు. ప్రస్తుతం 'మేషరాశి' గణపతిని రూపొందించారు. 12 రాశులకు సంబందించి 12 సంవత్సరాలుగా ప్రత్యేకతను రూపొందిస్తున్నారు.ప్రతి ఏడాది గురువు మారుతుందని ఈరాశులకు సంబందించి వివిధ రూపాలు ప్రతిష్టించనున్నట్లు చిత్రకారుడు పోలస్వామి స్వర్ణమూర్తి తెలిపారు.





చంద్రబాబు ఆరోగ్యం, విడుదల కోరుతూ గుంటూరులో 'దువా' జరిపిన ముస్లిం నేతలు

## హైదరాబాద్‌లో హజ్‌హౌస్‌ను నిర్మించిన ఘనత చంద్రబాబుదే
### బాబు అరెస్టుతో ముస్లిం తల్లులు, అక్కచెల్లెళ్ల కంటనీరు
### గుంటూరులో 'దువా'లో ముస్లిం నేతలు

**అమరావతి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన ఆరోగ్యంకోసం, విడుదల కోసం గుంటూరులో ముస్లీసోదరులు 'దువా' కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు తూర్పు నియోజవర్గంలో పార్టీ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ ముస్లీం సోదరులతో కలిసి పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు అరెస్టు విషయాన్ని టివీల ద్వారా ముస్లిం సమాజంలోని తల్లులు, అక్కచెల్లెళ్లు కంటనీరు పెడుతున్నారని అన్నారు జగన్‌కు అది శాపంగా మారబోతోందన్నారు. ఏరాష్ట్రంలో లేని విధంగా ఆడపిల్లల పెళ్ళిళ్లు భారం కాకూడదని, షాదీ ముబారక్ ద్వారా ఒక తండ్రిగా, ఆకలితో అలమటించేవారికి అన్నగా అన్న క్యాంటీన్ల ద్వారా ఆకలి తీర్చిన మహానుభావుడు చంద్రబాబు అన్నారు. ముస్లిం పవిత్ర హజ్‌యాత్ర కోసం హైదరాబాద్‌లో హజ్ హౌస్‌ను నిర్మించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ముస్లింపై దాడి జరగలేదని, జగన్ ప్రభుతం దాడులు, నిందలు, మోసం తప్ప మరొకటి అందలేదన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని, తిరిగి ముఖ్యమంత్రి కావాలని ముస్లీం సమాజం కోరుకుంటోందన్నారు. ఈ దువా కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షుడు పఠాన్‌జమీర్, ఉస్మాన్, రెహ్మాన్,ముజీబ్ బైగ్, అబ్దుల్ గఫూర్, సైద్ అన్వార్, షేక్ కరిముల్లా, మొహమ్మద్ రఫీ, జాద,బాజీ మాస్టార్, మొహమ్మద్ హాఫీజ్, షేక్ అబ్జాల్, ఖుద్దూస్, నాయబ్ రసూల్, ఆదిల్ , ఇర్ఫాన్, సలీం, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిబిఐ, ఇడి విచారణకు సిద్ధపడాలి: మంత్రి రోజా



**విజయవాడ, సెప్టెంబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు నాయుడు అవినీతి,అక్రమాలకు పాల్పడక పోతే నిజాయితీగా సీబీఐ.ఈడీ విచారణకు సిద్ధపడాలని ఏపీ పర్యాటకశాఖమంత్రి ఆర్కే రోజా సెల్వమణి సవాల్ చేసారు.మచిలీపట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్యకళాశాలలను సీఎం జగన్ విజయనగరం నుంచి వర్చువల్‌గా ప్రారంబించారు.ఈ సందర్భంగా మచిలీపట్టణం వెళ్తూ విజయవాడలో రోజా మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రిరోజా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తన స్వార్థం, స్వలాభం కోసం పవన్ జనసేన కార్యకర్తలను పవన్ చంద్రబాబుకు పవన్ తాకట్టు పెట్టారని విమర్శించారు.వార్డు మెంబర్‌గా కుడా గెలవని పవన్ ముఖ్యమంత్రి జగన్ ఏమీ చేయలేరని స్పష్టం చేసారు.స్కిల్ కుంభ కోణంలో పవన్ ప్యాకేజీ తీసుకున్నాడు.చంద్రబాబుది అక్రమ కేసు కాదన్నారు.అడ్డంగా దొరికిపోయిన కేసు అన్నారు.చంద్రబాబు సీట్లో బాలకృష్ణ కూర్చున 48 గంటల్లోనే పవన్ కల్యాణ్‌ను రంగంలోకి దింపాడన్నారు.చంద్రబాబు తప్పు చేయకపోతే తన ఆస్తులపై సీబీఐకి డిమాండ్ చేయాలన్నారు.పవన్‌కు కనీసజ్ఞానం కూడా లేదన్నారు.13 చోట్ల చంద్రబాబు సంతకాలు పెట్టి దొరికిపోయిన దొంగ, స్కిల్ కుంభకోణంలో ఐటీ, జీఎస్టీ, ఈడీలు విచారణలు జరిపాయన్నారు. బాలకృష్ణ తన తండ్రి మీద చెప్పులేసిన చంద్రబాబునే ఏమీ చయలేకపోయాడు.ఇంక సీఎం జగన్‌ను ఏం చేయగలడన్నారు. చంద్రబాబు నమ్మకద్రోహిని,బాలకృష్ణను టీడీపీలో ఎదగనివ్వడన్నారు. పవన్ కల్యాణ్ నోటిని అదుపులోపెట్టుకుని మాట్లాడాలన్నారు.సీఎం జగన్ ప్రతి విషయాన్ని నేరుగా పారదర్శకంగా ప్రజలతో మాట్లాడుతున్నారన్నారు.ఆయన ప్రతి నిత్యం ప్రజాసంక్షేమ కార్యక్రమాల విషయంలో మీడియాలోనే వివరాలు వెల్లడిస్తున్నారన్నారు.

## రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తోడేళ్ల ముఠాతో సింహాం తలపడుతుంది: ఎంపీ విజయసాయిరెడ్డి



**విజయవాడ, సెప్టెంబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ నిజాయితీతో, నిబద్దతతో ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలను జగన్ నమ్ముకున్నారు.వాళ్ళు సీఎంను విశ్వసిస్తున్నారు.ఆయననే మళ్ళీ,మళ్ళీ ముఖ్యమంత్రిగా చూడలనకుంటున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని పొత్తులు కూడినా జగన్ విజయాన్ని కుట్ర శక్తులు అడ్డుకోలేరన్నారు. ఎక్స్ వేదిక విజయసాయి రెడ్డి జనసేన,టీడీపీ పొత్తుపై తీవ్రంగా స్పందించారు. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబుపై అభియోగాలను సమగ్రంగా పరిశీలించిన తరువాతనే సీఐడీ సాక్ష్యాధారాలతో కేసు నమోదు చేసిందన్నారు. ఒక నిందితుడిని అరెస్ట్ చేయడంలో తప్పుందా? అని ప్రశ్నించారు.ఆయన ప్రమేయాన్ని కోర్టు గుర్తించిన తరువాతనే ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిందన్నారు. అంత బహిరంగంగా ఆయన నేరాలు వెలుగులోకి వస్తే పవన్ కల్యాణ్ ఆయన వెంటనే తాను ఉంటానని తెగేసి చెప్పాడన్నారు. జగన్ ఓడించాలంటే ఒంటరిగా ఉండే తమ బలంచాలదని పవన్ అన్నారన్నారు. ఒంటరిగానే కాదు,అన్ని కుట్ర శక్తులు మూకుమ్మడిగా దండుగా వచ్చిన సీఎం జగన్‌ను ఓడించలేరన్నారు. వచ్చే ఎన్నికలు దురాశ, ప్రజా సంక్షేమం మధ్య ఉండబోతున్నాయన్నారు అవకాశవాదం,నిజాయితీ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. రాజమండ్రి జైలు పవన్ చంద్రబాబును పరామర్శించే వంకతో పొత్తు రాజకీయం చేసాడన్నారు.ఆయన నోటి వెంట నిజాయితీని వర్ణించే.చంద్రబాబును నీతిమంతుడుగా పేర్కొనే మాటలువింటుంటూ హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబుపై కేసులు ఆయన అక్రమమని భావిస్తే న్యాయపరమైన పోరాటం చేయాలన్నారు.

## అవినీతి రహితంగా పని చేయండి: డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి అవినీతి రహితంగా, బాధ్యతతో పని చేస్తూ తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలవాలని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ కోరారు. స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో శుక్రవారం విజిలెన్స్ అవగాహన సదస్సు జరిగింది. ఈశాన్య రైల్వే జోన్‌లో, రైల్వేకు అవసరమైన ఉత్పత్తులు, వస్తు సామాగ్రిని రవాణా చేసేందుకు సదరు రైల్వే జోన్ ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్ కెసి జోషి, ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఓ గుత్తేదారు నుంచి మూడు లక్షల రూపాయల లంచం తీసుకుంటుండగా సిబిఐ అవినీతి నిరోధక శాఖ అధికారులు కెసిజోషిని వలపన్ని పట్టుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో రైల్వే సిబ్బంది, అవినీతి రహితంగా పనిచేసే విషయమై ఆయన ప్రత్యేకంగా నిర్వహించిన సెమినార్‌లో సూచించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రయోజనాల వెల్లడి, ఇన్‌ఫార్మర్ల రక్షణా తీర్మానం-2004 (పిడ్పి) పోస్టర్లను డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అదనపు డిఆర్ఎంలు కె.సూర్యనారాయణ, సుధాకర్, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, గతి శక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్ రహీమాన్‌లు ఆవిష్కరించారు. సమావేశంలో ఆయా విభాగాల సంబంధిత ఉన్నతా ధికారులు సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి, గజలక్ష్మి, కుందా ప్రదీప్‌బాబు, అక్కిరెడ్డి, మనోజ్, డాక్టర్ శ్రావణ్ కుమార్, తేజ్‌దీప్, మంగాచార్యులు, శీతల్ బన్సల్, సుద ర్శన్ రెడ్డి, వీరయ్య, సూర్యనారాయణ, పలువురు అధికారులు సీనియర్ సబార్డినేట్లు అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విజిలెన్స్ అవగాహనపై జరిగిన సెమినార్‌లో పిడ్పిపోస్టర్లను విడుదల చేస్తున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్

# పోస్ట్ కార్డు ఉద్యమం చేపడతాం

## చంద్రబాబుకు బెయిల్ వచ్చే వరకు రిలే దీక్షలు,పూజలు,ప్రార్థనలు

**పి.గన్నవరం (అంబాజీపేట),సెప్టెంబరు 15, ప్రభాతవార్త** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షులు,ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని పార్టీశ్రేణులు స్వయంగా కలుసుకునే అవకాశం లేకపోవడంతో మీవెంట మేమున్నామని చంద్రబాబుకు బరోసా కల్పిస్తూ"పోస్ట్‌కార్డు' ద్వారా తెలియజేస్తేందుకు సమాయత్తం అవుతున్నామని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీడీపీ జోన్-2 కో-ఆర్డినేటర్ మండలపు రవికుమార్ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు,రిమాండ్‌కు నిరసనగా పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ శ్రేణులు



### జోన్-2 కో-ఆర్డినేటర్ రవికుమార్

గత నాలుగురోజులుగా పి.గన్నవరంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా అయినవిల్లి మండల టీడీపీ శ్రేణులు శుక్రవారం దీక్షను చేపట్టారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలోని 5 పార్లమెంట్,36 అసెంబ్లీ స్థానాలకు కో-ఆర్డినేటర్‌గా పని చేస్తున్న రవికుమార్ దీక్షా శిబిరాలను సందర్శిస్తూ పి.గన్నవరంలో దీక్షా శిబిరానికి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా జైల్లో రిమాండ్‌లో ఉన్న చంద్రబాబుకు పార్టీ కేడర్ అండగా నిలవాలని,పోస్ట్‌కార్డుపై చంద్రబాబును ఉద్దేసిస్తూ మీకు అండగా మేమున్నాం..అని ప్రాసి,పేరు,సెల్ నెంబరు,నియోజకవర్గ పేరును ప్రాసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోస్ట్ చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుండి సుమారు 2 లక్షల,రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల పోస్ట్ కార్డులు రాజమండ్రి సెంట్రల్ జైలికి పంపేలా సమాయత్తమవుతున్నామని రవికుమార్ తెలిపారు.స్కిల్ డవలప్‌మెంట్ కేసులో పి.వి.రమేష్ సీఐడీకి వాగ్మూలం ఇవ్వలేదని తెలిపారని,సిమెన్‌టెక్ యజమాని వికాశ్‌కన్,శరత్ ఆడిట్ కంపెనీలు స్కిల్ డవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఏవిధమైన అవకతవకలు జరగలేదని చెప్పారన్నారు. హైదరాబాద్ సృష్టికర్త చంద్రబాబు కృషితో వేలాది మంది ఉద్యోగావకాశాలు పొందారని,ఉమ్మడి,విభజిత ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా అభివృద్ధి చేసిన చంద్రబాబును కక్షపూరితంగా వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో ఇరికించిందన్నారు.చంద్రబాబు బెయిల్ వచ్చేవరకు రిలే దీక్షలు,జైల్‌భరో,పూజలు, ప్రార్థనలు చేపడతామని,ఆయనపై జరిగిన కుట్రను పాంప్లెట్స్ ద్వారా రాష్ట్ర ప్రజలకు వివరిస్తామన్నారు.స్కిల్ డవలప్‌మెంట్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చిన అప్పటి అధికారులను ప్రశ్నించకపోవడం దారుణమని రవికుమార్ అన్నారు.అంతకుముందు అంబాజీపేట,మామిడికుదురు మండలాల టీడీపీ శ్రేణులు చంద్రబాబు సెంట్రల్ జైల్ నుంచి రావాలంటూ ఆయా మసీదులలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్,పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు,అయినవిల్లి మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు చిట్టూరి శ్రీనివాస్,కుడుపూడి దుర్గారావు,సయ్యపురాజు సత్యనారాయణరాజు,బొప్పా ప్రభాత్‌కుమార్,సలాది పుల్లయ్యనాయుడు,మట్టపర్తి రాజేశ్వరరావు,కళ్ళేపల్లి వెంకట సుబ్బారావు,వస్సా శ్యామసుందర్,గెల్లి అశోక్, మద్దుల రాజా,బండి లక్ష్మణాయి,చిత్తపు రమణమూల,అంబాజీపేట,పి.గన్నవరం,మామిడికుదురు మండలాల టీడీపీ శ్రేణులు,తెలుగు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్సిపల్ కాంప్లెక్సును సేకరిద్దాం

## సిబ్బందికి ఇంటి స్థలాలు

## ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం నెపాళ్ళ మండపం పక్కన ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుకు నష్టపరిహారం చెల్లించి సేకరిద్దామని,అలాగే టిటిడిలా దేవస్థానం సిబ్బందికి ఇళ్ల స్థలాలు ఇప్పిద్దామని శుక్రవారం జరిగిన ధర్మకర్తల మండలి సర్వసభ్యసమావేశంలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతిపాదించారు.సమావేశం పరిపాలనా భవనంలో సుమారు మూడు గంటల పాటు జరిగి వివిధ అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించారు. శాసనసభ్యుడు బియ్యపుమధుసూదనరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించారు.పలు అభివృద్ధికి సంబంధించిన అంశాల ఫైళ్లను దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయానికి పంపగా అనుమతి లభించటం లేదని సమావేశంలో చర్చించారు.దానికి స్పందించిన శాసనసభ్యుడు ఎఇఒ ధనపాలకు బాధ్యతలు తీసుకోమంటూ సూచించారు. అయితే తన ఒక్కడి వల్ల జరగదని ఇఒ లేదా చైర్మెన్ వస్తే తప్ప సాధ్యం కాదని బదులిచ్చారు.దాంతో పెండింగ్ ప్రతిపాదనలతో వెళ్ళాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో అభివృద్ధియే లక్ష్యంగా పరిపాలన సాగుతుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత నియమించిన పాలకమండలి ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. రాబోవు రోజుల్లో కూడా పారదర్శకతతో పరిపాలన సాగిస్తూ రాబోవు 50సంవత్సరాల వచ్చే భక్తులను పరిగణలోకి తీసుకొని అభివృద్ధి చేపడుతున్నామని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సమావేశంలో 15 అంశాలను పొందుపరచారు. వీటితో పాటు ఇతర అంశాలను టేబుల్ అజెండాగా పొందుపరచి చర్చించారు.అన్ని అంశాలు ఇంజనీరింగ్ విభాగానికి చెందినవే.ముఖ్యంగా ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద ఖాళీ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని అక్కడ కళ్యాణమండపం నిర్మించాలని ప్రతిపాదించారు. బంగారమ్మ ఆలయం వద్ద ఫ్యాబ్రిక్ సిస్టంతో కళ్యాణ మండపం నిర్మాణాన్ని చేపట్టాలని, వేయి లింగాల కోన వద్ద పున: నిర్మాణానికి సంబంధించి శుక బ్రహ్మాశ్రమం వద్ద కోనేరును నిర్మించాలని,జ్ఞాన ప్రసూనాంబ సదన్ నుంచి భరద్వాజసదన్ వరకురోడ్డు నిర్మాణానికి గాను భూసేకరణ గావించాలని రామసేతు వంతెన నుంచి కొత్త వంతెన వరకు ఉన్న ఖాళీ స్థలంలో సూర్యభగవానుని విగ్రహం ఏర్పాటు గురించి ప్రతిపాదించారు. జలవినాయక ఆలయం దక్షిణ భాగంలో దక్షిణామూర్తి విగ్రహం ఏర్పాటు చేయుట,సన్నిధివీధిలో కర్మక్రియల మండపం ఆధునీకరణ,భక్తకన్నప్ప కొండపై కోట్లతో నిర్మించిన శివపార్వతుల విగ్రహాల చుట్టూ అందమైన పార్కును అభివృద్ధి చేయుట తేరువీధిలోని నెపాళ్ళ మండపం పక్కన ఉన్న మున్సిపల్ కాంప్లెక్సును స్వాధీనం చేసుకొనుట, వరదరాజస్వామి ఆలయంలోని నైరుతి విభాగంలో సీతా రాముల వారి కళ్యాణమండపాన్ని నిర్మించుటకు ప్రతిపాదించారు.అన్ని అంశాలను ఏక గ్రీవంగా తీర్మానించారు.

**సిబ్బందికి ఇళ్ళ స్థలాలు:**

ధర్మకర్తల మండలి సమావేశంలో ఆలయ సిబ్బందికి ఇళ్ళ స్థలాలను రామచంద్రాపురం వద్ద కోమటి వాని గుంట వద్ద ఇవ్వటానికి ప్రతిపాదించారు.అయితే దీనిపై చర్చ జరిగిన తరువాత అక్కడ సిబ్బందికి ఇళ్ళ స్థలాలతో పాటు నిరుపేదల కోసం కళ్యాణ మండపం నిర్మించాలని సమావేశం తీర్మానించారు.ఇక శక్తి ఆలయాల వద్ద బ్రాహ్మణులను నియమించటం పై పట్టణంలో చోటుచేసుకున్న విమర్శలను సమావేశంలో చర్చించారు. అక్కడ జంతు బలులు, పొంగళ్ళు పెట్టుకుంటుంటారని కాబట్టి అక్కడ నియమించటం తగదని సమావేశంలో చర్చజరగగా కొందరు సిబ్బంది మీడియాకు దేవస్థానంపై వ్యతిరేక సమాచారం అందిస్తున్నారని ఇఒ శాసనసభ్యునికి వివరించారు సమావేశంలో అజెండాను శ్రీహరి చదవగా ఇఒ కె.వి సాగర్‌బాబు, ఎఇఒలు ధనపాల్, సతీష్‌మాలిక్, ఎసి మల్లికార్జున ప్రసాద్ డెప్యూటి ఇఒ వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, లోకేష్‌రెడ్డి, ప్రసాద్, అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్స్ పాల్గొన్నారు.

# ఏలూరులో సాకారమైన ప్రభుత్వ వైద్య కళాశాల

## వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

**ప్రభాతవార్త-ఏలూరు** ఎట్టకేలకు గత ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణం కల వైకాపా హయాంలో సాకారం అయ్యింది. ఈ నెల 1వ తేదీ నుండి ఏలూరులో గల మెడికల్ కళాశాలలో మొదటి ఏడాది వైద్య విద్యా తరగతులను ప్రారంభించగా శుక్రవారం రాష్ట్ర



ఏలూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలను సిఎం జగన్ ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ళనాని, ఎంపి కోటగిరి శ్రీధర్, కలెక్టర్ వెంకటేష్, జడ్పీచైర్మన్ పద్మశ్రీ, మేయర్ నూర్జహాన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ఈ వైద్య కళాశాలను విజయనగరం నుండి లాంఛనంగా ప్రారంభించారు. 2019వ సంవత్సరంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో నిర్మితమవుతున్న ఈ మెడికల్ కళాశాలకు ప్రభుత్వం రూ.525 కోట్ల నిధులను కేటాయించగా ప్రస్తుతం తాత్కాలికంగా ఏలూరులోని డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రాంగణంలో నూతన భవనాన్ని నిర్మించి ప్రారంభించారు. మరో ఏడాదిలోపు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో నిర్మాణంలో వున్న శాశ్వత భవన సముదాయాలు పూర్తి చేసి అందులోకి ఈ వైద్య కళాశాలను మార్పు చేయనున్నారు. విజయనగరం గాజులరేగలో వైద్య కళాశాలను ప్రారంభించిన అనంతరం ఏలూరులోని వైద్య కళాశాలను కూడా సిఎం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని, ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్‌లు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ వైద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలలు మాత్రమే వున్నాయని ఈ దృష్ట్యా మరో 17 మెడికల్ కళాశాలలను వైద్య విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రస్తుతం గత నాలుగేళ్ళలో ఏర్పాటు చేస్తున్న ఈ 17 వైద్య కళాశాలల కోసం రూ.8480 కోట్లు నిధులు ఖర్చు చేస్తూ మొత్తం 2550 ఎంబిబిఎస్ సీట్లు అదనంగా అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. శుక్రవారం రాష్ట్రంలో పలు జిల్లాల్లో నిర్మితమైన 5 వైద్య కళాశాలలను ప్రారంభిస్తున్నామని, 2023-24 సంవత్సరంలో మరో 5 వైద్య కళాశాలలు ప్రారంభించడంతో పాటు 2024-25 సంవత్సరానికి మరో 7 మెడికల్ కళాశాలలు రాష్ట్రంలో ప్రారంభిస్తామన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబీకులకు వైద్య విద్య అందని ద్రాక్షలాగ మారిన నేపథ్యంలో ఈ వైద్య కళాశాలలు ప్రతిభ వున్న విద్యార్థులను మంచి ఉత్తమమైన వైద్యులుగా తీర్చిదిద్దనుందన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేసే దిశగా వైసిపి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో విద్యనభ్యసించి బయటకు వెళ్ళే వైద్య విద్యార్థులు ప్రజలకు మంచి మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# బాబు అరెస్టును ఖండించాల్సిందే!

## మణిపూర్ ఉక్కుమహిళ ఇరోమ్ చాను షర్మిల స్పందన

**అమరావతి, సెప్టెంబర్15, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టుపై దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు పెద్దఎత్తున స్పందిస్తున్న సంగతి విదితమే. తాజాగా ఈ విషయంపై మణిపూర్ ఉక్కుమహిళ ఇరోమ్ చాను షర్మిల తనదైన రీతిలో స్పందిస్తూ వీడియోను పోస్ట్ చేశారు.దేశంలో దార్శనికత కలిగిన నేతల్లో చంద్రబాబు ఒకరని, ఆయన ఎంతో పేరొందారని పేర్కొన్నారామె.. అలాంటి నాయకుడిని అక్రమంగా నిర్బంధించటాన్ని తనతోపాటు అందరూ ఖండించాల్సిందే అని వ్యాఖ్యానించారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోఅభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారన్నారు. రాజకీయ నేతల అవినీతికివ్యతిరేకంగా దర్యాప్తునాగితే..ఒక్క భాజపా నేతపై కూడీ ఈడీ ఎందుకు నేరాన్ని మోపలేదని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రత్యర్థులను నిర్వీర్యంచేసేందుకే మోదీనే చేయిస్తున్నారనేది స్పష్టమవుతోందని అన్నారు.. ప్రజానేతలను అవినీతి ముద్ర వేసి అణచివేయకూడదనిఅన్నారు. ఎంతోమంది రాజకీయ ఖైదీలుగా ఏళ్లతరబడి జైళ్లలోఉన్నారని, ప్రజాస్వామ్యం, మానవహక్కులను గౌరవించి వీరందరినీ ప్రధాని విడుదల చేయాలని కోరారు. ఈ వీడియోను తెదేపా తనఅధికారిక ట్విట్టర్‌లోషేర్ చేయగా, వైరల్‌అవుతోంది.. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తున్నారు.



# నలుగురు రౌడీ షీటర్లపై పిడి యాక్ట్!

**చిత్తూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పోలీసులు శుక్రవారం ఒక్కరోజే నలుగురు రౌడీషీటర్లపై పిడియాక్ట్ నమోదు చేశారు. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కల్గించి రౌడీషీటర్స్ తెరవబడిన కరుడుగట్టిన నలురుగు రౌడీ షీటర్లపై ఎస్పీ రిశాంత్‌రెడ్డి పిడి యాక్ట్ ప్రయోగించారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ ఉత్తర్వుల మేరకు చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు ఎంజి ఆనంద్‌బాబు(34), కె.సాయిరామ్(25), ఎం.శరవణ(38), యాదమరి పోలీస్ స్టేషన్ పరిధిలో కలికిరి సురేష్‌కుమార్(37) రౌడీషీటర్‌పై పిడి యాక్ట్ చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించడం జరిగిందని ఎస్పీ రిశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు మిట్టూరులో నివాసం వుంటున్న ఎం.జి.ఆనంద్ రామ్‌నగర్‌కాలనీ ఎఫ్ క్రాస్ వీధిలోని జోత్స్నను రెండవ పెళ్ళి చేసుకొని ఆమెను శారీరకం, మానసికంగా వేధింపులకు గురి చేసేవాడన్నారు. భార్య కాపురానికి రాలేదని ఆమె అన్న మణికంఠ ప్రతాప్, అతని షాపులో పని చేసే సిబ్బందిపై హత్యాయత్నంకు ప్రయత్నించాడని, పలుమార్లు వీధిలో నిలబడి భార్య కుటుంబసభ్యులను అసభ్యకరంగా మాట్లాడి అవమానించాడని, అలాగే భార్య కుటుంబ సభ్యులను హతమార్చడానికి ఎంజి ఆనంద్ తన స్నేహితులు సాయిరాం, రవికుమార్‌లతో కలిసి పెట్రోల్ బాంబ్‌ను ఇంట్లో పేల్చి భయభ్రాంతులకు గురి చేశాడన్నారు. ఎంజి కుమార్‌పై చిత్తూరు వన్, టు టుటౌన్ పోలీసు స్టేషన్లలో 14 కేసులు వున్నాయి. చిత్తూరు ఎంజిఆర్ వీధిలో నివాసం వుంటున్న కె.సాయిరామ్ సామాన్య ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, భౌతిక దాడులు, హింసాత్మక కార్యకలాపాల్లో పాల్గొని సంఘ విద్రోహకశక్తిగా మారి కరుడుగట్టిన నేరస్తుడు ఎంజి ఆనంద్‌బాబుతో కలిసి హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. ఇతనిపై చిత్తూరు వన్, టు టౌన్ పోలీస్ స్టేషన్లతో పాటు ఇతర పోలీసు స్టేషన్లలో 6 కేసులు నమోదు అయ్యాయి. చిత్తూరు బాలాజీనగర్ కట్టెలదొడ్డిలో నివాసం వుంటున్న ఎం.శరవణ కరుడుగట్టిన మనస్తత్వం కలిగి తన కుటుంబ సభ్యులతో కలిసి కట్టెల దొడ్డిలో నివాసం వుంటున్న గోవిందస్వామి కుటుంబసభ్యులపై పాతకక్షలతో పలుమార్లు దాడి చేసి హత్యాప్రయత్నాలు చేశాడు. 2008 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇతనిపై చిత్తూరు వన్, టు టౌన్ పోలీసు స్టేషన్లలో 12 క్రిమినల్ కేసులు వున్నాయి. యాదమరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదిరెడ్డిపల్లి గ్రామంకు చెందిన కలికిరి సురేష్‌కుమార్ కరుడుగట్టిన మనస్తత్వం కలిగి గ్రామంలో తరచు అందరితో గొడవలు చేస్తూ ఆ ప్రాంతంలో అల్లర్లకు పాల్పడేవాడు. 2020 సంవత్సరంలో గ్రామంలోని ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న సమయంలో పోలీసులు అతనిని అదుపులోకి తీసుకోవడానికి వెళ్ళిన సమయంలో పోలీసులపై దాడి చేసి గాయపరిచాడు. ఇతనిపై తిరుచానూరు, తిరిపతి జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు వున్నాయి.

# సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

## రాష్ట్ర సేవల సొమ్ము జమ చేయని డిఎలు - 5గురికి తాఖీదులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రామ సచివాలయ ఉద్యోగులపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కొరడా ఝుళిపించారు. ఏపీ సేవ పోర్టల్ సర్వీస్‌ల క్రింద వచ్చిన నగదును ప్రభుత్వానికి జమ చేయకుండా పక్కదారి పట్టి ంచిన గ్రేడ్-6 గ్రామ పంచాయతీ సెక్రటరీల (డిజిటల్ అసిస్టె ంట్ల)కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. చలానా రూపంలో ప్రభుత్వానికి సేవల నగదు జమ చేయని డీఏలపై చర్యలకు ఉపక్రమించారు. అందులో భాగంగానే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 5గురు డిజిటల్ అసిస్టె ంట్లకు తాకీదులు అందాయి. తమపై అజమాయిషీ చేసేవారు ఎవరు లేరన్నట్లుగా వ్యవహరించే సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు అందడంతో ఇప్పుడు కలవరం మొదలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చింది. అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో గ్రామస్థాయి అధికారులను కూడా నియమించింది. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు 500 పౌర సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ సేవలందించే బాధ్యతను గ్రామ సచివాలయ గ్రేడ్-6 పంచాయతీ సెక్రటరీల (డిజిటల్ అసిస్లెంట్లు)కు అప్పగించింది. సంబంధిత సేవలను ఉపయోగించుకుని ప్రజలు కట్టే సొమ్మును చలనా రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. అయితే తమను ఎవరు ఏమీ చేయలేరులే అన్నట్లుగా కొందరు డిజిటల్ అసిస్లె ంట్లు బరితెగించారు. పిల్లి పాలు తాగుతూ తనను ఎవరు చూడడం లేదులే అన్న చందాన పౌర సేవల ద్వారా వచ్చిన డబ్బును ప్రభుత్వానికి జమ చేయకుండా పక్కదారి పట్టి ంచారు. దర్జాగా వారి పనివారు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇంతలో 2023 ఆగష్టు 24వ తేదీన జీవి డబ్ల్యు వి, విఎస్‌డబ్ల్యూఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రివ్యూ మీటింగ్‌లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేసిన బాగోతం బట్టబయలైంది. దాంతో ఆయన ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ప్రజా ధనాన్ని గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ల వద్ద ఉంచుకోవడం ఏమిటంటే ఆరా తీశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి (డిజిటల్ అసిస్టెంట్) ఆర్ అనీల్‌కుమార్ ఏపి సేవ పోర్టల్ సర్వీస్‌కు సంబంధించి రూ.1,62,455 రూపాయలు ప్రభుత్వానికి జమ చేయలేనట్లుగా గుర్తించారు. అలాగే ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రూ.1,83,067,

# చంద్రబాబుకు వస్తున్న మద్దతును చూసి ఓర్వలేక వైఎస్సార్సీ తప్పుడు ప్రచారం: అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడుకు మద్దతుగా వేలాది మంది స్వచ్ఛందంగా పాల్గొంటున్ననిరసన కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైకాపా సోషల్‌మీడియా విభాగం తప్పుడు ప్రచారానికి తెరతీసిందని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటనచేశారు.. తన పేరుతో పార్టీ అనుబంధ విభాగాలను హెచ్చరిస్తూ ఒక ఫేక్‌లెటర్‌ను విడుదల చేసి ప్రజలను, పార్టీ కేడర్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు..పార్టీ అనుబంధ విభాగాలన్నీ ప్రతి జిల్లాలో క్రియాశీలకంగా తమ అధినేత చంద్రబాబుకు మద్దతుగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.. కావున దయచేసి ఎవరూ వైకాపా తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోరుతున్నానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడమే లక్ష్యం

## నిరంకుశ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైనే మాపోరాటం - అటు మోడీ, ఇటు జగన్‌ను గద్దె దింపాల్సిందే - రాష్ట్రస్థాయి ఉద్యోగ, కార్మిక, వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

**అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో** నిరంకుశ ప్రబుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు కార్మిక వర్గాన్ని చైతన్య పరచడమే లక్ష్యంగా రాష్ట్రస్థాయి ఉద్యోగ, కార్మిక, వైజ్ఞానిక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని సిపిఐ రాష్ట్ర క ఆర్యదర్శి వర్గ సభ్యుడు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ ఫంక్షన్ హాల్‌లో 3 రోజులపాటు రాష్ట్ర స్థాయి ఉద్యోగ, క ఆర్మిక, వైజ్ఞానిక శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన శిక్షణా సమ్మేళనాలను ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు ప్రారంభించారు. మొదటి రోజు ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన శిక్షణా సమ్మేళనానికి ఓబులేసుతోపాటు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావ్, కమిటీ సభ్యుడు రమణయ్య, గౌరవాధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కోశాధికారి కొండల్‌రావ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కమిటీ సభ్యుడు రమణయ్య ఎఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ.. కార్మిక వర్గంలో పనిచేసే వారికి ఎప్పటికప్పుడు ఈ దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, వాటితో కార్మిక వర్గాలకు జరుగుతున్న నష్టం, పాలక వర్గాలు అనుసరించే విధానంపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామనాను. ఇప్పటికే ఒంగోలు, విశాఖ జిల్లాల్లో యువ మహిళ, యువ కార్మిక వర్క్‌షాపులు ఆశించిన రీతిలోనే విజయవంతంగా జరిగాయన్నారు. 1880లోనే భారత కార్మిక వర్గం తమ అలుపెరగని పోరాటంతో 44 కార్మిక చట్టాలు హక్కుగా సాధించి పెట్టారని గుర్తు చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ కార్మిక వర్గాల శ్రమతో నడుస్తున్నాయని దీన్ని ప్రధాని నరేంద్రమోదీ నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను, కార్మికులను నిలువునా మోసం చేస్తోందని ఏకరువు పెట్టారు. ఉదో ్యగ, కార్మిక సంఘాల్లో ప్రభుత్వ అనుకూలతను సృష్టించుకునేందుకు వారిలో చీలికలు తెచ్చి పోరాట పటిమను నీరుగారుస్తున్నారని, పాలక ప్రభుత్వాలపై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఎపి మహిళ సమాఖ్య జిల్లాప్రధాన కార్యదర్శి పద్మావతి, అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, నాయకులు కృష్ణుడు, రాజు, శ్రీనివాసులు, బాషా, నారాయణ, అక్బర్, కృష్ణానాయక్, శివకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల కోసం కాదు, చంద్రబాబు కోసమే పవన్ జెండా: మంత్రి రోజా

**నగరి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** బాబుతో పవన్ ప్యాకేజీ మిలాఖత్ బహిర్గతమైందని మంత్రి రోజా అన్నారు. టీడీపీతో కలిసి పోటీ చేస్తామని పవన్‌కల్యాణ్ ప్రకటించడంపై ఆమె వీ ం డి ం య ం గా తో మాట్లాడుతూ జగనన్న చాలా ముందు చూపుతున్న వ్యక్తి కాబట్టే పవన్ కల్యాణ్ అనే వ్యక్తి తత్త పుత్రుడు, ప్యాకేజీ స్టార్ అని మొదటి నుంచి చెబుతున్నారన్నారు. దేశంలోనే పార్టీ పెట్టే పక్కవాడి కోసం తాను పని చేయడమే కాకుండా తన కార్యకర్తలను కూడా జెండా కూలీలుగా మార్చి ఇతర పార్టీల జెండాను మోయించే ఏకైక నాయకుడు పవన్ కల్యాణ్ అన్నారు. జైల్లో ఖైదీగా ఉన్న నాయకునితో పొత్తు పెట్టుకున్న ఏకైక పార్టీ జనసేన అన్నారు. ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని బూతులు తిట్టించి, కొట్టి హింసిస్తే, ఎందుకు ఆ నాడు ఎందుకు పోరాటం చేయలేదన్నారు. సంఘీ భావం తెలపడానికి వచ్చిన చిరంజీవిని అరెస్టు చేస్తే ఎందుకు నోరు తెరవలేదన్నారు. కాపుల మీద చంద్రబాబు అక్రమ కేసులు పెట్టి, లాఠీ చార్జ్ చేసినప్పుడు పవన్‌కల్యాణ్ ఏమయ్యారన్నారు. నేడు ప్యాకేజీ కోసం నిస్సిగ్గుగా చంద్రబాబు కోసం పని చేస్తున్నట్లు పవన్‌కల్యాణ్ ప్రకటించారన్నారు. తన ప్యాకేజీ కోసం దొంగ కోసం నమ్మిన కార్యకర్తలను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పవన్ కల్యాణ్‌ను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు ఎక్కడా సంతకాలు పెట్టలేదని చెప్పే పవన్ 13 చోట్ల చంద్రబాబు ఎక్కడెక్కడ సంతకాలు పెట్టాడో ప్రూఫ్‌లతోసహా సీఐడీ చీఫ్ క్లియర్‌గా చూపించారని చదువు రాకపోతే సీఐడీ ఆఫీసుకు వెళ్లి భూతద్దం పెట్టుకుని వెతికి చూసుకోవాలన్నారు.



# జనసేన-టిడిపి పొత్తుతో భవిష్యత్తు రాజకీయాల్లో పెను ప్రభావం

## జనసేన జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి(విద్య) సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** జనసేన-టిడిపి పొత్తు అనేది భవిష్యత్తు రాజకీయాల్లో పెను ప్రభావం చూపబోతోందని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ అభిప్రాయపడ్డారు.శుక్రవారం జనసేన పార్టీ కా ర్యా ల య ం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని , అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి తమ అధినేత పవన్‌కళ్యాణ్ పనిచేస్తున్నారని అన్నారు.ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.తమ అధినేత చెప్పినట్లు టిడిపితో పొత్తును తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా మని, ఆయన మాటే మాకందరికీ శిరోధార్యమని చెప్పారు.అలాగే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీపై యుద్ధం చేసేందుకు ఇరు పార్టీల కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఈ రాజకీయ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని,దీనిని ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరు త్యాగాలకు సిద్ధపడాలన్నారు.రెండు పార్టీలు స్నేహపూరిత వాతావరణంలో అధికార పార్టీని ఇంటికి సాగనంపాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేయాలని కోరారు.



# జగన్ పాలన విధ్వంసంతోనే మొదలైంది

## మాజీ మంత్రి పరాసు ప్రతాప్‌రెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో** జగన్ పాలన విధ్వంసంతోనే మొదలైందని అది ఇప్పుడు చంద్రబాబు అరెస్టు వరకు వెళ్లిందని ఇక ఆయన పతనాన్ని ఎవరు ఆపలేరని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టినటువంటి బాబుతోనే నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు ఇతర ముఖ్య నాయకులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే జనసేన, సిపిఐ, ఎమ్మార్పిఎస్, న్యాయవాదులు, కులసంఘాల నాయకులు ఈ నిరసనకు మద్దతు పలికారు. క్రిస్టియన్ సోదరులు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరాసు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. సిఎం జగన్ వైఖరి మొదటి నుంచి ఇలానే ఉందని 16 నెలలు జైల్లో ఉన్నారని అందుకే చంద్రబాబును కూడా జైలుకు పంపారన్నారు. జైలు నుంచి బయటకు వచ్చాక జగన్ ఏదో ఊహించుకుని అధికారంలోకి వస్తానని భ్రమలు పడ్డారని కానీ ఆ తర్వాత చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజలు తనను ఓడించారన్న కక్షతో ఇప్పుడు వారిని అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దాదాపు మూడువేల కిలోమీటర్ల పాదయాత్ర చేయించారన్న కసితో రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మార్చారన్నారు. నిద్రాహారాలు లేకుండా తిరిగానన్న ఆవేదనతో ప్రజలకు విద్యుత్ కోతలు ధరలు పెంపుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక మొదట ప్రజా వేదికను కూల్చారని కేవలం చంద్రబాబు మీద కక్షతోనే కోట్లు విలువ చేసే భవనాన్ని కూల్చిపడేశారని ప్రతాప్‌రెడ్డి మండి పడ్డారు. ఆయనకు ఒక్క సీటు కూడా వచ్చే అవకాశ: లేదని ఏరాసు ప్రతాప్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.

# ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్న ప్రభుత్వం

## చంద్రబాబు భద్రతపై డిజిపి మౌనం ఎందుకు? : వంగలపూడి అనిత

**అమరావతి, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** లక్షలాదియువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిప్పించి, వేలాది మందికి జీవనోపాధి కల్పించిన చంద్రబాబును అన్యాయంగా, దారుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నిందలేసిజైలుకు పంపిన తీరుచూశాక ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఎంత దారుణంగా చంపేస్తుందో ప్రతిఒక్కరికీ అర్థమైందని తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు..శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కేంద్రకార్యాయలంలో ఆమె మీడియాతో మాట్లాడారు.. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తేఈ ప్రభుత్వం ఎంత కర్కశంగా వ్యవహరించిందో అర్థమవుతోందని అన్నారు. చంద్రబాబుకి రాజమహేంద్రవరం జైలులోతగిన భద్రత ఉందా అనే అనుమానం కలుగుతోందని ఈ ప్రభుత్వ వైఖరి చూశాక ప్రతి ఒక్కరికీ కలుగుతోందని అన్నారు. ఇంతవరకు మాజీ సిఎం రక్షణ విషయాలపై తీసుకుంటున్న చర్యలపై డిజిపి మాట్లాడకపోవటం రాష్ట్ర ప్రజల అనుమానాల్ని మరింత బలపరుస్తోందన్నారు. చంద్రబాబు భద్రతపై మంత్రులు వ్యాఖ్యలు, డిజిపి మౌనంగా ఉండటం అనుమానం కల్గిస్తోందని అన్నారు. చంద్రబాబు ఎన్‌ఎస్‌జీ కమెండోల భద్రతలోఉన్నపుడే ఈ ప్రభుత్వం ఆయనపై దాడులుచేయించిందన్నారు. గతంలో తెదేపా అధినేత ఇంటిపై రౌడీమూకల్ని పంపించిందన్నారు. అపుడే అలా చేసిన ఈప్రభుత్వం ఇపుడు ఆయనకు జైలులో కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తోందని అనుకోవటం ముమ్మాటికీ పొరపాటే అవుతుందన్నారు.



# ఖుషి హ్యాపీనెస్ షేరింగ్

ఖుషి మూవీకి ఘన విజయాన్నిఅందించిన అభిమానులతో తన సంతోషాన్ని పంచుకున్నారు హీరోవిజయ్ దేవరకొండ.. ఈమూవీ హ్యాపీనెస్ షేర్ చేసేందుకు ఎంపిక చేసిన 100 లక్కీఫ్యామిలీస్‌కు లక్ష రూపాయాల చొప్పున చెక్కులుఅందించారు. ఈ చెక్కులు అందుకున్న ఫ్యామిలీస్ ఉద్వేగానికి లోనై విజయ్‌ను హగ్ చేసుకున్నారు. హైదరాబాద్‌లోజరిగిన కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ,మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్‌యెర్నేని.



వై.రవిశంకర్‌పాల్గొన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, అభిమానులకు ఎన్నోమంచి కార్యక్రమాలు చేయాలని ఉంటుందన్నారు. ఎందుకంటే నేను కూడ ఒకపుడు చాలా ఎవరైనా మననకుహెల్ప్ చేస్తే బాగుండును అని అనుకున్నవాడినేఅన్నారు.. చిన్నసాయం మీకు ఉపయోగ పడితే నాకు హ్యాపీ అని అన్నారు. ఏటా ఇంకొంతమందికి హెల్ప్ చేస్తానని, ఇలా నేను స్ట్రాంగ్‌గా ఉన్నంతవరకు నేను సినిమాలు చేస్తున్నంతకాలం మీకు సపోర్ట్ చేస్తూనే ఉంటానని అన్నారు.

# నలుగురు దర్శకులతో కొత్తప్రయోగం

తెల్లదనాన్ని నల్లగా మార్చే కథాంశంతో రూపొందిన కాలా వెబ్‌సిరీస్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతోంది.. ప్రముఖ నటీనటులు నటించారు. ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లో కాలాలో నివేథ పేరురాజ్, రిత్విక్ ముఖర్జీతో పాటు నలుగురు దర్శకులు కూడ నటించటం విశేషం. ఇది కొత్త ప్రక్రియ అని కొత్తకథలకు కాలా స్ఫూర్తి అని హాట్‌స్టార్ ప్రతినిధులు తెలియజేశారు.. వీరి గురించి దర్శడు బెజోయ్ నంబియార్ మాట్లాడారు.. డానిష్ అస్లాం, క్యూ అని పిలవబడే కౌషిక్ ముఖర్జీ,





వినీల్ మాథ్యూ, శివ ఆనంద్ వీరంతా దర్శకులే... ఇది కావాలని తీసుకున్న నిర్ణయం కాదని, కాస్టింగ్ చేస్తున్నపుడు నా మనసులోంచి వచ్చిన పేర్లు ఇవి అన్నారు. వీరిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకున్నారా అని హాట్‌స్టార్ బృందం అడిగింది.. వారు మాత్రమే పాత్రకు న్యాయంచేస్తారని భావించానని తెలిపారు. సిరీస్‌కు కొత్తదనం వస్తుందని ఆలోచించానని అన్నారు.

# 'కీడా కోలా' రిలీజ్ డేట్

యంగ్, టాలెంటెడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ ధాస్యం దర్శకత్వంలో వచ్చిన చిత్రాలుమంచి విజయాన్ని అందుకున్నసంగతి తెలిసిందే..ఈసారి సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ కీడా కోలా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. హీరో రానా దగ్గుబాటి ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఇప్పటికే ఫస్ట్ గ్లింప్స్, టీజర్‌తో క్యూరియాసిటీని పెంచేసింది..తాజాగా మేకర్స్ ఈసినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. నవంబర్3న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. రిలీజ్‌డేట్ పోస్టర్‌లోబ్రహ్మానందం, తరుణ్‌భాస్కర్, చైతన్యరావు ప్రధాన తారాగణం అంతా సీరియస్ లుక్స్‌లో కన్పించారు.. కీడా కోలా విజిసైన్మా మొదటి ప్రొడక్షన్ కె.వివేక్ సుధాం షు, సాయి కృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్ నండూరి, శ్రీపాద్ నందిరాజ్,. ఉపేంద్ర వర్మ నిర్మిస్తున్నారు. వివేక్ సాగర్ సంగీ తం అందిస్తున్నారు.








# ఉత్కంఠ కల్గించేలా 'సోదర సోదరీమణులారా'

9ఇఎం ఎంటర్‌టైన్‌మెంట్స్, ఐఆర్ మూవీస్ పతాకాలపై కమల్ కామరాజు, అపర్ణాదేవి నటీనటులుగా నూతన దర్శకుడు రఘుపతి రెడ్డి గుండ రచన, దర్శకత్వంలో విజయ్ కుమార్ పైండ్ల నిర్మించిన చిత్రం సోదర సోదరీమణులారా... ఈచిత్రం నుంచి విడుదలైన ట్రైలర్, టీజర్, పాటలకుమంచి స్పందన వచ్చింది. అన్ని కార్యక్రమాలుపూరినతచేసుకుని వినాయక చవితి





సందర్భంగా 500 థియేటర్లలో సెప్టెంబర్ 15న విడుదలైంది.. నటీనటులు పెర్ఫామెన్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. క్యాబ్ డ్రైవర్‌రాజు పాత్రలో కమల్‌కామరాజు అమాయకుడిగా క్యారెక్టర్‌కు తగ్గట్టు చక్కగాసూటయ్యారు.అలాగే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రాజుభార్యగా నటించిన శ్రావణి (అపర్ణాదేవి) ఇన్నోసెంట్ భార్యగా చక్కటి నటన కనబర్చింది.. తెరపై వీరిద్దరిజోడీ చాలా క్యూట్‌గా ఉంది. హోం మినిస్టర్‌గా సీనియర్ నటుడు పృథ్వీ నెగటివ్ షేడ్‌లో ఆకట్టుక న్నారు.

# రక్షిత్‌శెట్టి 'సప్త సాగరాలు దాటి'

టాలీవుడ్ అగ్రనిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియాఫ్యాక్టరీఒవైపుస్టార్ హీరోలతో సినిమాలు చేస్తూనే, మరోవైపు పలు డబ్బింగ్ సినిమాలను కూడ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది... తాజాగా కన్నడ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.. రక్షిత్ శెట్టి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం సప్తసాగరాలు దాచే ఎల్లో' కన్నడలో హిట్ అందుకుంది.. హేమంత్‌రావు దర్శకత్వంలో తెరకెక్కింది.. ఈచిత్రంలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించింది.. తాజాగా ఈచిత్రానికి సప్తసాగరాలు దాటి.. అనే టైటిల్‌ను అనౌన్స్ చేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈనెల22న మూవీని తెలుగులో రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. కన్నడలో హిట్ అయిన ఈచిత్రం తెలుగులో కూడ అలరిస్తుందని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలిపారు.




# 'మిస్టర్ ఇడియట్' ఫస్ట్‌లుక్ లాంచ్

మాస్ మహారాజ్ రవితేజ తమ్ముడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా నటిస్తున్న చిత్రం మిస్టర్ ఇడియట్.. ఈచిత్రంలోసిమ్రాన్ శర్మ హీరోయిన్‌గానటిస్తోంది.. జేజేఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జేజేఆర్ రవిచంద్, మిస్టర్ ఇడియట్ ను నిర్మిస్తున్నారు. గౌరి రోణంకి దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం హీరో



మాధవ్ పుట్టినరోజుసందర్భంగా ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. పోస్టర్‌ను రిలీజ్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. మాధవ్ ఈసినిమాతో హీరోగా స్థిరపడాలని విషెస్ చెబుతున్నానని అన్నారు. రవితేజ ఇడియట్ ఎంత పెద్దహిట్ అయినయందో ఈచిత్రం కూడ అంత కంటే పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటు న్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకురాలు గౌరీ రోణంకి, నిర్మాత జేజేఆర్ రవిచంద్ మాట్లాడుతూ, డబ్బింగ్ పనులు జరుగుతున్నాయని, నవంబర్‌లో చిత్రాన్ని థియేటర్ల లోవిడుదల చేయటానికి సన్నా హాలు



# లవ్ మౌళి మూవీ ... క్రేజీసాంగ్

యువనటుడు నవదీప్ చాలా రోజులు తర్వాత నటిస్తున్నచిత్రం లవ్ మౌళి... అవనీంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. వైరా క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రశాంత్‌రెడ్డి తాటికొండ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈసినిమా నుంచి రిలీజ్ అయిన నవదీప్ లుక్ ఆకట్టుకుంది.. తాజాగా



ఈసినిమా నుంచి థ ఏంథమ్ ఆఫ్..లవ్ మౌళి అనే సాంగ్‌ను విడుదల చేశారు. నవదీప్ చాలా కొత్తగా కన్పిస్తున్నారు.. నవదీప్ 2.0 అంటూ ఈ మూవీతోతనని తాను కొత్తగా ఆవిష్కరించుకునే ప్రయత్నంచేశారు.. గోవింద వసంత సంగీతం అందిస్తున్నారు.. మేఘాలయాలో ఈ సినిమా షూటింగ్ మొత్తం చిత్రీకరించారు. తాటికొండ ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు.

# ఆనంద్ దేవరకొండ 'గం..గం..గణేశా' టీజర్

యంగ్‌హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం గం..గం..గణేశా...ఇప్పటి దాకా తను చేయని యాక్షన్ జానర్‌లో ఆనంద్ ఈసినిమా చేస్తున్నారు.. హైలైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి , వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు.. ఉదయ్‌శెట్టి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం టీజర్‌ను



హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు.. కార్యక్రమంలో దర్శకులు శివ నిర్వాణ, అనుదీప్ కేవీ, విరపాక్ష కార్తీక్ దండు, మిడిల్‌క్లాస్ మెలొడీస్ డైరెక్టర్ వినోద్ అతిథులుగా పాల్గొన్నారు.. కార్యక్రమంలో జబర్దస్త్ ఇమ్మాన్యుయేలు, సత్యం రాజేష్,సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్, కోప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని, నిర్మాత వంశీ కారుమంచి, దర్శకుడు వినోద్, దర్శకుడు అనుదీప్ కేవీ, చిత్ర దర్శకుడు ఉదయ్‌శెట్టి, కార్తీక్ దండు, శివ నిర్వాణ, హీరో ఆనంద్ దేవరకొండ తదితరులు మాట్లాడారు.

# స్నానంలో హడావుడెందుకు?



చాలా మంది స్నానాన్ని హడావుడిగా ముగిస్తారు. కానీ అందంతో పాటు ఆరోగ్యానికీ శుభ్రంగా స్నానం చేయడం అవసరం అంటున్నారు నిపుణులు. శిరోజాల నుంచి పాదాల వరకు రోజూ శుభ్రపరచాల్సిన ప్రాంతాలున్నాయంటున్నారు. దీంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని సూచిస్తున్నారు.

**శిరోజాలు :** వారానికి మూడు సార్లైనా తలస్నానం తప్పనిసరి. లేదంటే మాడుపై మురికి చేరి శిరోజాలు రాలే సమస్య మొదలవుతుంది. అరగంట ముందు కొబ్బరి నూనెతో మర్దనా చేసి, ఆ తర్వాత చేసే తలస్నానం శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖానికి అందాన్నిచ్చే జుట్టు మరింత మృదువుగా కనిపిస్తుంది.

**బహుమూలాలు..** కాలాలతో నిమిత్తం లేకుండా చెమట సమస్య ఉంటుంది. వేసవిలో అయితే అందరికీ ఉంటుంది. బాహుమూలల్లో ఎక్కువగా చెమట పట్టి, మురికి దాంతోపాటు బ్యాక్టీరియా చేరుతుంది. ఇరుకుగా ఉండే ఆ ప్రాంతాన్ని రోజూ రెండు పూటలా శుభ్ర పరచకపోతే దురద, అలర్జీలు, చర్మసమస్యలు వస్తాయి. దుర్వాసనా మొదలవుతుంది.

**జననేంద్రియాలు..** రోజూ లోదుస్తులను మార్చడం, జననేంద్రియాల పరిశుభ్రత తప్పనిసరి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవడం ఆరోగ్యకరం. లేదంటే బ్యాక్టీరియా చేరి తీవ్రమైన అనారోగ్యాలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది.

అంతేకాదు, మెత్తని, మృదువైన కాటన్ లోదుస్తులనే వాడాలి. ఇవి సౌకర్యంగా ఉండటమే కాదు, ఆరోగ్యాన్నీ ఇస్తాయి.

**పాదాలు :** రోజంతా శరీరం బరువును మోసే పాదాలను ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం తప్పనిసరి. శరీరంలో ఇవీ ఒక భాగమే అని మరవకూడదు. రాత్రి నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటిలో ఒక నిమ్మచెక్క రసాన్ని పిండి, అందులో పాదాలను అరగంట సేపు ఉంచి ప్యూమిస్ స్టోన్‌తో శుభ్రపరచాలి. దీంతో మురికిపోయి పగుళ్ల సమస్య ఉండదు. రోజంతా నడిచిన అలసటా దూరమవుతుంది. ❑

# ఆయుర్వేద వంటలతో అంతర్జాతీయ పురస్కారం

**ఆరోగ్య సమస్య ఏదైనా ఇవి తినాలి. అవి వద్దు అంటూ ఆహారానికి సంబంధించిన సలహాలొచ్చేస్తాయి. నిజానికి ఏమిటి, ఎంత తినాలన్న దానిపై దృష్టి పెడితే చాలు. ఆరోగ్యం మన చేతుల్లోనే అంటారు గీతా రమేస్! అంతేకాదు ఈ విషయాలను జోడిస్తూ పుస్తకం రాసి.. అంతర్జాతీయ పురస్కారాన్నీ అందుకున్నారు.**

'కాస్త నూనె కాగగానే ఆవాలు చిటపటలాడిస్తాం. ఆపైన జీలకర్ర కాస్త పసుపు. ఇలా ఒక్కోటీ జోడించుకుంటూ వెళతాం. ఏ భారతీయ వంటైనా ఈ దినుసులకు తప్పక చోటుంటుంది. వంటకాలకి సువాలసనలు అద్దడమో, అందం పెంచడమో వీటి ఉద్దేశం కాదు. ప్రతిదాని వెనకా ఓ ఆరోగ్య రహస్యం ఉంటుంది. శరీరాన్ని సురక్షితంగా ఉంచే ఎన్నో గుణాలను వంటలకు జోడిస్తాయివి. రోగాలు వచ్చాక శ్రద్ధ తీసుకోవడం కాదు. రాకుండా చేస్తాయివి. అందుకే మన జీవనశైలిలో వీటికి అంత ప్రాధాన్యం' అంటారు గీత. ఈవిడది కేరళ. ఆల్టర్నేటివ్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్ అండ్ సర్జరీలో బ్యాచిలర్స్ బయోకెమిస్ట్రీలో పిజి చేశారు.



ఇంట్లో అందరూ ఆయుర్వేద వైద్యులే. దీంతో గీతకీ దీనిపై ఆసక్తి కలిగింది. ఈమెకు తగ్గట్టే భర్త కెవి రమేష్‌కీ ఆయుర్వేదంపై నమ్మకమెక్కువ. ఆయన సాయంతో 1989లో ఢిల్లీలో 'కైరలి ఆయుర్వేదిక్ సెంటర్' ప్రారంభించారు. తర్వాత కేరళలో మరో సెంటర్‌ని ప్రారంభించి 'కైరలి ఆయుర్వేదిక్ హీలింగ్ విలేజ్'గా మార్చారు. దీని శాఖలు భారత్‌లోనే కాదు పదికిపైగా దేశాల్లోనూ ఉన్నాయి. వివిధ ఆరోగ్య సమస్యలకు ఆహారం, చికిత్స, మసాజ్‌ల ద్వారా పరిష్కారం చూపుతారు. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పుస్తకాలను రచించడం మొదలు పెట్టారు.

'అయిదు వేల ఏళ్ల చరిత్ర ఆయుర్వేదానిది. దీని ప్రాముఖ్యం ప్రపంచానికి తెలియజేయ లనుకున్నా అందులో భాగంగానే 'ఆయుర్వేదిక్ హెర్బల్ మసాజ్, ఆయుర్వేదిక్ కుక్ బుక్. ద ఆయుర్వేదిక్ వెల్‌నెస్ కుక్‌బుక్ అనే మూడు పుస్తకాలు రచించా. వీటిల్లో థెరపీలు, ఫిట్‌నెస్, డీటాక్సిఫికేషన్‌కి తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన నియమాలకు సంబంధించిన విషయాలుంటాయి. ఇవి ఇంగ్లీష్, డచ్ సహా ఎన్నో భాషల్లోకి తర్జుమా ఆయ్యాయి' అనే గీత ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. తాజాగా రాసిన ద ఆయుర్వేదిక్ వెల్‌నెస్ కుక్‌బుక్ స్వీడన్‌లో దేశాల నుంచి లక్షకుపైగా పుస్తకాలు పోటీలో పాల్గొనగా గీత ఈ పురస్కారం అందుకున్నారు. ఆయుర్వేదంలో కెలోరీల లెక్క ఉండదు. పరిమాణం, తాజా ఆహారాలకే ప్రాముఖ్యం. పైగా దీన్ని సులువుగా చేసుకునేలా. అన్ని రకాల శరీర తత్వాల వారికి పనికొచ్చేలా తీసుకొచ్చా. ఆదరణను చూస్తే ఆనందమేస్తోంది. అవార్డు గెలుచుకోవడం గర్వంగా ఉంది అంటారామె. ❑



# అందమైన కంచిపట్టు చీరెలు





పండగ వేళ హరివిల్లులోని వర్ణాలని అందిపుచ్చుకుని.. అంచుల్లో అందాలని అద్దుకున్న ఈ కంచిపట్టు చీరల సోగసుల చూసేయండి మరి..





**చెలి చిట్కా**

అప్పడాలను నిల్వ ఉంచిన ఉబ్బాలో చెంచా కందిపప్పు వేస్తే మెత్తబడకుండా, విరిగిపోకుండా ఉంటాయి. ❑

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో ఆకలి



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

మనం తిన్న ఆహారం నోరు, అన్నవాహిక ద్వారా జీర్ణకోశంలోకి చేరి జీర్ణం కావడానికి 4 గంటలు, చిన్న ప్రేవుల్లో 4-5 గంటలు, పెద్ద ప్రేవుల్లో 12 గంటలుండి తర్వాత వ్యర్థ పదార్థాలుగా మల మూత్రాదుల ద్వారా విసర్జితమవుతుంది. జీర్ణమయ్యే ఆహారం ద్వారా మనకు కావలసిన పోషకాలు శరీరానికి అందడం వల్ల కావలసిన ఎదుగుదల, శక్తి మనకు అందుతుంది. ఇది ఆకలి వేయడం వల్ల మనం తీసుకునే పోషకాహారం బట్టి ఉంటుంది. పిల్లల్లో ఒకరిలో ఉన్నట్లు మరొకరిలో ఆకలి ఉండదు. పిల్లల్లో ఆకలిలో హెచ్చు తగ్గులుండానికి అనేక కారణాలున్నాయి.

**కారణాలు :** ఆసిడ్ రిఫ్లెక్స్ వల్ల, మలబద్ధకం, థైరాయిడ్ గ్రంథి లోపాలు, రక్తహీనత, గొంతునొప్పి, విరేచనాలు, తలనొప్పి, జ్వరాలు, శ్వాసకోశ, జీర్ణకోశ వ్యాధులు, స్ట్రెస్, భయాలు, ఇంట్లో గొడవలు, పిల్లలపై కేర్ లేకపోవడం, డిప్రెషన్ అనోరెక్సియా నర్వోసా, కడుపులో పురుగులుండడం, కాలేయ వ్యాధులు, దంతాలు వచ్చేటప్పుడు, ఆటిజమ్, ఎలర్జీలు, ఫుడ్ సెన్సిలిటీ ఆహారం రుచిలో కాని చూడడానికి నచ్చకపోవడం, పిల్లల్ని కొట్టినా, తిట్టినా, పనిష్‌మెంట్ ఇచ్చినా, పరిసరాలు మారినా, వాతావరణంలో మార్పులు, ఆటల్లో చదువులోపడి టివి, ఫోన్ చూస్తూ తిండి సరిగా తినరు. అలాగే ఆకలిని ప్రేరేపించే హైపోథాలమస్ గ్రంధిలో లోపాలు, జీర్ణకోశం లోని హార్మోన్స్, ఎంజైమ్స్ ఇంబాలెన్స్, లోపాల వల్ల కూడా ఆకలిలో తేడా ఉంటుంది. పిల్లల్లో 2-6 సంవత్సరాల మధ్య ఆకలి తగ్గుతుంది. జంక్ ఫుడ్, చిప్స్, మసాలాలు, స్వీట్స్, చాక్‌లెట్స్, బిస్కట్స్, ఐస్‌క్రీమ్స్, పిజ్జా, బర్గర్స్, కూల్‌డ్రింక్స్, పిల్లలకి అలవాటు చేస్తే కూడా ఆకలి తగ్గుతుంది.

**జాగ్రత్తలు :** పిల్లలకి ఆహారం కొద్ది కొద్దిగా తక్కువ మోతాదులో ఇవ్వాలి. పిల్లల కిష్టమైన విధంగా పోషకాహారాన్ని ఇవ్వాలి. టైమ్ ప్రకారం ఆహారన్ని ఇవ్వాలి. పిల్లలు తక్కువ తింటున్నా ఫిజికల్‌గా, మెంటల్‌గా ఆక్టివ్‌గా ఉంటే వర్రీ కానక్కరలేదు. పిల్లలు ఆకలి ఉన్నా ఆటపాటల్లో పడి, కుతూహలంతో పరిసరాల్ని చూడడం అన్ని క్రొత్తగా నేర్చుకోవడంతో తిండి విషయం పట్టించుకోరు. పిల్లలు వాళ్ళే అన్ని తినేలాగా ఓపికతో ట్రెనింగ్ ఇవ్వాలి. రోజూ ఒక డైట్ కాకుండా మార్చాలి. జంక్‌ఫుడ్ ఇవ్వరాదు. జ్వరాలు, ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు, మందుల వాడకం వల్ల ఆకలి తక్కువగా ఉండి మళ్ళీ రికవరీ అవుతారు. పిల్లలు నీరసంగా డల్‌గా తినకుండా 2-3 నెల లుంటే డాక్టర్ దగ్గరికి వెళ్ళి చూపించాలి. పిల్లలు జీర్ణశక్తి పెంపొందించేలా సులభంగా జీర్ణమయ్యే పోషకాహారాన్ని పండ్లు, సూప్స్, సలాడ్స్, కిచిడీ, రాగిజావ, తేనె, గ్రుడ్లు, ఉడికించిన కూరగాయలు, ఆకు కూరల్ని, నాన్‌వెజ్ ఇవ్వవచ్చు. డీ హైడ్రేషన్ లేకుండా నీళ్ళు కొద్ది కొద్దిగా త్రాగించాలి. పిల్లల కండీషన్, సీజన్స్, వయస్సును బట్టి పిల్లల ఆహార పానీయాల్ని మారుస్తుండాలి. పిల్లలు నమిలి తినేటట్లు ప్రోత్సహించాలి. వారికి బలవంతంగా నోట్లో పెట్టకూడదు. కాలి లేదని ఇష్టానుసారం మందులు వాడకూడదు. ❑




# మట్టి గణపతినే పూజిద్దాం!

**ఆధ్యాత్మికం**



ఓంకార స్వరూపమే గణతి స్వరూపం. ఓంకారానికి మరోపేరు ప్రణవనాదం. ఆ ప్రణవనాద స్వరూపుడు విఘ్నేశ్వరుడు. నిందలను తొలగించి ముక్తిని ప్రసాదించే గణనాధుడిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే ఆయన అనుగ్రహం తప్పకుండా లభిస్తుంది. విఘ్నగణాలను ఆయన తన ఆధీనంలో ఉంచుకొని భక్తుల అవిఘ్నములను తొలగించి శుభాలను ప్రసాదిస్తూ ఉంటాడు. త్రిమూర్తులు తరువాత విశేషంగా పూజలందుకునే దైవం వినాయకుడు, ఏ పూజయినా, ఏ కార్యక్రమమైనా నిర్విఘ్నంగా పూర్తి కావడానికి విఘ్నేశ్వర పూజతోనే ఆరంభమవుతుంది. ప్రతి శుభ కార్యంలోనూ తొలిసారిగా ఆరాధింపబడే దైవం వినాయకుడు. గణపతిని కొలిచేవారికి కార్యసిద్ధి అవుతుందని, గొప్పబుద్ధి కలుగుతుందని చెబుతారు. ఏ విధంగా చూసినా వినాయకుడు అందరికీ ఇష్టమైన దైవం. భాద్రపద శుక్లపక్షం చవితినాడు వినాయకుని ప్రతిమను ప్రతిష్ఠించి తొమ్మిది రోజులు భక్తిభావంతో పూజించిన తరువాత విగ్రహాలను నదులలో, చెరువులలో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. ఈ విగ్రహాలను తయారుచేయడంలో రసాయనాలతో కూడిన రంగులు వాడడం వల్ల జలాశయాలు కలుషితం అవుతున్నాయి. దాంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలి. ఇళ్లలో, కాలనీలలో ప్రతిష్టించే వినాయక విగ్రహాలను సాధ్యమైనంత వరకు చిన్నవిగా ఉండేటట్లు చూడాలి. గణేష్ విగ్రహాలు పోటీపడి భారీస్థాయిలో ప్రతిష్టించి, మైకులలో చుట్టుపక్కలవారికి ఇబ్బంది కలిగించకుండా జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. మట్టి విగ్రహాలను పసుపు, కుంకుమ, పూలతో అలంకరిస్తే అవి చూడముచ్చటగా ఉంటాయి. విగ్రహాలను నిమజ్జనం చేసినప్పుడు నీటిలో పూర్తిగా మునిగిపోవాలి. అప్పుడే నిమజ్జనకు అర్థం. పరమార్థం. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని రంగులు ఉపయోగించని విగ్రహాలను ప్రతిష్టించాలి. జలాశయాలు, నీటి వనరులు కలుషితం కాకుండా, ఆర్భాటాలకు దూరంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను సమృద్ధిగా పండుతాయని మన పురాణాలు చెబుతున్నాయి. అందుకే నీటిలో సులభంగా కరిగిపోయే మట్టి విగ్రహాలనే పూజించాలి. పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలి. పోలీసు అధికారులు సూచించిన నియమని బంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి.



- కాయల నాగేంద్ర,

# వారాంతంలో సంతోషంగా..

ఎప్పుడెప్పుడు సెలవు వస్తుందా అని చాలా మంది ఆత్రుతగా ఎదురు చేస్తారు. తీరా ఆ రోజు ఏం చేస్తుందో అర్థం కాదు. విశ్రాంతి తీసుకున్నట్టూ ఉండదు. అలాకాక సెలవు రోజుని తృప్తిగా ఎలా గడపొచ్చు. ఫలితంగా తర్వాత వారానికి తగినంత శక్తిని ఎలా పొందొచ్చు నేది నిపుణులు వివరిస్తున్నారు.

**నచ్చిన చోటు..** ఇల్లెంత ఉన్నా, మనకు నచ్చిన గది లేదా చోటు ఒకటి ఉంటుంది. టీ తాగడం, పుస్తకపఠనం, కాసేపు టివి చూసే ప్రాంతాన్ని అందంగా సర్దుకోవచ్చు. అక్కడ కూర్చున్నప్పుడల్లా ప్రశాంతంగా ఉండేలా కొన్ని ఇండోర్ మొక్కలను అందమైన జార్స్‌లో సర్ది అక్కడ ఉంచాలి. వారమంతా తీసి పడేసిన పుస్తకాలను అందంగా అమర్చుకుంటే చాలు. అది మరింత ఇష్టపడే ప్రాంతంగా మారిపోతుంది.

**స్నేహితులతో..** స్నేహితులను పలకరించాలని ఉన్నా.. వీలుదొరక్క పోవచ్చు. అటువంటి వారి జాబితా రాసుకొని అందరితోనూ కాసేపు మాట్లాడాలి. కామన్ ఫ్రెండ్స్ అయితే గ్రూప్ కాల్ చేయచ్చు. వీడియో కాల్‌తో మరింత ఉత్సాహంగా ఉంటుంది. ఇది మనసు నిండా శక్తి నింపుతుంది.



**నచ్చిన వంటకం..** ఎప్పటి నుంచో తినాలని ఉన్నా, కుదరని వంటకాన్ని ఎవరినైనా అడిగి, లేదా యూట్యూబ్‌లో చూసి చేసి వేడి వేడిగా లాగిస్తే చాలు. ఆ ఆనందమే వేరు. దూరంగా ఉన్న కుటుంబ సభ్యులతో వీడియో కాల్ మాట్లాడండి. వారంతం సంతోషంగా గడవడమే కాదు. రెట్టింపు ఉత్సాహంతో కొత్త వారాన్ని మొదలుపెడతాం. ❑

# టమాటా వెర్మిసెల్లి సూప్



**కావలసినవి**

: టమాటా ముక్కలు- ముప్పావు కప్పు, వెర్మిసెల్లి-పావుకప్పు (చిన్నముక్కలుగా చేసి), నూనె-ఒక టేబుల్‌స్పూన్, వెల్లుల్లి ముక్కలు- రెండు టీ స్పూన్లు, ఉల్లి ముక్కలు (సన్నగా తరిగినవి)- రెండు టేబుల్ స్పూన్లు, టమాటా ప్యూరీ (గుజ్జు)- ఒక టేబుల్ స్పూన్, వెజిటబుల్ స్టాక్ మూడు కప్పులు, ఉప్పు-రుచికి సరిపడా, మీగడ, ఒక టేబుల్ స్పూన్.

**తయారీ**

: వెడల్పాటి నాన్‌స్టిక్ పాన్‌లో నూనె వేడిచేయాలి. అందులో వెల్లుల్లి, ఉల్లి ముక్కలు వేసి ఓ మాదిరి మంట మీద రెండు నిమిషాలు వేగించాలి. తరువాత టమాటా ముక్కలు వేసి మరో రెండు నిమిషాలు వేగించాలి. టమాటా గుజ్జు, వెజిటబుల్ స్టాక్ వేసి మధ్యమధ్యలో గరిటెతో కలుపుతూ మరో మూడు నిమిషాలు ఉడికించాలి. పానని స్టవ్ మీద నుంచి దింపి చల్లార నివ్వాలి. బాగా చల్లారాక మిశ్రమాన్ని మిక్సీ జార్‌లో వేసి మొత్తగా బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని పానలో వేసి అందులో వెర్మిసెల్లి ఉప్పు, మిరియాలు వేసి కలపాలి. ఓ మాదిరి మంట మీద మధ్యమధ్యలో గరిటెతో కలుపుతూ ఐదు నిమిషాలు ఉడికించాలి. లేదా వెర్మిసెల్లి మెత్తబడేవరకు ఉంచాలి. తరువాత మీగడ వేసి వేడివేడిగా తాగేయాలి. ❑

# టోకు ధరల ద్రవ్యోల్బణం ప్రతికూలమే..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** టోకు ధరల ద్రవ్యోల్బణం ఆగస్టులో వరుసగా ఐదవ నెలలో 0.52శాతం వద్ద ప్రతికూల స్థాయిలోనే ఉంది. జులైలో డబ్ల్యుపిఐ ద్రవ్యోల్బణం 1.36శాతం వద్ద ఉంది. వాణిజ్యం అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం ఈ సంవత్సరం ఆగస్టులో ద్రవ్యోల్బణం ప్రతికూల రేటు మినరల్ ఆయిల్స్, బేసిక్ మెటల్స్, కెమికల్ ప్రొడక్ట్స్, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ ధరలు తగ్గుముఖం పట్టాయి. ద్రవ్యోల్బణం రేటు ఆగస్టు 2023లో 2.37శాతంగా ఉంది. ఇది జులైలో 2.51 శాతంగా ఉంది. ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 10.60శాతం వద్ద రెండంకెల స్థాయిలోనే ఉంది. కానీ ఈయేడాది జులైలో 14.25శాతం కంటే తక్కువగా ఉంది. జులై 2023తో పోలిస్తే ఆగస్టు 2023 నెలలో డబ్ల్యుపిఐ సూచికలో నెలవారీ మార్పు 0.33శాతంగా ఉంది. కేంద్రం డేటా ప్రకారం జులై 2023తోపోలిస్తే 2023 ఆగస్టులో మినరల్‌ఆయిల్స్ 4.02శాతం, విద్యుత్ 1.79 శాతం ధరలు పెరిగాయి. ఫుడ్ బాస్కెట్ ధరల పెరుగుదల ఆగస్టులో 10.6శాతంగా ఉంది. ఇది జులైతో 14.25శాతంగా ఉంది. అంటే ఫుడ్ బాస్కెట్ ధరల పెరుగుదల శాతం తగ్గుముఖం పట్టింది. అంటే ఫుడ్ బాస్కెట్ ధరల పెరుగుదల శాతం తగ్గుముఖం పట్టింది. కూరగాయలు, పప్పులు, ఉల్లి ధరలు ఇప్పటికీ అధికంగానే ఉన్నాయి. తృణధాన్యాలు 11.85శాతం, పప్పులు, ఉత్పత్తులు 13.04శాతం, సుగంధ ద్రవ్యాలు 23.19 శాతం, పాల ఉత్పత్తుల్లో 7.73 శాతం ద్రవ్యోల్బణం పెరుగుదల కొనసాగుతోంది. ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం గత నెల రోజులుగా అనేక చర్యలు చేపట్టింది. 5 మిలియన్ టన్నుల గోధుమలు, 2.5 మిలియన్ టన్నుల బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విడుదల చేయాలని నిర్ణయించింది. మినప, కంది పప్పుపై పరిమితులను విధించింది. గోధుమలు, బాస్మతీయేతర వైట్ రైస్, చక్కెరపై ఎగుమతి నిషేధం విధించింది. ఉల్లి ఎగుమతులపై 40శాతం సుంకం విధించింది.




## టైమ్ మ్యాగజైన్ జాబితాలో ఇన్ఫోసిస్

**ముంబై, సెప్టెంబరు 15:** ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ లిమిటెడ్ టైమ్ మ్యాగజైన్ ప్రపంచంలోని 100 అత్యుత్తమ కంపెనీల లిస్ట్‌లో చోటు సంపాదించుకుంది. అంతేకాకుండా ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారతీయ సంస్థ ఇన్ఫోసిస్ మాత్రమే కాకుండా విశేషం. ప్రపంచ దిగ్గజ కంపెనీలకు ధీటుగా 64వ స్థానంలో ఇన్ఫీ తన ప్రత్యేకతను చాటుకుంది. అలాగే ప్రపంచంలోని తొలి మూడు ప్రొఫెషనల్ సేవల కంపెనీలలో ఒకటిగా కూడా ఇన్ఫోసిస్ నిలిచింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్న కంపెనీల ర్యాంకింగ్ మొత్తం 750 కంపెనీలను పేర్కొన్నాయి. అయితే ఇన్ఫోసిస్‌తో పాటు, మరో ఏడు భారతీయ కంపెనీలు 750 కంపెనీలున్న టైమ్ జాబితాలో ప్లేస్ దక్కించుకున్నాయి. ఆన్‌లైన్ డేటా ప్లాట్‌ఫారమ్ స్టాటిస్టా సంకలనం చేసిన 2023 ప్రపంచ అత్యుత్తమ కంపెనీల టాప్ 100 జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఇన్ఫోసిస్. ఈ జాబితాలో మైక్రోసాఫ్ట్, ఆపిల్, ఆల్ఫాబెట్ మెటా లాంటి టెక్ కంపెనీలు టాప్‌లో ఉన్నాయి. రాబడి వృద్ధి, ఉద్యోగుల సంతృప్తి సర్వేలు, పర్యావరణ హిత విధానాలు, సామాజిక, కార్పొరేట్ గవర్నెన్స్ డేటా ఆధారంగా ఆ ర్యాంకింగ్‌లను కేటాయించారు. ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపించిన తయారీదారులు, వినియోగ వస్తువుల కంపెనీలు, ఫాస్ట్ మూవింగ్




టెక్ రాంకింగ్‌లున్నాయి. ఇక ఈ జాబితాలో విప్రో లిమిటెడ్ 174వ స్థానంలో, మహీంద్రా గ్రూప్ 210వ స్థానంలో, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 248వ స్థానంలో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్ 262వ స్థానంలో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 418వ స్థానంలో, డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ 596వ స్థానంలో, ఐటిసి లిమిటెడ్ 596వ స్థానంలో నిలిచాయి.

## రూ.90వేల కోట్ల ఆన్‌లైన్ విక్రయాలు: రెడ్‌సీర్ అంచనా!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** రాబోయే పండుగ సీజన్‌లో ఆన్‌లైన్ విక్రయాల జోరు కొనసాగనున్నట్లు మార్కెట్ రీసెర్చ్ సంస్థ 'రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్' అంచనా వేసింది. దాదాపు రూ.90వేల కోట్లు విలువ చేసే విక్రయాలు జరిగే అవకాశం ఉందని తెలిపింది. ఈ లెక్కన ఈ యేడాది 18-20శాతం వరకు వృద్ధి నమోదవుతుందని తెలిపింది. లాభాలు, వాణిజ్య ప్రకటనలు, ప్రమోషన్ ఆదా



యం పరంగా చూస్తే మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి భారీ గణాంకాలు నమోదయ్యే అవకాశం ఉందని రెడ్‌సీర్ అంచనా వేస్తోంది. కనీసం 14 కోట్ల మంది ఆన్‌లైన్ షాపింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపింది. వీరంతా పండుగ సీజన్‌లో కనీసం ఒక్కసారైనా ఆన్‌లైన్ లావాదేవీ జరుపుతారని అంచనా వేస్తోంది. కొవిడ్ నేపథ్యంలో గత మూడేళ్లుగా విక్రయాలు నెమ్మదించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ సారి షాపింగ్ సెంటిమెంట్ బలంగా ఉంటుందని తెలిపింది. పండుగ సీజన్‌లో పదేళ్లుగా ఇ-కామర్స్ సంస్థలు ప్రత్యేక విక్రయాలను నిర్వహిస్తున్నాయి. ఈ కాలంలో 'స్థూల సరుకుల విక్రయ విలువ' దాదాపు 20శాతం పెరిగింది. షాపింగ్‌లో పాల్గొనే వారి సంఖ్య కూడా 15శాతం పుంజుకుంది. 2014లో మొత్తం యేడాదిలో ఇ-కామర్స్ వేదికగా జరిగిన స్థూల సరుకుల విక్రయాల విలువ 27వేల కోట్ల రూపాయలు. 2023లో అది 5.25 లక్షల కోట్ల రూపాయలకు చేరుతుందని రెడ్‌సీర్ తాజాగా అంచనా వేసింది.

# గోధుమ ధరలు పైపైకి

## వాణిజ్యం

**ముంబై, సెప్టెంబరు 15:** దేశంలో గోధుమల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలకు ముందు గోధుమల ధరలు పెరగడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని 3వేల టన్నుల నుంచి 2వేల టన్నులకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చింది. ఇటీవలి కాలంలో గోధుమ ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని, స్టాక్ పరిమితిని సమీక్షించామని ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. సెప్టెంబరు 14, 2023 నుంచి వ్యాపారులు, టోకు వ్యాపారులు, పెద్ద చైన్ రిటైలర్లు స్టాక్ పరిమితిని తగ్గించినట్లు చెప్పారు. నిల్వ పరిమితిని 2వేల టన్నులకు తగ్గించినట్లు వివరించారు. అంతకు ముందు జూన్ 12, 2023న ప్రభుత్వం గోధుమ వ్యాపారుల కోసం మార్చి 2024 వరకు 3వేల టన్నుల గోధుమ స్టాక్ పరిమితిని విధించింది. ప్రస్తుతం దీన్ని 2వేల టన్నులకు తగ్గించింది. గత నెలలో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఎన్‌సిడిఎక్స్‌లో గోధుమ ధరలు నాలుగు శాతం పెరిగాయి. గోధుమల ధరల క్వింటాల్‌కు రూ.2,550కి పెరిగింది. దేశంలో తగినంత గోధుమ లభ్యత ఉందని, అయితే కొందరు కృత్రిమంగా గోధుమల కొరతను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోందని ఆహార కార్యదర్శి చెప్పారు. గోధుమ దిగుమతులపై పన్నును



ఎత్తివేసే యోచన ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేశారు. రష్యా నుంచి గోధుమల దిగుమతిపై ప్రభుత్వ వైఖరిని కూడా ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద అలాంటి ప్రణాళిక లేదని అన్నారు. ఆహార సరఫరా మంత్రిత్వ శాఖ తన విడుదలలో అన్ని గోధుమ నిల్వ సంస్థలు గోధుమ స్థాక్ పరిమితి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం పోర్టల్‌లో స్టాక్ సమాచారాన్ని వారికి అందించాలని పేర్కొంది. అలాచేయని వ్యాపారులపై నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త ఆర్డర్ నోటిఫికేషన్ జారీ చేసిన 30 రోజుల్లోగా నిర్దేశిత స్టాక్ పరిమితికి మంచి ఎక్కువ స్టాక్ ఉన్న వ్యాపారులు నిర్ణీత పరిమితిలోపు స్టాక్‌ను తీసుకురావాలని ప్రభుత్వం తెలిపింది. దేశంలో గోధుమలకు కృత్రిమ కొరత ఏర్పడకుండా చూసేందుకు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటాయని చెప్పింది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా నిశితంగా పరిశీలిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రిలయన్స్ రిఫైనరీ యూనిట్స్ తాత్కాలిక క్లోజ్!

**ముంబై, సెప్టెంబరు 15:** దేశంలో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనసాగుతోంది. ఈగ్రూపు కంపెనీల్లో ఆయిల్ రిఫైనరీ యూనిట్లు కూడా ఓ భాగంగా ఉన్నాయి. రష్యా చమురు వల్ల భారీగా లాభపడుతున్న ఈ విభాగాన్ని మూసివేస్తున్నట్లు వచ్చిన వార్తలు కలకలం రేపాయి. తనిఖీ, నిర్వహణ కార్యకలాపాల కోసం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్‌కు అనుగుణంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ క్లారిటీ ఇవ్వడంతో ఇన్వెస్టర్లు ఊపిరిపీల్చుకున్నారు. ఇందులో భాగంగా జామ్ నగర్ ప్లాంట్‌లోని 3 యూనిట్లను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా జామ్‌నగర్ యూనిట్ ప్రఖ్యాతిగాంచింది. దీనిలో రోజుకు 1.4మిలియన్ బ్యారెల్స్ రిఫైనింగ్ సామర్థ్యంతో కూడిన 2 యూనిట్లున్నాయి. వీటిలో క్రూడాయిల్ డిస్టిలేషన్ యూనిట్‌ను ప్రస్తుతం నిలిపివేస్తున్నట్లు ఎక్ఛేంజీలకు కంపెనీ తెలిపింది. సుమారు ఏడువారాల పాటు మెయింటెనెన్స్ పనులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. మూసివేయనున్న 3 యూనిట్లు మినహా ఇతర విభాగాలు ఎప్పటిలాగే పనిచేస్తాయని రిలయన్స్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. ఈ చర్యల వల్ల జామ్ నగర్ కాంప్లెక్స్ మొత్తం కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావం ఉండదని చెప్పింది. అయితే వీటి మూసివేత వల్ల కంపెనీ ముడి దిగుమతులు తగ్గి, గ్యాసోలిన్ మార్జిన్‌లు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## నిఫ్టీ రికార్డు క్లోజింగ్

**ముంబై, సెప్టెంబరు 15:** దలాల్ స్ట్రీట్‌లో రికార్డుల మోత మోగింది. దేశీయ సూచీలు రికార్డుస్థాయిల వద్ద ఉత్సాహంగా ముగిసాయి. ప్రధానంగా బ్యాంకు, ఐటి, ఆటో షేర్లు భారీ లాభాలను ఆర్జించాయి. గత కొన్ని సెషన్లుగా దూకుడుగా ఉన్న నిఫ్టీ శుక్రవారం 20,200 పాయింట్ల మార్కును దాటింది. చివరికి సెన్సెక్స్ 320 పాయింట్లు పెరిగి 67,838.63 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89 పాయింట్లు పెరిగి 20,192 పాయింట్ల వద్ద నిలిచింది. ఎఫ్‌ఎంసిజి, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, రియాల్టీ 0.4-1శాతం చొప్పున క్షీణించగా, ఆటో, బ్యాంకు, ఫార్మా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 0.3-1 శాతం పెరిగాయి. బజాజ్ ఆటో, గ్రాసిమ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హీరో మోటో కార్ప్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ టాప్ గెయినర్స్‌గా ఉండగా, జియో ఫైనాన్షియల్, బిపిసిఎల్, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా కన్జూమర్ వంటి షేర్లు టాప్ లూజర్స్‌గా నిలిచాయి.



## భారత్ మార్కెట్‌పై గ్లోబల్ లగ్జరీ బ్రాండ్ల ఆసక్తి!

**ముంబై, సెప్టెంబరు 15:** గ్లోబల్ లగ్జరీ బ్రాండ్లు గూచి, కార్టియర్, లూయిస్ విటన్ సహా ఇతర కంపెనీలు భారత్ మార్కెట్‌పై కన్నేశాయి. వేగవంతమైన వృద్ధిని సాధిస్తున్న భారత మార్కెట్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు లగ్జరీ బ్రాండ్లు భారత్ మార్కెట్‌కు క్యూ కడుతున్నాయి. దీనికోసం ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబానీకి చెందిన ముంబై, మాల్‌లో రిటైల్ స్థలాలను లీజుకు తీసుకోవడానికి ఒప్పందం చేసుకున్నాయి. ఆర్థిక వ్యవస్థ వృద్ధితో పాటు దేశంలో పెరుగుతున్న మిలియనీర్లను దృష్టిలో పెట్టుకుని కంపెనీలు దేశీయ మార్కెట్లో పెద్ద ఎత్తున విస్తరించాలని భావిస్తున్నాయి. ఇంకా డజనుకుపైగా లగ్జరీ వినియోగవస్తువులబ్రాండ్లు ఈయేడాది పండుగ సీజన్‌కు దేశీయమార్కెట్లో అడుగుపెట్టేందుకు సిద్ధంగాఉన్నాయి. గత కొంతకాలంగా దేశంలోని చిన్నపట్టణాల్లో కూడా ప్రీమియం కొనుగోళ్లపెరుగుతున్నాయి. అధిక ఆదాయమే దీనికి కారణం.




# సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో పోరాడి ఓడిన భారత్

## ఆరుపరుగుల తేడాతో గెలిచిన బంగ్లాదేశ్

**కొలంబో, సెప్టెంబరు 16:** ఫైనల్‌మ్యాచ్‌కు ప్రాక్టీస్‌మ్యాచ్‌గా భావించిన భారత్ శుక్రవారం నిర్వహించిన బంగ్లా భారత్ మ్యాచ్‌లో ఆరుపరుగుల తేడాతో ఓటమి పాలయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ 8 వికెట్ల నష్టానికిగాను 265 పరుగులుచేసింది. తదనంతరం లక్ష్యఛేదనలో భారత్ చివరి వరకూ పోరాడినా 259 పరుగులకే ఆలౌట్ అయింది. చివరకు బంగ్లాదేశ్ ఆరు పరుగుల తేడాతో పోరాడి గెలిచింది. బంగ్లా జట్టులో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 85 బంతుల్లో ఆరుఫోర్లు మూడు సిక్స్‌లతో 80 పరుగులుచేసాడు. టౌహిత్ హృదయ్ 81 బంతుల్లో ఐదు ఫోర్లు రెండు సిక్స్‌లతో 54 పరుగులుచేసాడు. ముందుగా బ్యాటింగ్‌చేయడంతో బంగ్లాజట్టు 265 పరుగులవరకూస్కోరును లాగింది. చివరిలో నసుమ్ అహ్మద్ 44, మెహదీ హసన్ 29 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో శార్దూల్‌ఠాకూర్ 65 పరుగులిచ్చి 3 వికెట్లుతీస్తే మహ్మద్ షమీ 35 పరకుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. ప్రసిద్‌కృష్ణ, అక్షర్‌పటేల్, రవీంద్రజడేజాకు తలో వికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్‌చేపట్టిన బంగ్లాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లోనే ఓపెనర్ లిటన్‌దాస్‌నుమహ్మద్‌షమీ డకౌట్‌గా పంపించాడు. మరో ఓపెనర్ తన్జిద్ హసన్‌ను శార్దూల్‌ఠాకూర్ క్లీన్ బౌల్డ్‌చేసాడు. క్రీజులోకి వచ్చిన అనముల్ హక్‌ను నాలుగుపరుగులకే ఠాకూర్ పెవిలియన్‌చేరిస్తే మెహదీ హసన్‌ను 13 పరుగులవద్ద అక్షర్‌పటేల్ ఔట్‌చేసాడు. దాంతో బంగ్లాదేశ్ 59 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోపడింది. ఈపరిస్థితిలో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ తౌహిద్ హృదయ్‌లు బంగ్లాదేశ్‌ను ఆదుకున్నారు. వీలుచిక్కనపుడల్లా బంతిని బౌండరీలకు తరలించారు. దీనికితోడు భారత ఫీల్డింగ్ తప్పులుకూడా వీరికి కలిసొచ్చాయి. ఇక భారత్ పరంగా చూస్తే శుభ్‌మన్‌గిల్ సెంచరీ వృధాఅయింది. అక్షర్‌పటేల్‌వీరోచిత పోరాటం విజయాన్ని తీసుకురాలేదు. 49.5 ఓవర్లలోనే 259 పరుగులకు ఆలౌట్ అయింది. ఇద్దరూ కూడా కీలక సమయాల్లో ఔట్ అయ్యారు. బంగ్లా బౌలర్లలో ముస్తఫిజుర్‌రహ్మాన్ మూడు వికెట్లతో చెలరేగితే తన్జిమ్ హసన్ షకీబ్ రెండు వికెట్లు తీసాడు.

## వాటర్ బాయ్‌గా కోహ్లీ

**కొలంబో:** టీమిండియా తన చివరి సూపర్‌ఫోర్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడుతోంది. ఫైనల్‌కుముందు జరుగుతున్న ఈప్రాక్టీస్ మ్యాచ్‌లో కోహ్లీకి విశ్రాంతి ఇచ్చారు. దీంతో ఆతడు వాటర్‌బాయ్‌గా మారాడు. బంగ్లా ఆటగాడు అనముల్ హక్ ఔట్ అయిన తర్వాత కోహ్లీమైదానంలో ఉన్న తన సహచరులకు నీళ్ల బాటిళ్లు తీసుకెళ్లాడు. ఆ సమయంలో ఆతడు పరుగెత్తిన తీరు ఫన్నీగా ఉంది. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో విరాట్‌కామెడీ టైమింగ్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. తాజాగా ఆసియాకప్‌లో బంగ్లాతో జరుగుతున్న మ్యాచ్‌లో కోహ్లీ వాటర్‌బాయ్ అవతారం అందరినీ నవ్వించింది.

# బంగ్లాతో మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ అరుదైన రికార్డు

**కొలంబో:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ కెప్టెన్ రోహిత్‌శర్మ మరో అరుదైన ఘనత సాధించాడు. ఆసియాకప్ 2023లో భాగంగా బంగ్లాదేశ్‌తోజరుగుతున్న ఈ మ్యాచ్‌లో మెహిదీ హసన్ మీరజ్‌క్యాచ్ వన్డేల్లో 91వ క్యాచ్‌పట్టడంద్వారా హిట్‌మ్యాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలోను కలిపి 200 క్యాచ్‌మార్కును అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్‌కుముందు 34 మంది ఈ ఘనత సాధించారు. 449 మ్యాచ్‌ల్లో హిట్‌మ్యాన్ 200 క్యాచ్‌లుఅందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక క్యాచ్‌లు అందుకున్న రికార్డు లంకదిగ్గజం మహేళ జయవర్ధనేపేరిట ఉంది. జయవర్ధనే 652 మ్యాచ్‌ల్లో మొత్తం 440 క్యాచ్‌లు అందుకున్నాడు. ఈజాబితాలో రోహిత్‌కుముందు రాహుల్‌ద్రవిడ్ 334, విరాట్‌కోహ్లీ 303, అజహరుద్దీన్ 261, సచిన్ టెండూల్కర్ 256 లాంటి భారత ఆటగాళ్లు ఉన్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.